సూర్య 17 వ వసంతంలోకి... www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శుక్రవారం | 12 జూలై 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 209

| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, జ్యేష్ఠ మాసం శు. షష్టి ఉ.10.17, ఉత్తర మ.2.53, వర్జ్యం రా.12.12 నుంచి 1.58 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.13 నుంచి 9.05 వరకు తిరిగి మ.12.32 నుంచి 1.24 వరకు



2 లో

ఉద్యోగుల సంక్షేమమే

## ప్రభుత్వ లక్ష్యం

- సుహృద్భావంతో కలిసి పని చేద్దాం
- రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలుపుదాం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షల మేరకు
- అభివృద్ధి లక్ష్యాలను చేరుకుందాం
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అగ్రికల్చరల్, మంత్రి అచ్చెన్నాయుడు

సామాన్యుడికి అందుబాటులో

## నిత్యావసర సరుకుల ధరలు



- రైతు బజార్లలో రాయితీ బియ్యం, కంది పప్పు విక్రయాలు
- పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 284 అవుట్ లెట్లు
- కిలో కందిపప్పు రూ. 160, సోనా మసూరి బియ్యం రూ.49

5 లో



వివరాలు-2లో

ఆర్థిక వేత్తలు.. నీతి అయోగ్ అధికారులతో

# ప్రధాని మోడీ భేటీ

- 2024-25కి పూర్తి స్థాయి బడ్జెట్‌కు కసరత్తు
- ఈనెల 23న పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్న నిర్మలమ్మ

ఉత్తరాంధ్ర సుజల స్రవంతితో

# ప్రతి ఎకరాకు నీరు



2 లో

- టెండర్లు పిలిచి త్వరలోనే పోలవరం ఎడమ కాల్వ పనులు ప్రారంభం
- రూ.800 కోట్లతో మొదటి దశ పనులు చేపట్టి 2.20 లక్షల ఎకరాలకు సాగునీరు
- కృష్ణా-గోదావరి-పెన్నా-వంశధార నదులను అనుసంధానం చేస్తే రాష్ట్రంలో కరవు ఉండదు
- భగవంతుడు ఇచ్చిన శక్తితో మీ రుణం తీర్చుకుంటా
- గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాలా దివాలా తీయించింది
- అసమర్థతో మూడు షుగర్ ఫ్యాక్టరీలు మూత.. రైతులకు న్యాయం చేస్తాం
- అధికారులు కార్పెట్ కల్చర్ మానుకోవాలి
- అనకాపల్లి జిల్లా దార్లపూడి వద్ద పోలవరం ఎడమ కాల్వను పరిశీలించిన సీఎం

స్రవంతి పూర్తతే ఉత్తరాంధ్రలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించవచ్చని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సుజల స్రవంతిని పూర్తి చేస్తే ఉత్తరాంధ్ర ప్రాంతమంతా అభివృాఎద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనకాపల్లి జిల్లాలో 2.80 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు తాగునీటి సమస్య పరిష్కారం అవుతుంది. సుజల స్రవంతి పనుల్లో టీడీపీ హయాంలో చేసిన పనులు తప్ప గత ప్రభుత్వంలో ఒక్క ముందడుగు పడలేదన్నారు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని, ఒక్క ఇంచు కూడా పని ముందుకు కదల్లేదన్నారు. ఐదేళ్లలో ఎక్కడైనా తట్ట మట్టి వేశారా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక తొలిసారి ఉత్తరాంధ్రలో చంద్రబాబు నాయుడు పర్యటించారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గం దార్లపూడి వద్ద గురువారం పోలవరం ఎడమ కాల్వను పరిశీలించారు. అంతకుముందు కాల్వ పనులపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పర్యటనకు వచ్చిన సీఎంకు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు, జిల్లా ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.

ప్రజలకు సేవ చేస్తే

## భగవంతుడికి సేవ చేసినట్లే

ప్రజలకు సేవ చేస్తే భగవంతుడికి సేవ చేసినట్లేనని.. తన తాత ఎన్టీ రామారావు, తండ్రి చంద్రబాబు నాయుడు, తల్లి భువనేశ్వరి తన కు చిన్నప్పుడు నుంచి నేర్పించారని, అదే బాటలో తాను ప్రజాసేవనే దైవ సేవగా భావిస్తున్నానని మంత్రి నారా లోకేష్ అన్నారు మంగళగిరి ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో జగన్నాథ రథ యాత్రను శాస్త్రోత్తంగా పూజలు చేసి ప్రారంభించిన మంగళగిరి ఎమ్మెల్యే.



2 లో



5 లో

ఇంట్రాడే నష్టాల నుంచి గట్టెక్కి..

## ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు

సెన్సెక్స్ 27, నిఫ్టీ 8 పాయింట్లు చొప్పున నష్టం

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. గరిష్ఠాల వద్ద మరోసారి మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడంతో నష్టాల్లోకి జారుకున్నాయి. ఓ దశలో 600 పాయింట్ల మేర నష్టాల్లోకి వెళ్లిన సెన్సెక్స్.. ఆఖర్లో మళ్లీ కోలుకుంది. చివరికి ఫ్లాట్‌గా ముగిసింది.

24 నుంచి తెలంగాణ అసెంబ్లీ

## బడ్జెట్ సమావేశాలు

తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు సంబంధించి కీలక అప్డేట్ వచ్చేసింది. ఈనెల 24 నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సమావేశాల నిర్వహణపై ఈరోజు (గురువారం) అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అసెంబ్లీలో రివ్యూ నిర్వహించారు.



6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

టీడీపీ ఆఫీస్‌పై దాడి కేసులో

## వైసీపీ నేతలకు ఊరట

- వచ్చే విచారణ తేదీ వరకు చర్యలు వద్దని తేల్చి చెప్పిన ధర్మాసనం



టీడీపీ ఆఫీస్, చంద్రబాబు నివాసంపై దాడి కేసులో వైసీపీ నేతలు సజ్జల రామకృాఎష్ణారెడ్డి, దేవినేని అవినాష్, లేళ్ల అప్పిరెడ్డి, జోగి రమేష్కు హైకోర్టు భారీ ఊరట లభించింది. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ 16కు వాయిదా వేసింది. టీడీపీ జాతీయ ఆఫీస్పై దాడి కేసులో సజ్జల రామకృాఎష్ణారెడ్డి, తలశిల రఘు, అప్పిరెడ్డి, ఆళ్ల రామకృాఎష్ణారెడ్డి, దేవినేని అవినాష్కు ఊరట లభించింది. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు చర్యలేం తీసుకోవద్దని ఆంధ్రప్రదేశ్ పోలీసులను హైకోర్టు ఆదేశాలుజారీ చేసింది. చంద్రబాబు నివాసంపై దాడి కేసులో మాజీ మంత్రి జోగి రమేష్ ముందస్తు బెయిల్పై విచారణ చేపట్టిన హైకోర్టు కీలక సూచనలు చేసింది. వచ్చే విచారణ వరకు చర్యలేం తీసుకోవద్దని స్పష్టం చేసింది. 2021 అక్టోబర్ 19న గుంటూరు జిల్లా మంగళగిరిలోని టీడీపీ కేంద్రం కార్యాలయంపై వైసీపీ నేతలు దాడికి పాల్పడ్డారు. దీనిపై అప్పట్లో ఫిర్యాదు చేసినా నాటి అధికారులు పెద్దగా పట్టించుకోలేదు. దీంతో ప్రభుత్వం మారిన తర్వాత కేసుల విచారణ వేగవంతమవుతోంది. కూటమి ప్రభుత్వం వచ్చిన నెల రోజులకు నాటి ఘటనపై సిట్ ఏర్పాటు చేసింది. సీనియర్ ఐపీఎస్ అధికారి నేతృాఎత్వంలో దీనిపై దర్యాప్తు కొనసాగుతోంది. ఓవైపు ఈ కేసులోనే గుంటూరు జిల్లా పోలీసుల విచారణ కొనసాగుతోంది.

జాతీయ సంపదను దోచుకున్న

వీరప్పన్ వారసుల సంగతి చూస్తాం



6 లో

- ఆ దొంగలను వదిలే ప్రసక్తే లేదు
- ఎర్రచందనం సహా శ్రీవారి ఆస్తుల-దోపిడీపై నివేదిక కోరతాం : బండి సంజయ్

గ్రామీణ రహదారులకు

## మహర్దశ

- రూ.4,976 కోట్ల నిధులతో 7,213 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి ప్రణాళిక
- 250 మించి జనాభా కలిగిన ప్రతి గ్రామానికి రహదారి అనుసంధానం
- మ్యాచింగ్ గ్రాంటు 10 శాతానికి తగ్గించేలా కేంద్రంతో మాట్లాడుతాం
- పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగంతో సమీక్షలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

2 లో

భూ సేకరణలో

## మానవీయ కోణంతో వ్యవహరించాలి

ఎన్‌హెచ్ఏఐ పరిధి సమస్యలపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



6 లో

జాతీయ రహదారుల కు భూ సేకరణ విషయంలో మానవీయ కోణంలో వ్యవహరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. నిబంధనల ప్రకారం ఎంత ఎక్కువ పరిహారం వస్తుందో అంత రైతులకు దక్కేలా చూడాలన్నారు. తెలంగాణలో భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్.హెచ్.ఏ.ఐ) పరిధిలో రహదారుల నిర్మాణానికి ఎదురవుతున్న సమస్యలపై డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం నుంచి సహకారం ఉన్నా భూ సేకరణ ఎందుకు ఆలస్యమవుతోందని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. భూములకు ప్రభుత్వ రిజిస్ట్రేషన్ ధరలు తక్కువ ఉండడం, మార్కెట్ ధరలు ఎక్కువగా ఉండడంతో భూములు ఇచ్చేందుకు రైతులు ముందుకు రావడం లేదని కలెక్టర్లు తెలిపారు.

## అంతా ఇంతే!




జగన్ చేసిన రుణాలు తీర్చేసరికి పుణ్యకాలం గడిచిపోతుందేమో సార్

సూర్య
విజయవాడ
శుక్రవారం
12 జూలై 2024


# ప్రజలకు సేవ చేస్తే భగవంతుడికి సేవ చేసినట్లే..



మంగళగిరి : ప్రజలకు సేవ చేస్తే భగవంతుడికి సేవ చేసినట్లేనని.. తన తాత ఎన్టీ రామారావు, తండ్రి చంద్రబాబు నాయుడు, తల్లి భువనేశ్వరి తనకు చిన్నప్పుడు నుంచి నేర్పించారని, అదే బాటలో తాను ప్రజాసేవనే దైవ సేవగా భావిస్తున్నానని అన్నారు మంత్రి నారా లోకేష్.. మంగళగిరి ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో జగన్నాథ రథయాత్రను శాస్త్రోక్తంగా పూజలు చేసి ప్రారంభించిన మంగళగిరి ఎమ్మెల్యే, మంత్రి నారా లోకేష్.. బంగారు చీపురుతో వీధులను శుభ్రం చేస్తూ స్వామివారికి స్వాగతం పలికారు. అశేష భక్తజన సమూహం హాజరుకాగా.. ఇస్కాన్ టెంపుల్ పురవీధులలో స్వామి వారిని ఊరేగించారు. మొదటగా పూజ నిర్వహించిన నారా లోకేష్.. జగన్నాథ స్వామికి పూజలు నిర్వహించి రథ యాత్రను ప్రారంభించారు.

ఇక, ఆ తర్వాత భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు మంత్రి నారా లోకేష్ ప్రజలకు సేవ చేస్తే భగవంతుడికి సేవ చేసినట్లేనని తన తాత ఎన్టీ రామారావు, తన తల్లిదండ్రులు చంద్రబాబు, భువనేశ్వరి తనకు చిన్నప్పుడు నుంచి నేర్పించారని గుర్తుచేసుకున్నారు.. అదే బాటలో తాను ప్రజాసేవనే దైవ సేవగా భావిస్తున్నానని భక్తుల సమక్షంలో ప్రకటించారు లోకేష్.. ప్రజల ఆశీస్సులతో పాటు భగవంతుడి కృప కూడా ఉంటేనే తాను ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చగలనని.. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడానికి భగవంతుడు తన శక్తి సామర్థ్యం ఇవ్వాలని నారా లోకేష్ ఆకాంక్షించారు. ప్రస్తుతం భారతదేశం మొత్తం మంగళగిరి వైపు చూస్తుందని.. మంగళగిరిలో ప్రజలు తనకు ఇచ్చిన మెజారిటీకి పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

## ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తయితే

# ప్రతి ఎకరాకు సాగునీరు

- టెండర్లు పిలిచి త్వరలోనే పోలవరం ఎడమ కాల్వ పనులు ప్రారంభం
- రూ.800 కోట్లతో మొదటి దశ పనులు చేపట్టి 2.20 లక్షల ఎకరాలకు సాగునీరు
- కృష్ణా-గోదావరి-పెన్నా-వంశధార నదులను అనుసంధానం చేస్తే రాష్ట్రంలో కరవు ఉండదు
- భగవంతుడు ఇచ్చిన శక్తితో మీ రుణం తీర్చుకుంటా
- గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాలా దివాలా తీయించింది
- అసమర్థతో మూడు షుగర్ ఫ్యాక్టరీలు మూత.. రైతులకు న్యాయం చేస్తాం
- అధికారులు కార్పెట్ కల్చర్ మానుకోవాలి
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- అనకాపల్లి జిల్లా దార్లపూడి వద్ద పోలవరం ఎడమ కాల్వను పరిశీలించిన సీఎం



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: సుజల స్రవంతి పూర్తతే ఉత్తరాంధ్రలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించవచ్చని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సుజల స్రవంతిని పూర్తి చేస్తే ఉత్తరాంధ్ర ప్రాంతమంతా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనకాపల్లి జిల్లాలో 2.80 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు తాగునీటి సమస్య పరిష్కారం అవుతుంది. సుజల స్రవంతి పనుల్లో టీడీపీ హయాంలో చేసిన పనులు తప్ప గత ప్రభుత్వంలో ఒక్క ముందడుగు పడలేదన్నారు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని, ఒక్క ఇంచు కూడా పని ముందుకు కదల్లేదన్నారు. ఐదేళ్లలో ఎక్కడైనా తట్ట మట్టి వేశారా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక తొలిసారి ఉత్తరాంధ్రలో చంద్రబాబు నాయుడు పర్యటించారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గం దార్లపూడి వద్ద గురువారం పోలవరం ఎడమ కాల్వను పరిశీలించారు. అంతకుముందు కాల్వ పనులపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పర్యటనకు వచ్చిన సీఎంకు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు, జిల్లా ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.



**ప్రజల రుణం తీర్చుకునే బాధ్యత నాపై ఉంది :** ఓట్లు వేసి గెలిపించిన వారి రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత మాపై ఉంది. రాష్ట్రంలో ఉభయ గోదావరి జిల్లాల తర్వాత ఎక్కువ ఆదరించిన ప్రాంతం ఉత్తరాంధ్ర. కూటమి అభ్యర్థులను మంచి మెజారిటీతో గెలిపించారు. మీ రుణం తీర్చుకోవడానికే ఇక్కడికి వచ్చా. భగవంతుడు నాకు ఇచ్చిన శక్తినంతా ఉపయోగించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి మీ రుణం తీర్చుకుంటా. టీడీపీ-జనసేన-బీజేపీ కలిసి కూటమిగా వచ్చాయి. అరాచకాలు చేసిన వ్యక్తిని, తప్పులు చేసిన వ్యక్తిని ప్రజాకోర్టులో శిక్షించారు. రాజకీయాల్లో విర్రవీగితే సరిచేసే శక్తి ప్రజలకే ఉంది. ప్రజలు గెలవాలి..రాష్ట్రం నిలబడాలని ఎన్నికల ముందు ప్రచారం చేశాం. ఇప్పుడు ప్రజలు గెలిచారు..రాష్ట్రాన్ని నిలబెట్టడానికి మేము కష్టపడతాం. ఇప్పటికే పోలవరం, అమరావతి, విద్యుత్ రంగంపై శ్వేతపత్రం విడుదల చేశాం. పోలవరంను 72 శాతం నేను పూర్తి చేశాను. ఒక దుర్మార్గుడు వచ్చి డయాఫ్రం వాల్ ను గోదావరిలో కలిపేశారు. కాఫర్ డ్యామ్ లు డ్యామేజ్ అయ్యాయి. 2021 జూన్ కు నీళ్లు రావాల్సి ఉండగా నిర్వీర్యం చేశారు. పోలవరం రాష్ట్రానికి వరం. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తి చేసి పోలవరం ద్వారా గోదావరి నీళ్లు తీసుకొస్తే ప్రతి ఎకరాకు నీరు అందించొచ్చు.. కరువు అనే సమస్య ఉండదు. గత ప్రభుత్వ నిర్వాకంతో పోలవరం పూర్తవ్వడానికి ఆలస్యం అవుతోంది. అందువల్ల పురుషోత్తపట్నం, పుష్కర్ లిఫ్ట్ ద్వారా 2,500 క్యూసెక్కుల నీటిని ఈ ప్రాంతానికి తీసుకురావొచ్చు. అండర్ పాస్ లకు కూడా టెండర్లు పిలిచి త్వరితగతిన పూర్తి చేస్తాం. అని సీఎం తెలిపారు.

**నదుల అనుసంధానంతో కరవు నివారణ..** ఉత్తరాంధ్ర సుజల స్రవంతిలో కుడి కాలువ 214 కి.మీ పూర్తి కావాల్సి ఉంది. మొదటి విడతగా కాలువను 93 కి.మీ పూర్తి చేయడానికి రూ.800 కోట్లు ఖర్చు అవుతుంది. దీంతో లక్ష ఎకరాలకు అనకాపల్లి పరిధిలో నీరందించవచ్చు. ఇప్పుడే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తాం. యాక్షన్ ప్లాన్ తయారు చేశాక మరింత వేగవంతంగా పనులు పూర్తి చేస్తాం. ఉమ్మడి తూర్పు గోదావరి, విశాఖ జిల్లాల్లో 4 లక్షల ఎకరాలకు పోలవరం కుడి కాల్వ ద్వారా సాగునీరు అందించవచ్చు. 23 టీఎంసీల నీళ్లతో అనకాపల్లి జిల్లాలో ఇంటింటికీ కుళాయిల ద్వారా నీరందించవచ్చు. రూ.800 కోట్లు ఖర్చు చేసి 93వ కి.మీ వరకు 2.20 లక్షల ఎకరాలకు నీరందించేందుకు మొదటి విడతలో పనులు పూర్తి చేస్తాం. ఈ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి వంశధార నది దాకా వెళ్తుంది. వంశధార-గోదావరి-కృష్ణా-పెన్నా నదులు అనుసంధానం చేసి రాష్ట్రంలో కరువు లేకుండా చేస్తాం. అని సీఎం స్పష్టం చేశారు.

**గత ప్రభుత్వ అసమర్థ కారణంగా 3 షుగర్ ఫ్యాక్టరీలు మూత..**

ఈ ప్రాంతంలోని షుగర్ ఫ్యాక్టరీ రైతులకు కూడా హామీ ఇస్తున్నా.. గత అసమర్థ ప్రభుత్వం కారణంగా 3 షుగర్ ఫ్యాక్టరీలు పడకేశాయి. ఇక్కడి రైతులకు కూడా న్యాయం జరగాలి.. వారి భాగస్వామ్యంతోనే ఫ్యాక్టరీలు నడవాలి. రైతులకు న్యాయం చేస్తాం. శాశ్వతంగా సమస్యను పరిష్కరిస్తాం. నేను కష్టపడతాను.. సంపద సృష్టించి ఆదాయం పెంచి పేదలకు పంచుతాం. మీకు వెసులుబాటు ఇవ్వాల్సిన బాధ్యత ఎన్డీయే ప్రభుత్వంపై ఉంది. దేశంలో ఎక్కడా ఇవ్వని విజయాన్ని ఏపీ ప్రజలు ఎన్డీయేకు ఇచ్చారు. ఇది చారిత్రక విజయం. 95 వేల మెజారిటీతో అభ్యర్థులను గెలిపించారు. మీ రుణం తీర్చుకోవడం మా బాధ్యత. దొంగ మాటలు చెప్పేవాళ్ల మాటలు నమ్మి బజారులో తిరగనిస్తే బతుకులు ఏమవుతాయో ఆలోచించాలి. అని సీఎం పిలుపునిచ్చారు

**విశాఖ స్టీల్ ప్లాంట్ పై తప్పుడు ప్రచారం..** విశాఖ స్టీల్ ప్లాంట్ ను ఏ విధంగా కాపాడుకోవాలో ఆలోచిస్తున్నాం.. కానీ ఒక పనికి మాలిన పార్టీ ఉంది.. ఆ పార్టీ నేతల పొట్ట నిండా అబద్ధాలే. వారికి కల వచ్చిందంటా...అమ్మడానికి నేను ఒప్పుకున్నానంట. తెలుగువారి ఆత్మ గౌరవానికి ప్రతీక విశాఖ ఉక్కు. విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు అని పోరాడి ఫ్యాక్టరీని సాధించుకున్నాం. నాడు ప్రైవేట్ పరం చేస్తామని ప్రతిపాదనలు వచ్చినప్పుడు నేను పోరాడి అడ్డుకున్నా. కేంద్రం నుండి ఆర్థిక సాయం కూడా తీసుకొచ్చాం. స్టీల్ ప్లాంట్ ను కాపాడుకునే బాధ్యత మాదే. అబద్ధాలు చెప్పే వారి మాటలు ఖండిస్తూ వాస్తవాలు చెప్పాలి. కరుడుగట్టిన ఆర్థిక ఉగ్రవాదులు విశాఖను దోచేశారు..వీళ్లను వదలిపెట్టను. ప్రజల మనోభావాలకు అనుగుణంగా పని చేస్తా. అని సీఎం చంద్రబాబు అన్నారు.

**జగన్ అనే భూతాన్ని భూ స్థాపితం చేయాల్సింది ప్రజలే..**

సూపర్-6 హామీలు కూడా త్వరలో అమలు చేస్తాం.. ప్రతి కుటుంబానికి అండగా ఉంటాం. 30 రోజులు కూడా కాలేదు.. అయినా చెప్పినమాట ప్రకారం పింఛన్ ను రూ.3 వేల నుండి రూ.4 వేలకు పెంచాం. మూడు నెలల బకాయిలు కలిపి రూ.7 వేలు ఒకేసారి అందించాం. దేశంలోనే ఇదొక చారిత్రాత్మక ఘట్టం. మొదటి సంతకం డీఎస్సీపైనే పెట్టి 16,347 పోస్టుల భర్తీకి ఆమోదం తెలిపాం. మీ భూములు కొట్టేసేందుకు తెచ్చిన ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ ను కూడా రద్దు చేశాం. 183 అన్న క్యాంటీన్లను ఆగస్టు 15 నుండి ప్రారంభించబోతున్నాం. పేదవాడికి అన్నం పెడితే సహించలేని మనస్తత్వం గత ప్రభుత్వానిది. పెట్టుబడిదారులతో మాట్లాడుతుంటే, మీ రాష్ట్రంలో భూతం ఉంది...అది లేస్తే ఏమవుతుందోనని అన్నారు. ఆ భూతానికి భూత వైద్యం చేసి శాశ్వతంగా భూ స్థాపితం చేసే బాధ్యత ప్రజలకే అప్పజెప్పామని వారితో చెప్పా. ఆ భూతాన్ని కంట్రోల్ చేసే వైద్యులు ప్రజలే. అని అన్నారు.

**కార్పెట్ కల్చర్ అధికారులు వీడాలి..** ప్రజల ఆదాయం పెంచే మార్గం చూస్తాం. స్కిల్ గణన చేసి యువతలో నైపుణ్యం పెంచేందుకు శ్రీకారం చుట్టబోతున్నాం. ఉచితంగా ఇసుక ఇస్తామని చెప్పి అందిస్తున్నాం. నేను, పవన్ కళ్యాణ్, మోదీ చెప్పిన మాటలను ప్రజలు నమ్మి విశ్వసించారు. నెంబర్ వన్ రాష్ట్రంగా తయారు చేస్తాం.

సచివాలయ సిబ్బందితో ఒకే రోజు పింఛన్లు అందించాం...కానీ నాటి ప్రభుత్వం సచివాలయ సిబ్బందితో పింఛన్ల పంపిణీ సాధ్యం కాదని చెప్పింది. పెంచిన పింఛన్లు ఇస్తూనే ఉద్యోగులకు సకాలంలో జీతాలు అందించాం. మాపై అభిమానం అనే పూల వర్షం కురిపించి స్వాగతం పలికారు. ప్రజలు కూడా నేతలకు సహకరించాలి. మీ శ్రేయస్సే మా అభిమతం. నవ్వినా కొట్టే వ్యక్తి మొన్నటిదాకా పాలించారు. మీరంతా సంతోషంగా ఉండాలి.. మీ సంతోషం కోసం మేము పని చేస్తాం. గత ముఖ్యమంత్రి ఎక్కడికైనా వస్తే చెట్లు నరికి, పరదాలు కట్టి, షాపులు మూయించేవారు. ఇక్కడ అధికారులు కార్పెట్లు వేశారు.. ఇక్కడికి రాజులు రాలేదు ప్రజలకు సేవ చేయడానికి వచ్చాం. ఈ కార్పెట్ కల్చర్ అధికారులు వదలాలి. అందరం మట్టిలోనే పుట్టాం.. చనిపోయినా మట్టిలోకే పోతాం. ఆడంబరాలు అవసరం లేదు.. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తే చాలు. ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు చేస్తాం. అని సీఎం చంద్రబాబు అన్నారు.

## ఆర్థిక వేత్తలు...

## నీతి అయోగ్ అధికారులతో ప్రధాని మోడీ భేటీ

న్యూఢిల్లీ ..మోడీ 3.0 సర్కార్ తొలిసారి పార్లమెంట్లో బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు రెడీ అవుతోంది. మిత్రపక్షాల సపోర్టుతో కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడింది. ఈ బడ్జెట్పై అన్ని రాష్ట్రాలు చాలా ఆశలు పెట్టుకున్నాయి. ప్రధానంగా మిత్రపక్షాల రాష్ట్రాలైతే గంపెడాశలు పెట్టుకున్నాయి. ఇదిలా ఉంటే ఈనెల 22 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఇక జూలై 23న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. ఇందులో భాగంగా గురువారం ప్రధాని మోడీ అధ్యక్షతన బడ్జెట్ కసరత్తుపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆర్థికవేత్తలు, నీతి ఆయోగ్ అధికారులతో ప్రధాని భేటీ అయ్యారు. ఈ సమావేశానికి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్తో పాటు ప్రణాళిక మంత్రి రావు ఇంద్రజిత్ సింగ్, ముఖ్య ఆర్థిక సలహాదారు వి అనంత నాగేశ్వరన్, ఆర్థికవేత్త సూర్జిత్ భల్లా, వ్యవసాయ ఆర్థికవేత్త అశోక్ గులాటి, ప్రముఖ బ్యాంకర్ కెవి కామత్ పాల్గొన్నారు. మోడీ 3.0 ప్రభుత్వం జూలై 23న తొలిసారి పూర్తిస్థాయి బడ్జెట్ను సమర్పించనుంది. కేంద్ర బడ్జెట్ 2024-25కి సంబంధించి విస్తృత సంప్రదింపులలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ.. సీనియర్ నీతి ఆయోగ్ అధికారులు మరియు ప్రముఖ ఆర్థికవేత్తలతో సమావేశం నిర్వహించారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి రోడ్ మ్యాప్ను రూపొందించాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగా రాబోయే బడ్జెట్పై తమ అభిప్రాయాలను సేకరించేందుకు ఆర్థిక మంత్రి సీతారామన్ ఇప్పటికే భారతీయ పరిశ్రామికవేత్తలు, రాష్ట్ర ఆర్థిక మంత్రులు, ఆర్థికవేత్తలతో విస్తృత చర్చలు జరిపారు. లోక్సభ ఎన్నికలకు ముందు నిర్మలా సీతారామన్ మధ్యంతర బడ్జెట్ను ప్రవేశపెట్టారు. ఇప్పుడు 2024-25 కోసం పూర్తి బడ్జెట్ను సమర్పించనున్నారు. మధ్యతరగతి ప్రజలకు కొంత ఉపశమనం కలిగించేందుకు ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని పెంచాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

## టీడీపీ ఆఫీస్పై దాడి కేసులో

# వైసీపీ నేతలకు ఊరట

(మొదటిపేజీ తరువాయి)

ఓవైపు ఈ కేసులోనే గుంటూరు జిల్లా పోలీసుల విచారణ కొనసాగుతోంది. రెండు వైపుల విచారణతో వైసీపీ నేతలు కాస్త కంగారు పడ్డారు. కొందరు కీలక కార్యకర్తలను అరెస్టు కూడా చేశారు. చర్యలు తీసుకోవద్దని కోర్టును ఆశ్రయించి ఊరట పొందారు.

టీడీపీ ఆఫీస్పై దాడి కేసులో ఇప్పటికే కీలక నేతల అనుచరులను అదుపులోకి తీసుకున్నారు. పార్టీ ఆఫీస్లో ఉన్న సీసీ ఫుటేజ్, ఆ ప్రాంతాల్లో ఉన్న ఇతర సీసీ కెమెరాల ఫుటేజ్ తీసుకొని కేసును విచారించారు. ఇలా విచారించి 27 మందిని గుర్తించారు. వారిలో 10 మందిని అరెస్టు చేశారు. వీరిలో గుంటూరు జిల్లాకు చెందిన శ్రేణులే ఎక్కువమంది ఉన్నారు. దర్యాప్తు సీరియస్గా జరుగుతుందని గ్రహించిన చాలా మంది వైసీపీ కార్యకర్తలు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. వారి కోసం పోలీసులు జల్లెడ పడుతున్నారు. ఇప్పటి వరకు గుంటూరుకు చెందిన వైసీపీ కార్యకర్తలు వెంకట్ రెడ్డి, మస్తాన్ వలి, దేవానందం, రాంబాబు, మొహియుద్దీన్ సహా పది మందిని అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అనుచరులు ఉండటంతో ఆయన హస్తం ఉందని పోలీసులు ఎఫ్ఐఆర్లో చేర్చారు. దీంతో ఆయన కోర్టును ఆశ్రయించారు. ఆయనతోపాటు అవినాష్ సహా కీలక నేతల ముఖ్య అనుచరుల ప్రమేయం ఉందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందుకే ముందస్తు జాగ్రత్తగా అంతా కోర్టును ఆశ్రయించారు. మరోవైపు ప్రతిపక్ష నేత చంద్రబాబు ఉన్నటైంలో 2021 సెప్టెంబర్లో జోగి రమేష్ ఆధ్వర్యంలో వైసీపీ నేతలు ఇంటిపై దాడికి వెళ్లారు. టీడీపీ నేతలు జగన్పై పరుషపదజాలంతో విమర్శలు చేస్తున్నారని దానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ ఆయన ఈ చర్యకు పూనుకున్నారు. అదే టైంలో అక్కడకు టీడీపీ లీడర్లు రావడంతో అక్కడ యుద్ధవాతావరణం నెలకొంది. అప్పటి అధికారంలో ఉన్న వైసీపీ లీడర్లు టీడీపీ నాయకులపై విరుచుకుపడ్డారు. ఈ ఘటనలో బుద్ధా వెంకన్న లాంటి వాళ్లు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. దీనిపై అప్పుడే టీడీపీ లీడర్లు పోలీసులకు ఫిర్యాదు చేసినా పెద్దగా చర్యలు తీసుకోలేదు. ప్రభుత్వం మారడంతో ఇప్పుడు వాటి దర్యాప్తును వేగవంతం చేశారు పోలీసులు. ఇందులో ప్రధాన నిందితుడిగా జోగి రమేష్ను చేర్చారు.

# గ్రామీణ రహదారులకు మహర్దశ

- రూ.4,976 కోట్లు నిధులతో 7,213 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి ప్రణాళిక
- 250 మించి జనాభా కలిగిన ప్రతి గ్రామానికీ రహదారి అనుసంధానం
- మ్యాచింగ్ గ్రాంటు 10 శాతానికి తగ్గించేలా కేంద్రంతో మాట్లాడుతాం
- ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంకు అధికారులు, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగంతో సమీక్షలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: గ్రామాలకు రహదారుల అనుసంధానంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తేనే ప్రగతి సాధ్యమని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు తెలిపారు. రూ.4,976 కోట్లు నిధులతో 7,213 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి సిద్ధం చేసిన ప్రతిపాదనలకు చురుగ్గా కార్యరూపం ఇవ్వాలని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం అధికారులకు దిశానిర్దేశం చేశారు. గ్రామాల్లో రహదారుల నిర్మాణం వల్ల పేదరిక నిర్మూలనతోపాటు సామాజిక, ఆర్థిక ప్రయోజనాలు మెరుగవుతాయనే విషయాన్ని అందరం గుర్తుంచుకోవాలన్నారు. గ్రామీణ రహదారుల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలు మరింత కోరదామని చెప్పారు. విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ ఇంజినీరింగ్ విభాగం అధికారులు, ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంకు (ఎ.ఐ.ఐ.బి.) అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్షలో ఎ.ఐ.ఐ.బి అధికారులు ఆంధ్రప్రదేశ్ రూరల్ రోడ్డు ప్రాజెక్టు గురించి శ్రీ పవన్ కళ్యాణ్ గారికి వివరించారు. 250కి మించి జనాభా కలిగిన ప్రతి గ్రామానికి రహదారుల అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. 2018-19 ఆర్థిక సంవత్సరంలో మొదలైన ఈ ప్రాజెక్టు ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యతతో కూడిన రహదారుల నిర్మాణం సాధ్యపడుతుందని చెప్పారు. నెలకు రూ.200 కోట్లతో రహదారుల నిర్మాణం చేపడితే ఈ ప్రాజెక్టులో అద్భుతమైన పురోగతి ఉంటుందని తెలిపారు. అందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ. 75 కోట్ల మ్యాచింగ్ గ్రాంటు సమకూరిస్తే బ్యాంకు రూ.125 కోట్ల రుణం మంజూరు చేస్తుందన్నారు.

**గత ప్రభుత్వ హయాంలో బిల్లుల చెల్లింపులో జాప్యం**

ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో బిల్లుల చెల్లింపుల్లో తీవ్ర జాప్యం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణ ప్రక్రియ కుంటుబడింది. ఆ సమస్యను పరిష్కరిస్తే గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యతతో కూడిన రహదారులు అందుబాటులోకి వచ్చేవి. తద్వారా గ్రామీణ అభివృద్ధి సాధ్యపడేది. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ రహదారి ప్రాజెక్టు ద్వారా రహదారుల నిర్మాణం, నిర్వహణ సక్రమంగా సాగేలా చూడాల్సిన బాధ్యత మేం తీసుకుంటాం. పంచాయతీరాజ్ శాఖ ఇంజినీరింగ్ విభాగం పనుల్లో పారదర్శకతను ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో సమీక్షించేందుకు ప్రత్యేక పోర్టల్ అభివృద్ధి చేయాలి.

ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించేందుకు వీలుగా ఆ పోర్టల్ లో ప్రత్యేక కాలమ్ పొందుపర్చాలి. ఈ ప్రాజెక్టులో రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చాల్సిన 30 శాతం మ్యాచింగ్ గ్రాంటును 10 శాతానికి తగ్గించే విధంగా అవసరమైన మార్పులు చేయాలని కేంద్రం ప్రభుత్వాన్ని కోరతామన్నారు. ఈ సమావేశంలో ఎ.ఐ.ఐ.బి. అధికారులు శ్రీ ఫర్హాద్ అహ్మద్, డా.అశోక్ కుమార్, శ్రీ శివరామకృష్ణ శాస్త్రి, పంచాయతీరాజ్ శాఖ చీఫ్ ఇంజినీర్ శ్రీ బాలూ నాయక్, ఏపీఆర్ఆర్పీ అధికారులు శ్రీ సి.వి.సుబ్బారెడ్డి, శ్రీ పి.వి.రమణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యుడికి అందుబాటులో

# నిత్యావసర సరుకుల ధరలు

- రైతు బజార్లలో రాయితీ బియ్యం, కంది పప్పు విక్రయాలు
- పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 284 అవుట్ లెట్లు
  కిలో కందిపప్పు రూ. 160... సోనా మసూరి బియ్యం రూ.49
- విజయవాడ ఏపీఐఐసీ కాలనీ రైతుబజార్లో స్టాల్ను ప్రారంభించిన రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్



బహిరంగ మార్కెట్లో చుక్కలు తాకుతున్న నిత్యావసర సరుకుల ధరలను సామాన్యుడికి అందుబాటులో ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ గారు తెలిపారు. నేటి నుంచి రాయితీపై బియ్యం, కంది పప్పు విక్రయిస్తున్నామని అన్నారు. ఒకరికి 5 కిలోల బియ్యం, కిలో కంది పప్పు ఇస్తున్నామని, కనీస స్థాయిలో నిల్వలు అందుబాటులో ఉంచి ప్రజల డిమాండ్ ఆధారంగా పెంచుతామన్నారు. గురువారం విజయవాడ ఏపీఐఐసీ కాలనీలోని రైతు బజార్ లో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో బియ్యం, కంది పప్పు అమ్మకాల కౌంటర్ ను స్థానిక ప్రజా ప్రతినిధులు, పౌర సరఫరాల శాఖ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ పేదలకు ఇది పండగ రోజు. సామాన్యుడికి నిత్యావసర సరుకుల ధరలు అందుబాటులో ఉంచాలని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు 284 స్టాల్స్ ఏర్పాటు చేశాం. కందిపప్పు బహిరంగ మార్కెట్ లో దాదాపు కిలో రూ.181 అమ్ముతున్నారు. బియ్యం ధరలు ఆకాశాన్ని అంటున్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకొని ఈ అవుట్ లెట్లు ప్రారంభించాం. మా అవుట్ లెట్లులో కిలో దేశవాళి కందిపప్పు రూ.160కే అందిస్తున్నాం. అలాగే సోనామసూరి (స్టీమ్డ్) కిలో రూ.49 , సాధారణ రకం రూ.48 విక్రయిస్తున్నాం. ప్రతి రోజు 125 క్వింటాల కందిపప్పు అందుబాటులో ఉండేటట్లు ఏర్పాట్లు చేస్తున్నాము. ప్రజల డిమాండ్ ఆధారంగా పెంచుతాం. రాబోయే రోజుల్లో కందిపప్పు, బియ్యంతో పాటు మిల్లెట్స్, పంచదార, రాగి పిండి తక్కువ ధరకే అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం. రైతు, వినియోగదారుడికి మేలు జరగాలన్నదే మా ఆకాంక్ష. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి.

**అయిదుగురు ఐపీఎస్ అధికారుల పాత్ర :**

రాజకీయాల ముసుగులో కొంతమంది పెద్దలు పేదల బియ్యాన్ని కొల్లగొట్టి కోట్లకు పడగలెత్తారు. మా ప్రభుత్వంలో రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా దాడులు చేస్తూ నియంత్రిస్తున్నాం. రైస్ మిల్లర్లు కూడా ప్రభుత్వానికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు ఒక్క కాకినాడలోనే 43,249 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యాన్ని సీజ్ చేశాం. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో దాడులు జరుగుతున్నాయి. ఈ మాఫియా వెనక చాలా మంది పెద్దల హస్తం ఉందని చెబుతున్నారు. ముఖ్యంగా ఐదుగురు ఐపీఎస్ అధికారుల హస్తం ఉందని అధికారులు గుర్తించారు. దీనిపై సమగ్ర విచారణ జరుగుతోంది. దోషులుగా తెలితే ఎంతటి వారిపైన అయినా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయవాడ తూర్పు నియోజక వర్గం ఎమ్మెల్యే శ్రీ గద్దె రామ్మోహన రావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ శ్రీ సిద్ధార్థ జైన్, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఎండీ శ్రీ వీర పాండియన్, జిల్లా కలెక్టర్ శ్రీమతి సృజన తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం


- సుహృద్భావంతో కలిసి పని చేద్దాం
- రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలుపుదాం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షల మేరకు
- అభివృద్ధి లక్ష్యాలను చేరుకుందాం
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అగ్రికల్చరల్, మార్కెటింగ్, కోపరేటివ్ శాఖామాత్యులు కె. అచ్చెన్నాయుడు

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: గత ప్రభుత్వ పరిపాలనా విధానాల కారణంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా ఉన్నప్పటికీ ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షన్ దారులకు, ఇతర ప్రభుత్వ రంగ శాఖల ఉద్యోగులకు నిర్ణీత సమయంలో జీతాలు చెల్లించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుసరించిన పరిపాలన విధానాలే కారణమని రాష్ట్ర అగ్రికల్చరల్, మార్కెటింగ్ కోపరేటివ్ శాఖామాత్యులు కింజరాపు అచ్చన్నాయుడు అన్నారు.

రాష్ట్ర ఎన్జీవో సంఘం అధ్యక్షులు కె.వి. శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి పురుషోత్తం చౌదరి, ఎన్టీఆర్ జిల్లా ఎన్జీవో సంఘ అధ్యక్షులు ఏ. విద్యాసాగర్ లు ఏపీఐఐసీ కాలనీలోని మార్క్ఫెడ్ కార్యాలయంలో గురువారం మంత్రికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అచ్చం నాయుడు మాట్లాడుతూ ఉద్యోగుల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు అపారమైన ఆదరాభిమానాలు ఉన్నాయన్నారు. గడచిన ఐదేళ్లలో ప్రభుత్వ ఉద్యోగులు ఎంతో మానసిక ఒత్తిడిని, అవమానాలను భరించి ప్రస్తుత ప్రభుత్వానికి అండగా నిలవడం ముదావహం అన్నారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేసరికి ప్రభుత్వ ఖజానాలో ఒక్క రూపాయి కూడా నిల్వ లేనప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అందరికీ న్యాయం చేసేందుకు ముఖ్యమంత్రి చేస్తున్న పరిపాలనకు ఉద్యోగులు కూడా తమ సహకారాన్ని అందించడం రాష్ట్ర అభివృద్ధికి శుభ పరిణామం అని చెప్పారు. గతంలో ముఖ్యంగా మంత్రి పదవిలో ఉన్న కాలంలో సైతం ప్రభుత్వ ఉద్యోగులకు ఎక్కడా లోటు లేకుండా వారి ఆర్థిక, ఆర్థికేతర ప్రయోజనాల అమలు విషయంలో ఖచ్చితమైన నిర్ణయాలతో ఉద్యోగులను సంతృప్తి పరిచిన ఎన్నో సందర్భాలను ఉద్యోగులందరూ గుర్తుంచుకోవాలన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులు అంటే ప్రభుత్వంలో ఎంతో కీలకమని ముఖ్యమంత్రి పలు సందర్భాలలో చెప్పారని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న అధ్వాన పరిస్థితులను చక్కదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్దేశించుకున్న అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా ఉద్యోగులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరేందుకు సంపూర్ణ సహకారం అందించాలన్నారు. ఉద్యోగ సంఘాల నాయకులు గతంలో తమ సమస్యలను చెప్పుకునేందుకు కూడా అవకాశం లేని దౌర్భాగ్య పరిస్థితులు ఇకముందు ఉండవన్నారు.

ప్రభుత్వంలోని ప్రతి మంత్రి ఉద్యోగుల సమస్యలను వినడంతో పాటు ప్రతి సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సత్వర పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. అంతిమంగా రాష్ట్ర పురోభివృద్ధి లక్ష్యంగా ఉద్యోగులు, ప్రభుత్వం సుహృద్భావ వాతావరణంలో కలిసి పని చేద్దామని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వంలో జరిగిన ఆర్థిక విధ్వంసంపై ఆయా శాఖలలో విచారణ కొనసాగుతోందని, రాష్ట్రానికి నష్టం కలిగించిన ప్రతి ఒక్కరిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. చిత్తశుద్ధితో ఉద్యోగుల పట్ల ఎంతో అభిమానం కలిగిన ముఖ్యమంత్రి మన రాష్ట్రంలో ఉన్నందుకు మనందరం గర్వించాల్సిన సందర్భంగా మంత్రి అన్నారు. ఎన్నికల హామీలో భాగంగా ఉద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్క హామీని నిలబెట్టుకునేందుకు ముఖ్యమంత్రికి మనం అవకాశం ఉన్నంత మేరకు సహకరించి రానున్న 5 ఏళ్లలో అత్యంత వేగవంతమైన అభివృద్ధి సాధించేందుకు పునరంకితం కావాలని మంత్రి అచ్చం నాయుడు ఉద్యోగులకు వివరించారు.



మంత్రిని కలిసిన వారిలో ఎన్జీవో సంఘ రాష్ట్ర నాయకులు రంజిత్ నాయుడు, శివప్రసాద్, మహిళా విభాగం నాయకులు నిర్మల కుమారి, శాంతి, అగ్రికల్చరల్ డిపార్ట్మెంట్ ఉద్యోగుల సంఘం నాయకులు వేణుమాధవ్, సాయి కుమార్, పశుసంవర్ధక శాఖ ఉద్యోగ సంఘాల నాయకులు సేవా నాయక్, రామకృష్ణ, గ్రామ సచివాలయ ఉద్యోగ సంఘాల నాయకులు జానీ పాషా తదితరులతో సహా వివిధ విభాగాల ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలకు రూ.250 కోట్లు

● బాధ్యతలు స్వీకరించిన పయ్యావులు ● మొదటి సంతకం

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఏపీ ఆర్థిక శాఖ మంత్రిగా పయ్యావుల కేశవ్.. గురువారం సచివాలయంలో బాధ్యతలు తీసుకున్నారు. సచివాలయంలోని రెండవ భవనంలో వేద పండితుల ఆశీర్వచనాల మధ్య పూజా కార్యక్రమాల అనంతరం ఆర్థిక మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ క్రమంలోనే ఎన్నికల సందర్భంగా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు పయ్యావుల కేశవ్ తొలి సంతకం పెట్టారు. స్థానిక సంస్థలకు ఇవ్వాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదలపై మొదటి సంతకం చేశారు.

ఈ నేపథ్యంలోనే స్థానిక సంస్థలకు రూ. 250 కోట్ల మేర నిధుల విడుదల దస్త్రంపై సంతకం పెట్టారు. ఈ క్రమంలోనే గతంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం విపరీతంగా పన్నులు పెంచేసిందని.. వ్యాపారాలు చేసుకోలేనంత స్థాయిలో పన్నులను పెంచడంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీవ్రంగా కుంటుపడిందని పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలోనే పన్నులు తక్కువగా ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ వాసులు పొరుగు రాష్ట్రాల్లో వాహనాలు కొంటున్నారని.. పెట్రోల్, డీజిల్ కొట్టించుకుంటున్నారని పయ్యావుల కేశవ్ గుర్తు చేశారు. ఏపీఎస్ ఆర్టీసీకి కూడా కర్ణాటక నుంచే డీజిల్ కొట్టించే పరిస్థితి నెలకొందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

ఒక్క ఫార్చ్యూనర్ కారు పక్క రాష్ట్రాల్లో కొనడం వల్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ. 16 లక్షల మేర ఆదాయం కోల్పోతోందని పయ్యావుల కేశవ్ తెలిపారు. రాష్ట్రంలో పన్నులు పెంచడం ద్వారా ఆదాయం పెంచుకోవాలని మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆలోచనా విధానం వల్ల ఆంధ్రప్రదేశ్లో వ్యాపారాలు లేకుండా పోయాయని ధ్వజమెత్తారు.



## ప్రపంచవ్యాప్తంగా
# ప్రభావం చూపగలిగే సంస్థ సీఐఐ

● 4 విధానంలో భాగస్వాములు అవ్వాలని సీఐఐ ప్రతినిధులకు విజ్ఞప్తి ● ఈ ఏడాది మరోసారి విశాఖలో సీఐఐ భేటీ ● ఫిన్ టెక్ హబ్‌గా విశాఖను తీర్చిదిద్దుతామని స్పష్టం ● పేదరికం లేని సమాజం తన లక్ష్యం అని వెల్లడి ● స్కిల్ గణన ద్వారా యువతకు నైపుణ్యాలు అందిస్తాం.. తద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు ● సంస్కరణలు రాజకీయంగా నష్టం చేసినా ప్రజలకు మంచి చేస్తాయని వెల్లడి ● రాష్ట్రాన్ని పునర్నించే క్రమంలో పరిశ్రమలకు మెరుగైన రాయితీలు కల్పిస్తామని భరోసా ● సీఐఐ ప్రతినిధులతో వర్చువల్‌గా సమావేశమైన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. నారా చంద్రబాబు నాయుడు విశాఖపట్నంలో సీఐఐ ప్రతినిధులతో గురువారం వర్చువల్ గా భేటీ అయ్యారు. రాష్ట్రంలోని వనరులు, అవకాశాల గురించి వివరిస్తూ సీఐఐ ప్రతినిధులతో సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని అందుకు ప్రభుత్వం తరవున అవసరమైన సాయం చేస్తామని వెల్లడించారు. రాష్ట్రాన్ని పునర్నించే క్రమంలో పరిశ్రమలకు మెరుగైన రాయితీలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. పేదరికం లేని సమాజ స్థాపనకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. సంస్కరణలు రాజకీయంగా నష్టం చేకూర్చినా ప్రజలకు మంచి చేస్తాయని కొన్ని ఘటనలను కూలంకషంగా సీఐఐ ప్రతినిధులకు వివరించారు. మిమ్మల్ని ఇలా కలుసుకోవడం సంతోషంగా ఉంది. నేను నాలుగో సారి ముఖ్యమంత్రిగా ఉన్నాను. 1995లో తొలిసారిగా నేను ముఖ్యమంత్రి అయినప్పుడు సీఐఐ చిన్న సంస్థగా ఉండేది. ఇప్పుడు అదే సీఐఐ పెద్ద సంస్థ. ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపగలిగే సంస్థ. అప్పట్లో ప్రతి ఏడాది సీఐఐ కాన్ఫరెన్స్ నిర్వహించేవాళ్లం. అప్పుడు కనీస మౌలిక సదుపాయాలు కూడా లేని పరిస్థితిలో షెడ్డుల్లో, హోటల్ లో కాన్ఫరెన్స్ నిర్వహించుకునే దుస్థితి. ప్రస్తుత పరిస్థితి చూస్తే సేవా రంగం, పబ్లిక్ గవర్నెన్స్, ప్రైవేట్ గవర్నెన్స్, కార్పొరేట్ గవర్నెన్స్ తో సహా ప్రతి రంగంలో ప్రపంచవ్యాప్తంగా భారతీయులు రాణిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఒక్కరూ భారతీయులను నమ్ముతారు. ఇదొక శుభ పరిణామం. మన భారతీయులు సైతం ఏ ప్రాంతం వారితోనైనా, ఏ ప్రాంతంతో అయినా ఇమడగలరు. అది మనకున్న అదనపు వనరు. ప్రపంచవ్యాప్తంగా వెల్త్ క్రియేషన్, సేవా రంగంలో భారతీయులు నెంబర్ వన్ స్థానంలో ఉన్నారు. ప్రపంచంలో ఇండియా నెంబర్ 1 లేదా నెంబర్ 2 స్థానంలో ఉండనుంది.

**విద్యుత్ సంస్కరణలకు కేరాఫ్ అడ్రస్ ఆంధ్రప్రదేశ్..** 1998లోనే తొలిసారి విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకువచ్చింది ఆంధ్రప్రదేశ్. ప్రధానంగా ట్రాన్స్ మిషన్, జనరేషన్, సంస్థలకు పంపిణీ. దేశంలోనే తొలిసారిగా రెగ్యులేటరీ కమిషన్ తీసుకొచ్చింది ఆంధ్రప్రదేశే. ఓపెన్ స్కై పాలసీ ద్వారా హైదరాబాద్ నుంచి దుబాయ్ కి ఫస్ట్ ఎమిరేట్ ఫ్లైట్ తీసుకొచ్చాం. అదే సమయంలో తొలిసారి హైదరాబాద్ లో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి నాంది పలికాం. ఆ తర్వాతే బెంగుళూరు, ముంబయి మొదలైనవి చేపట్టాయి. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ కు ప్రైవేట్ సంస్థల రూపంలో జీవీకే సంస్థ వచ్చింది. ఆ సమయంలో టెలికమ్యూనికేషన్ రంగంలో కేవలం విఎస్ఎన్ఎల్, బీఎస్ఎన్ఎల్ ఉండేవి. నాటి ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయ్ గారితో మాట్లాడి వాటి సేవలను రాష్ట్రానికి తీసుకొచ్చాను. రోడ్ సెక్టార్ లో సైతం నెల్లూరు- చెన్నై రహదారికి నాంది పలికాం. ఆ తర్వాత దేశవ్యాప్తంగా వాటి సేవలు వినియోగించుకున్నారు.

**పేదరిక నిర్మూలనకు కృషి చేద్దాం..** పబ్లిక్ పాలసీలను నేను బలంగా విశ్వసిస్తాను. ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వచ్చింది. సంక్షేమం అనేది పేదరికాన్ని పారద్రోలే విధంగా ఉండాలి. ఆ దిశగా మనం ప్రయత్నం చేయాలి. పేదరికం పోగొట్టేందుకు మనం ఏదైనా చేద్దాం. ఆర్థిక సంస్కరణల తర్వాత ఈరోజు మీ సమక్షంలో పబ్లిక్, ప్రైవేట్ పీపుల్స్ పార్ట నర్ షిప్ (పీ4) పాలసీని ప్రవేశపెట్టబోతున్నాను. అందరూ బాగా పని చేస్తున్నారు. పీపుల్ అంటే కేపిటల్ అని, ఇతర అంశాలన్నీ కేపిటల్ కు అదనం. షార్ట్, మీడియం, లాంగ్ టర్మ్ ప్రణాళికలున్నాయి. ప్రభుత్వ కార్యక్రమాలు ఎలా నిర్వహిస్తే బాగుంటుందో మీరు చెప్పాలి. మీరు మాకు మార్గదర్శకత్వం అందించండి. అవకాశాలు సృష్టించుకొని ముందుకెళ్దాం. పేదరికం లేని దేశాన్ని ఎలా నిర్మించాలనే దాని గురించి ఆలోచిద్దాం. జీరో పావర్టీ స్టేట్, జీరో పావర్టీ విలేజ్, జీరో పావర్టీ లోకాలిటీ మన లక్ష్యం కావాలి. ఆర్థికంగా దేశం నంబర్ వన్ గా ఉన్నప్పుడు పేదరికంలో ప్రజలు మగ్గుతుండటం దేశానికి మంచిది కాదు. పేదరికం లేని సమాజ స్థాపనకు మీ ఆలోచనలు కావాలి. మీ మార్గదర్శకత్వం కావాలి. మీ గైడెన్స్ లో ముందుకెళ్తాం. అంతిమంగా పేదరికం లేని సమాజం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి. ఆరోజు కోసం అందరం కలిసి పనిచేద్దాం.

క్షేత్రస్థాయిలో సమీక్షిద్దాం. అధునాతన సాంకేతికతను వినియోగించుకొని క్షేత్రస్థాయి నుంచే ప్రణాళికలు రచించి ముందుకు పోదాం. ఏ దేశానికి లేని ఆధార్ అనే వ్యవస్థ మనకు ఉంది. ప్రస్తుతం మీరు డిజిటల్ కరెన్సీని చూస్తున్నారు. డిజిటల్ కరెన్సీ వినియోగం ( ట్రాన్సాక్షన్స్)లో మనం నెంబర్ 1లో ఉన్నాం. డిజిటల్ కరెన్సీని ప్రవేశపెట్టి ముందుకు పోదాం అని చాలా రోజుల క్రితమే ప్రధానితో చర్చించాను.

**సీఐఐ సభ్యుల ప్రశ్నలకు సమాధానాలిచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు :**

వ్యవసాయ రంగం అనేది చాలా ముఖ్యమైన అంశం. అధిక శాతం ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్న వారు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారు. అధునాతన వ్యవసాయ పద్ధతులను, డ్రోన్ సాంకేతికతను వినియోగించుకొని పూర్తిస్థాయిలో ప్రగతిని సాధించలేకపోతున్నారు. ఈ అంశంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆక్వా కల్చర్, హార్టికల్చర్ హబ్ గా ఆంధ్రప్రదేశ్ కి మంచి పేరుంది. ఫార్మా ప్రొడక్షన్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలతో వీటిని అనుసంధానం చేయాలి. వీటి కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించి పలు కార్యక్రమాలు అమలు చేస్తోంది. సులభతర వ్యవసాయం అనేది నా విధానం. ఇతర పరిశ్రమలు, రంగాలతో పోలిస్తే వ్యవసాయ రంగం అనేక సంక్షోభాలను ఎదుర్కొంటోంది. నా దృష్టంతా వ్యవసాయ రంగం అభివృద్ధి పైనే. మీకు ఆసక్తి ఉంటే కలిసి పనిచేద్దాం. ప్రగతి సాధిద్దాం. మేం స్కిల్ గణన, ప్రపంచవ్యాప్తంగా ఉపాధి అవకాశాలపై దృష్టి పెట్టాం. రాష్ట్ర యువతకు అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు సిద్ధంగా ఉన్నాం. తద్వారా వారు ఆర్థికంగా స్థిరపడే అవకాశాలను కల్పిస్తాం. అందుకోసం రాష్ట్రంలో స్కిల్ గణన చేపట్టాం. రాష్ట్రంలో విశాలమైన సముద్ర తీరం ఉంది. సమర్థవంతమైన మౌలిక సదుపాయాలు, అవసరమైన మానవ వనరులున్నాయి. మా రాష్ట్రంలో ఆటోమొబైల్, హార్డ్ వేర్ మాన్యుఫ్యాక్చరింగ్, ఫార్మా, అగ్రో ప్రాసెసింగ్, తిరుపతిలోని ఎలక్ట్రానిక్స్ సిటీలో మంచి అవకాశాలున్నాయి. రాష్ట్రానికి దగ్గర్లో బెంగుళూరు ఎయిర్ పోర్ట్ ఉంది. గ్రీన్ ఎనర్జీ, హైడ్రోజన్ అమలు చేసే ఆలోచన ఉంది.

రాబోయే 4,5 నెలల్లో సోలార్, విండ్ , పంప్డ్ ఎనర్జీ అమలు చేసే తొలి కార్యక్రమం చేపట్టబోతున్నాం. మా రాష్ట్ర సామర్థ్యాలు పరిశీలించి పారిశ్రామికవేత్తలు మంచి ఆలోచనలతో వస్తే కలిసి పనిచేద్దాం. మీరు ఆలోచనలతో వస్తే మేం అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. గతంలో మేం విశాఖపట్నాన్ని ఫిన్ టెక్ హబ్ గా తీర్చిదిద్దాం. లండన్, సింగపూర్ ను మోడల్ గా తీసుకొని విశాఖను ఫిన్ టెక్ హబ్ గా మరింత అద్భుతంగా తీర్చిదిద్దుతాం. మీకెలాంటి రాయితీలు ఇవ్వాలన్న అంశంపై ఆలోచిస్తాం. పరిశ్రమలకు మెరుగైన అవకాశాలు కల్పిస్తాం. 9 ఏళ్ల కాలంలో హైదరాబాద్ లో అత్యుత్తమ ఎకో సిస్టంను రూపొందించాం. విజయం సాధించాం. ప్రస్తుతం హైదరాబాద్ అనే ప్రాంతం లాజిస్టిక్ హబ్, నాలెడ్జ్ ఎకానమీ(ఐటీ, బయోటెక్నాలజీ, ఫైనాన్స్, ఫార్మా) కి ఒక మోడల్ గా తయారైంది. ఆంధ్రప్రదేశ్ గత ఐదేళ్లలో అభివృద్ధికి నోచుకోలేదు. కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధిచెందేందుకు అన్ని రకాల వనరులు, అవకాశాలు ఉన్నాయి. మినరల్ వెల్త్, వ్యవసాయ రంగ భూములు ఉన్నాయి. మంచి మనస్తత్వం గల ప్రజలు ఉన్నారు. ప్రపంచంలో ఎక్కడైనా పనిచేయగలిగిన, చేస్తున్న సత్తా ఉంది. ప్రపంచంలో పనిచేస్తున్న భారతీయుల్లో తెలుగువారు తప్పక ఉంటారు. కొత్త ఆలోచనలతో రాష్ట్రానికి వస్తే కలిసి పనిచేద్దాం. మళ్లీ మనమంతా ఈ సంవత్సంలోనే కలుద్దాం. వాయిదా వేయం. ఏదైనా మేం సకాలంలో చేస్తాం. తర్వాతి మీటింగ్ ఈ ఏడాదే డైనమిక్ సిటీ అయిన విశాఖపట్నంలోనే ఉంటుంది. ఈ సందర్భంగా నేను ప్రతి ఒక్క నేషనల్ కౌన్సిల్ మెంబర్ ను ఆహ్వానిస్తున్నాను. మాకు పార్లమెంట్, అసెంబ్లీల్లో అత్యధిక మెజార్టీ లభించింది. విశాఖపట్నంలో ఒక చోట 95 వేలు, మరో చోట 94 వేలు మెజార్టీ సాధించాం. పార్లమెంట్ లో 5 లక్షలకు పైగా మెజార్టీ సాధించాం. ప్రపంచవ్యాప్తంగా అందరూ భారతదేశం వైపు చూస్తున్నారు. మాకు మూడు అడ్వాంటేజెస్ ఉన్నాయని నమ్ముతున్నాం. మొదటిది ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో మాకు సాటి లేదు. నాలెడ్జ్ ఎకానమీకి ఇదొక వెన్నముకలాంటిది. రెండోది డెమోగ్రఫిక్ డివిడెంట్. మూడోది ఎంటర్ ప్రెన్యూర్ స్కిల్ గల యువత. ప్రపంచంలోని ఏ దేశంతో అయినా పోల్చి చూడండి మా యువత సత్తా తెలుస్తుంది. చైనా, యూరోప్,జపాన్ లాంటి దేశాల్లో వృద్ధాప్య జనాభా అతి పెద్ద సమస్యగా ఉంది. అదే క్రమంలో జనాభా క్రమక్రమంగా తగ్గుతోంది. భారతదేశమే ప్రతి ఒక్కరికి భవిష్యత్ అందించే గొప్ప దేశంగా కనబడుతోంది. మానవ వనరులను దృష్టిలో ఉంచుకొని భారతదేశానికి అత్యధిక స్థాయిలో పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయి. మీరు కూడా మా అమరావతి పెట్టుబడులతో రండి. మీ సంస్థల ప్రధాన కార్యాలయాలు ఇక్కడ నెలకొల్పండి. మీకు భూములిచ్చే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుంది. 3 దశాబ్దాలుగా మీతో కలిసి పనిచేస్తున్నాం. ఇప్పుడు మీరు మాకు సాయం చేయండి. నాలెడ్జ్ ఎకానమీ, పబ్లిక్ పాలసీ క్రియేషన్ హబ్ గా అమరావతి మారనుంది. అమరావతి భవిష్యత్ నగరంగా రూపుదిద్దుకోబోతుంది. త్వరలో అమరావతిని మేం అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దుతాం. అమరావతిలో డేటా అథారిటీ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేద్దాం. ప్రస్తుతం మా దగ్గరున్న డేటా సమగ్రంగా లేదు. ముందస్తుగా మనం ఏ ఒక్కరూ ప్రశ్నించలేని డేటాను సమకూర్చుకోవాలి. మీరు వినూత్న ప్రతిపాదనలతో రండి. అందుకు తగ్గ వసతులను మేం కల్పిస్తాం. నేను ఏ విషయాన్నైనా ముందుగానే అంచనా వేసి అమలు చేస్తాను. 1998లో అమలు చేసిన విద్యుత్ రంగ సంస్కరణల వల్ల నాకు ఎదురుదెబ్బ తగిలినప్పటికీ ఆ సంస్కరణల ఫలితంగానే హైదరాబాద్ విశ్వ నగరంగా నేడు సగర్వంగా నిలబడింది. అది నాకు మంచి పేరుతో పాటు సంతృప్తినిచ్చింది. 1995లో నేను ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని పరిచయం చేశాను. తద్వారా అధిక సంఖ్యలో ఇంజినీరింగ్ కాలేజీలు ఏర్పాటయ్యాయి.

లక్షలాది మంది ఇంజినీరింగ్ విద్యార్థులు వచ్చారు. ఆరోజున నేను అందరికీ ఒకే మాట చెప్పాను .. ఉద్యోగాల కోసం కాదు ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని సూచించాను. ఇటీవల నన్ను అరెస్ట్ చేసినప్పుడు 80 దేశాల్లో 53 రోజుల పాటు నిరసనలు వ్యక్తం అయ్యాయి. నేను నిజాయితీగా ఉన్నానని వారికి తెలుసు. నా వల్లే వాళ్లంతా ఇతర దేశాల్లో స్థిర పడ్డారని నమ్ముతున్నారు. అది నాకు చాలా సంతృప్తినిచ్చిన అంశం. మనం పట్టుదలతో కష్టపడి పనిచేస్తే మంచి ఫలితం ఎప్పటికైనా వస్తుందని నమ్మే వ్యక్తిని నేను. 4వ సారి నేను ముఖ్యమంత్రిగా అయిన సందర్భం చారిత్రాత్మక విజయంతో కూడుకున్నది. మనం చేసిన మంచి పనులకు ఫలితాలు సత్వరం రానప్పటికీ తప్పకుండా ఏదో ఒక రోజు వస్తాయనడానికి ఈ చారిత్రాత్మక విజయమే నిదర్శనం.పీ4 మోడల్ లో మీరంతా మాకు సహాయం చేయాలని కోరుతున్నాను. కొంత మేర ఇబ్బందికరమైనా ఇది సాధ్యమే. పేదరిక నిర్మూలనలో మన వంతు పాత్ర పోషిద్దాం. దశాబ్దాలుగా రిజర్వేషన్లు, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నప్పటికీ పేదరికం ఇప్పటికీ వేళ్లూనుకుపోయింది. ప్రభుత్వాలు, ప్రైవేట్ వ్యక్తులు కలిసి వినూత్నమైన ఆలోచనలతో ప్రయత్నిస్తే పేదరిక నిర్మూలన సాధ్యమని నేను నమ్ముతున్నాను. అమరావతిలో నిర్మించాల్సిన సీఐఐ యూనివర్సిటీ గత విధానాల కారణంగా ముంబయికి తరలిందని, యూనివర్సిటీ సెంటర్ ని అమరావతిలో నిర్మించేందుకు తోడ్పాటు అందించాలన్న సీఐఐ ప్రతినిధుల ప్రతిపాదన మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. మీరు సీఐఐ 2వ యూనివర్సిటీని అమరావతిలో ప్రారంభించండి. మేం అందుకు అవసరమైన భూమిని కేటాయిస్తాం. మంచి ఆలోచనతో రండి అమలు చేసేందుకు మేం సంసిద్ధంగా ఉన్నాం. అమరావతిని అద్భుతమైన నగరంగా నిర్మించేందుకు అందరి తోడ్పాటు అవసరం.

# పారదర్శక సేవలు ముఖ్యం



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రాష్ట్ర వ్యాప్తంగా సహకార వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖల మంత్రివర్యులు శ్రీ కింజరావు అచ్చెన్నాయుడు గారు అన్నారు. గురువారం విజయవాడ క్యాంపు కార్యాలయంలో సహకార సమాచారం పుస్తకాన్ని మంత్రి అచ్చెన్నాయుడు గారు ఆవిష్కరించారు. సహకార వ్యవస్థను ప్రక్షాళన చేసి పారదర్శకంగా సహకార సేవలు రైతులకు చేరువ చేసేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తామని పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోపరేటివ్ యూనియన్ ఆధ్వర్యంలో సహకార సమాచారం మాస పత్రిక (మేగ్జైన్) ప్రారంభం అవడం మంచి పరిణామం అని మంత్రి అచ్చెన్నాయుడు గారు అన్నారు. ఆంధ్రప్రదేశ రాష్ట్ర సహకార యూనియన్ విజయవాడ వారిచే నిర్వహించబడు వివిధ సహకార శిక్షణా కార్యక్రమాల గురించి సభ్యులు మంత్రి గారికి వివరించారు. ప్రతి నెలా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సహకార సంఘాలన్నిటికీ మరియు ప్రజాప్రతినిధులకు సహకార బ్యాంకులకు సహకార సమాచారం పుస్తకాన్ని పంపిణీ చేయనున్నట్లు యూనియన్ ప్రతినిధులు తెలిపారు. ఈ పత్రికలో సహకార సంఘముల విజయ గాథలు, సహకార సంఘములలో ఇటీవల పరిణామాలు గవర్నమెంట్ చేయబడిన జీవోలు ప్రచురించుట జరుగునని తెలియజేశారు.రాష్ట్ర సహకార యూనియన్ చే నిర్వహించబడుచున్న ఆరుమాసముల డిప్లమో ఇన్ కోఆపరేటివ్ మేనేజ్మెంట్ రాష్ట్రంలోని నాలుగు సహకార శిక్షణా కేంద్రంలో నిర్వహించబడుతున్నదని తెలిపినారు. యూనియన్ అసోసియేషన్ అధ్యక్షులు ఆదిమూలం వెంకటేశ్వరరావు, సెక్రటరీ సిహెచ్ వి రామారావు ట్రెజరర్ సోమేశ్వరరావు,వైస్ ప్రెసిడెంట్ ఎం రామ్మోహనప్రు, రామదాసు శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ వి. శ్రీనివాస రావు పాల్గొన్నారు.

# జనాభా ఎరుగుదలలో స్థిరీకరణ



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: జనాభా దినోత్సవం సందర్భంగా మంగళగిరి ఎపిఐఐసి టవర్స్ లోని వైద్య ఆరోగ్య శాఖ ప్రధాన కార్యాలయంలో ప్రచార పోస్టర్లను గురువారం ఆ శాఖ స్పెషల్ సియస్ ఎం.టి కృష్ణబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్రాల్లోనూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. గత కొన్నేళ్లుగా ఏపీ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల వల్ల ఫర్టిలిటీ రేట్ 1.5కు వచ్చింది. దీని వల్ల జనాభా పెరుగుదల లేకుండా స్థిరీకరణ సాధ్యమవుతోంది. ఇది శుభ పరిణామం. అయితే సవాళ్లు కూడా లేకపోలేదు. ప్రధానంగా 18 ఏళ్లలోపు యువతులు పెళ్లి చేసుకుని గర్భాన్ని దాల్చడం, బిడ్డకూ బిడ్డకూ మధ్య గర్భం దాల్చే కాలం తక్కువగా ఉండడం వంటి అంశాలపై మరింత దృష్టిని సారిస్తే మాతృ, శిశు మరణాల శాతాన్ని తగ్గించొచ్చు. 18 ఏళ్ల లోపు వివాహాలు చేసుకునే యువతుల విషయంపైనా బిడ్డకూ బిడ్డకూ మధ్య గ్యాప్ ఇవ్వడంపైనా పెద్ద ఎత్తున గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలి. స్థానిక సర్పంచ్, సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు, స్థానిక నాయకుల సహకారం తీసుకోవాలి. తద్వారా మాతృ మరణాల్ని 30 శాతం మేర, శిశు మరణాల్ని 10 శాతం మేర తగ్గించొచ్చు. గర్భిణులు ఇతర సమస్యలకు గురికాకుండా సుఖ ప్రసవాలయ్యేలా ప్రభుత్వాసుపత్రుల్లో ఉచితంగా మూడు నెలలకోసారి ఇంజక్షన్లు ఇస్తున్నాం. 2030 నాటికి సుస్థిర అభివృద్ధి లక్ష్య సాధన దిశగా ఏపీ ఉత్తమ ప్రతిభను కనబర్చి దేశంలోనే మూడో స్థానంలో నిలిచింది. దీన్ని మరింతగా ముందుకు తీసుకెళ్లేందుకు గాను వైద్య ఆరోగ్య శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. ఏపీలో ఏడాదికి 8 లక్షల దాకా ప్రసవాలు జరుగుతున్నాయి. వీరందరికీ రక్తహీనత పరీక్షలతో పాటు ఇతర పరీక్షలన్నీ నిర్వహిస్తున్నాం. పుట్టిన వెంటనే అలాగే నెలలు నిండకుండా పుట్టిన పిల్లలకూ ప్రత్యేకమైన సేవలందించేందుకు గాను ప్రభుత్వాసుపత్రుల్లో ఎస్ఎన్సియులు, ఎన్ ఐసియులు ఏర్పాటు చేశాం.అలాగే హైరిస్క్ గర్భిణులకు హిమోగ్లోబిన్ పరీక్షలతో పాటు ముందస్తు పరీక్షలన్నీ చేపడుతున్నాం. హైరిస్క్ గర్భిణిల చికిత్సకోసం ప్రభుత్వాసుపత్రులకు వచ్చేలా ఉచిత వాహన సౌకర్యాన్ని కల్పించాం. వీరికి ఐరన్ సుక్రోజ్ ఇంజెక్షన్లు ఇవ్వడం, బ్లడ్ ట్రాన్స్ఫ్యుజన్ చేయడం వంటి సంరక్షణ చర్యల కారణంగా మాతృ, శిశు మరణాల్ని రాష్ట్రంలో చాలా వరకు నియంత్రించగలిగాం. తల్లీ బిడ్డల శ్రేయస్సుకోసం సరైన సమయంలో గర్భధారణపై దంపతులకు అవగాహన కల్పించాలి. ఇందుకోసం అనుసరించాల్సిన పద్ధతులపై గ్రామస్థాయిలో విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలి. సురక్షిత ప్రసవాలు, పుట్టిన పిల్లలు ఆరోగ్యకరంగా ఉండాలన్న లక్ష్యంతో పనిచేయాలి.

# జగన్ విధేయుల తిప్పలు

● నేతలపై కేసులు ● కబ్జా చేసిన భూముల ఆక్రమణలు, కూల్చివేతలు
● అధికారులపై ప్రభుత్వ వేధింపులు, విచారణలు
● సీఎం, డిప్యూటీల ప్రకటనలకు భిన్నంగా చర్యలు

ఏపీ బ్యూరో , సూర్య ప్రధాన ప్రతినిధి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి నారా చంద్రాబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇతర సీనియర్ మంత్రులు, వైసీపీ నేతలపై ఎటువంటి వేధింపులు ఉండవని, తామంతా రాష్ట్ర అభ్యున్నతికే పని చేస్తామని పెద్ద పెద్ద ప్రకటనలు చేశారు. ఇది నిజమేనని సామాన్య ప్రజలు నమ్మారు. అయితే వైసీపీ నేతలు, అప్పటి ప్రభుత్వంతో అంటకాగిన ఐఏఎస్ అధికారులు మాత్రం ఈ ప్రకటనలను నమ్మలేదు. ప్రభుత్వం నుంచి ఎప్పుడు ఏ ప్రమాదం వచ్చి పడుతుందోనని ముందస్తుగా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అధికారులైతే తమను బదిలీ చేయాలని, కేంద్రానికి పంపేయాలని వినతి పత్రాలు సమర్పించుకుంటున్నారు. మరి కొందరు సీఎంను కలిసే ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే వీరి ప్రయత్నాలేవీ ఫలించడం లేదు. నేతల ప్రకటనలకు భిన్నంగా కింద స్థాయిలో పనులు జరిగిపోతున్నాయి. ఉన్నతాధికారులపై రాత్రికి రాత్రి విచారణలకు ఆదేశాలు జారీ అవుతున్నాయి. ప్రాధాన్యత లేని పోస్టులకు బదిలీలు జరుగుతున్నాయి.మాజీ మంత్రులు అనుమతులు లేకుండా కట్టించిన భవనాలు కుప్పకూలిపోతున్నాయి.

అధికారుల పరంగా పరిశీలిస్తే... మాజీ ఇంటెల్ ఛీఫ్ సీతారామాంజనేయులు చంద్రబాబు ఇంటి చుట్టూ చక్కర్లు కొడుతున్నా అపాయింట్ మెంట్ లభించని పరిస్థితి. మార్గదర్శి చిట్స్ ఫండ్ లో అక్రమాలు జరిగాయని విచారణలు చేసిన పోలీస్, రిజిస్ట్రేషన్ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు తమను బదిలీ చేయాలని వినతి పత్రాలు ఇచ్చారు. ఇదే కోవలో అప్పటి సీఎంవోలో పనిచేసిన అధికారులందరి పరిస్థితీ ఇలాగా ఉంది. దీంతో సదరు అధికారులంతా తట్టాబుట్టా సర్దుకునే పనిలో బిజీగా ఉన్నారు.అయితే రాజీనామా లేకపోతే వీఆర్ఎస్, కుదరకపోతే కేంద్ర సర్వీసులకు వెళ్లేందుకు మరి కొందరు సిద్ధమైపోతున్నారు. ఈ జాబితా అంతకంతకూ పెరుగుతోంది. తాజాగా ఈ జాబితాలోకి సీనియర్ ఐఏఎస్ ప్రవీణ్ ప్రకాష్, అసెంబ్లీ సెక్రటరీ జనరల్ రామాచార్యులు చేరిపోయారు. మాజీ మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కొడాలి నాని, జోగి రమేష్, మంగళగిరి మాజీ శాసన సభ్యులు ఆళ్ల రామకష్ణారెడ్డి, నేతలు తలశిల రఘురామ్, లేళ్ల అప్పిరెడ్డి, దేవినేని అవినాష్ లపై న్యాయ పరంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. రాష్ట్ర టీడీపీ కార్యాలయంపై దాడి చేసిన ఘటనలో తలశిల రఘురామ్, లేళ్ల అప్పిరెడ్డి, దేవినేని అవినాష్ లపై నమోదు అయిన కేసులను ప్రభుత్వం తిరగతోడుతోంది. ముందస్తుగా ఈ నేతలంతా హై కోర్టు నుంచి స్టే తెచ్చుకున్నారు.ఈ నెల 16 వరకు వారిని అరెస్టు చేయవద్దని హై కోర్టు తీర్పునిచ్చింది. గన్నవరం టీడీపీ కార్యాల యంపై దాడి చేసిన కేసులు మాజీ శాసన సభ్యులు వల్లభనేని వంశీపై నమోదు అయిన కేసు విచారణ వేగంగా జరుగుతోంది. ఇప్పటికి 20 మంది కార్యకర్తలు, నాయకులను పోలీస్ లు అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరిచారు. వీరందరికీ కోర్టు రిమాండ్ విధించింది. మంగళగిరి మాజీ శాసన సభ్యులు ఆర్ కె టీడీపీ నేతలు, టీడీపీ ప్రభుత్వంపై అనేక కేసులను కోర్టులో వేశారు. వాటిని పరిగణలోకి తీసుకుని పాత కేసులను ప్రభుత్వం తిరగతోడుతోంది. దీంతో ఆయన నియోజకవర్గంలో అందుబాటులో లేకుండా పోయారు. పుంగనూరులో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచం ద్రరెడ్డి ఆధ్వర్యంలో అనధికారికంగా నిర్మితమైన భవనాలు, గుడివాడలో కొడాలి అనుచరులు ఆక్రమించుకున్న స్థలాల లే అవుట్లను అక్కడి ప్రజలే ధ్వంసం చేశారు. ప్రభుత్వం నుంచి వీరికి పరోక్షంగా సహకారం లభించడంతో ఫలితాలు వెలువడిన రెండు రోజుల్లోనే లే అవుట్లను అక్కడి ప్రజలు ధ్వంసం చేశారు. తాము కష్టపడి సంపాదించుకుని కొనుకోలు చేసిన స్థలాలను నాని అనుచరులు ఆక్రమించారని కొనుగోలుదారులు ఆరోపిస్తూ వాటిని ధ్వంసం చేశారు. కొందరు మరో నాలుగడుగులు ముందుకు వేసి నాని ఇంటిపై దాడి చేసేందుకు ప్రయత్నించారు. మాజీ మంత్రి జోగి రమేష్, అతని కుటుంబ సభ్యులు వివాదాస్పద భూముల కొనుగోలుపై ప్రభుత్వ విచారణను ఎదుర్కోంటున్నారు. వారిని అరెస్టు చేసే అవకాశాలు లేకపోలేదని పోలీస్ వర్గాలు చెబుతున్నాయి. వీరి పరిస్థితి ఇలా ఉంటే గ్రామస్థాయిలో కూడా కార్యకర్తలపై జరుగుతున్న దాడులు వెలుగులోకి రావడం లేదు. వైసీపీ కార్యకర్తలపై దాడి చేసి, దానిని దినపత్రికల్లో వచ్చేట్టుగా చేస్తే మళ్ళీ వచ్చి దాడి చేస్తామని కొన్ని చోట్ల బెదిరింపులు జరుగుతున్నాయి. పల్నాడులోని గురజాల నియోజకవర్గంలో శాసన సభ్యుడు యరపతినేని శ్రీనివాసరావుకు బయపడి కొందరు కార్యకర్తలు గ్రామాలను వదిలి పారిపోయారు.

# పిడుగురాళ్ళలో డయేరియాపై ప్రభుత్వం అలర్ట్

● స్వయంగా రంగంలోకి దిగి క్షేత్ర స్థాయి పర్యటన చేసిన మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ● డయేరియాకు గల కారణాలపై దృష్టి పెట్టామన్న మంత్రి

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో డయేరియా కేసులు పెరుగుతుండటంపై ప్రభుత్వం అలర్ట్ అయింది.పట్టంలోని లెనిన్ నగర్,మారుతి నగర్ లో ప్రజలు డయేరియా బారిన పడి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు..దీంతో స్వయంగా రంగంలోకి దిగారు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి పొంగూరు నారాయణ...ఇవాళ ఉదయం ఒకసారి అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు...డయేరియా పై ఎప్పటికప్పుడు తనకు సమాచారం ఇవ్వాలని అధికారులకు సూచించారు..ఆ తర్వాత కూడా కొత్తగా మరో రెండు కేసులు నమోదు కావడంతో స్వయంగా క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్లారు మంత్రి.ముందుగా పిడుగురాళ్ల లెనిన్ నగర్ లోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. వారికి అందుతున్న వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు...వారి ఆరోగ్య పరిస్తితి పై పల్నాడు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి ని వివరాలు అడిగి తెలుసుకున్నారు..అక్కడి నుంచి లెనిన్ నగర్,మారుతి నగర్ లో డయేరియా ప్రభావిత ప్రాంతంలో అధికారులతో కలిసి పలు ప్రాంతాలను పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణ, తాగు నీటి బోర్లను పరిశీలించారు. స్వయంగా కొంతమంది ఇళ్లకు వెళ్లి నీటి సరఫరా,వాడకంపై మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఆ తర్వాత డయేరియా కట్టడికి తీసుకోవాల్సిన చర్యలపై స్థానిక ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్లో అధికారులతో మంత్రి నారాయణ సమీక్షించారు. అనంతరం...మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు.


**తెలంగాణ ప్రభుత్వం**
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పిఆర్ డివిజన్, భద్రాచలం
**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన**
**నిట్ నెం. 10,11,12/2023-24,** **తేదీ: 10-07-2024**
క్రమ సంఖ్య 1 నుండి 3. మండలం: మనుగూరు. పనుల పేర్లు: Govt., Jr కళాశాల 1వ అంతస్తులో ప్లాస్టరింగ్, పెయింటింగ్, ఫ్లోరింగ్ అందించడం. మణుగూరు మండలం సమితిసింగారంలో పాలిటెక్నిక్ రెసిడెన్షియల్ కళాశాలకు C/o డైనింగ్ హాల్, అదనపు తరగతి గదులు. అంచనా వ్యయం :10.00 లక్షలు. సంబంధిత ఇఇ పేరు మరియు చిరునామా: బి. మంగ్యా, ఇఇ, పిఆర్, భద్రాచలం. 1. పై పనుల కోసం ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారమ్ క్రింద ఆన్‌లైన్ టెండరు ఆహ్వానించబడ్డాయి. టెండరుదారులు 15.07.2024 నుండి పై పనుల కోసం టెండర్ షెడ్యూల్‌ను ఇ-మార్కెట్ ప్లేస్ అనగా https/Jtender.telangana.gov.in/ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు, . చివరి తేదీ మరియు సమయం 23.07.2024 మ॥ 3:30 గం॥లకు. సంప్ర॥.08743-231312. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
DIPR.RO.No.287-DP/CL/Advt/1/2023-24, Dt : 11-07 -2024 సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పిఆర్, భద్రాచలం

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC
**కుత్బుల్లాపూర్ సర్కిల్-25**
**నిట్ నెం.06/DB/EE/Quthbullapur Circle/GHMC/2023-24,** **తేదీ: 11-07-2024**
పని పేరు: CC రోడ్ & ఇంజెక్షన్ బోర్‌వెల్ డ్రిల్లింగ్. **అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 49.90 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేదీ మరియు సమయం :** 11-07-2024 మ॥ 3.00 గం॥లకు. **బిడ్స్ స్వీకరణకు చివరి తేదీ మరియు సమయం:** 15-07-2024 మ॥ 3.00 గం॥లకు. **EE పేరు మరియు చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సెల్:9701365503, హెడ్ డ్రాఫ్ట్‌మన్, సెల్: 7331186855. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కుత్బుల్లాపూర్ సర్కిల్-25, GHMC
DIPR.RO.No.1702-PP/CL/Advt/1/2024-25 , Dt : 11-07 -2024

**అమ్మకాలు మరియు మార్కెటింగ్ ప్రకటన: 100 శాతం నీటిలో కరిగే ఎరువుల మిశ్రమాల కొరకు**
వ్యవసాయ సహకార మరియు రైతు సంక్షేమ శాఖ, వ్యవసాయం మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము ద్వారా జారీచేయబడిన ఆర్డర్ సం. S.O. 2900 (E) తేది అక్టోబరు 24, 2015 మరియు తేది డిసెంబరు 30, 2017 నాటి దాని సవరణను అనుసరించి. M/s శ్రీరాం ఏజిస్మార్ట్ లి., రిజిటర్డ్ కార్యాలయము 2వ అంతస్తు, (వెస్ట్ వింగ్), వరల్డ్ మార్క్ – 1, ఏరోసిటి, కొత్త ఢిల్లీ – 110037 ఇండియా (డిసిఎం శ్రీరాం లి. అనుబంధము) ఇందుమూలముగా దిగువన ఇవ్వబడిన నిర్దేశనల ప్రకారము 100 శాతం నీటిలో కరిగే ఎరువుల మిశ్రమాల (గ్రేడ్స్) ను అమ్మాలని ఉద్దేశించినట్లు ప్రకటిస్తుంది

| Sl No. | Grades | 'NPK 18:18:18 | 'NPK 14:05:29 | 'NPK 05:09:35 | 'NPK 11:40: 11 | 'NPKS 13:10: 31:4 | 'NPKS 08:06: 39:5 | ' NPKS 05:10: 39:4 | 'NPK 10:36:16 | ' NPKS 0:16: 15:10 | ' NPKS 17:14: 16:5 | ' NPKS 13:12: 30:4 | 'NPK 12:42: 13 | ' NPKS 0:12: 40:10 | ' NPKS 8:35: 16:4 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Moisture per cent by weight, Maximum | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 |
| 2 | Total Nitrogen per cent by weight, Minimum | 18 | 14 | 5 | 11 | 13 | 8 | 5 | 10 | 0 | 17 | 13 | 12 | 0 | 8 |
| 3 | Water Soluble Phosphates (as P2O5) per cent by weight, Minimum | 18 | 5 | 9 | 40 | 10 | 6 | 10 | 36 | 16 | 14 | 12 | 42 | 12 | 35 |
| 4 | Water Soluble Potash (as K2O) per cent by weight, Minimum | 18 | 29 | 35 | 11 | 31 | 39 | 39 | 16 | 15 | 16 | 30 | 13 | 40 | 16 |
| 5 | Water Soluble Sulphur as Sulphate per cent by weight, Minimum | | | | | 4 | 5 | 4 | | 10 | 5 | 4 | | 10 | 4 |
| 6 | Boron (as B) per cent by weight, Minimum | | | | | | | | | | | | | | |
| 7 | Total Chloride per cent by Weight, Maximum | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 |
| 8 | Matter Insoluble in water per cent by weight, Maximum | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 |
| 9 | Sodium (as NaCl) per cent by weight, Maximum | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 |
| 10 | Lead (as Pb) per cent by weight, Maximum | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 |
| 11 | Cadmium (as Cd) per cent by weight, Maximum | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 |
| 12 | Arsenic (as As) per cent by weight, Maximum | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 |

మోతాదులు, అనువర్తన పద్ధతులు మరియు ప్రయోజనాల గురించి మరింత తెలుసుకొనుటకు, దయచేసి ఈ దిగువన ఇవ్వబడిన కార్యాలయాన్ని సంప్రదించండి
మార్కెటింగ్ కార్యాలయము చిరునామా & సంప్రదింపు వివరాలు: శ్రీరాం ఏజిస్మార్ట్ లి.
ప్లాట్ నం. 82, ఇన్స్టిట్యూషనల్ ఏరియా, సెక్టర్ 32, గురుగ్రాం - 122003, హర్యాణా (ఇండియా),
సిఐఎన్ సం.U24232DL2022PLC401518. కస్టమర్ కేర్ నం. 0120 - 4040188. ఈమెయిల్ : info@shriramagsmart.com. వెబ్సైట్ : www.dcmshriram.com

సూర్య
విజయవాడ
శుక్రవారం
12 జూలై 2024
4
సంపాదకీయం
editpage@suryaa.com

ప్రస్తుతం ప్రపంచ జనాభా ఏడాది కేడాదికి ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోతుండటం ప్రపంచ మానవాళికి ఇప్పుడు ఒక శరఘాతంగా, పెనుశాపంగా పరిణమించింది. ఎందుకంటే ప్రపంచ జనాభా పెరుగుదల రాను రాను అసాధారణంగా పెరగడం మూలాన ప్రపంచ ప్రజానీకానికి ప్రదానంగా నిరుద్యోగ సమస్య, ఆహార దాన్యాల కొరత ఏర్పడటం, ఆదాయ వనరులు లేక వారి ఆదాయం తగ్గిపోయి ఆర్థిక అసమానతలు, ఆర్థిక సమస్యలు తీవ్ర రూపం దాల్చే ప్రమాదం వుంది. అందుకే ప్రపంచ ప్రజానీకం శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని వారి మేలు కోరి ప్రపంచ దేశాల పెద్దన్నగా అందరూ భావించే ఐక్యరాజ్యసమితి ఎలాగైనా ప్రపంచ జనాభాను

## జనాభా పెరిగితే భారీ మూల్యం చెల్లించకతప్పదు!

నియంత్రించాలనే ఏకైక ఆశయం, లక్ష్యం తో ప్రతి ఏడాది జులై 11 వ తేదిని ప్రపంచ జనాభా నియంత్రణ దినోత్సవంగా ప్రకటించి వాటి నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్త లను గురించి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకునేందుకు, అందుకు నిపుణుల సలహాలు సైతం తీసుకునేందుకు నడుం బిగించడం ఎంతైనా హర్షణీయం. అయితే 1987 సంవత్సరం అధికారిక లెక్కల ప్రకారం ప్రపంచ జనాభా 500 కోట్లు ఉంటే ప్రస్తుతం 683 కోట్లకు చేరుకుంది. దీంతో ప్రపంచ ప్రజానీకం అనేక సమస్యల్లో కూరుకుపోవడం ఆరంభం అయ్యింది. వాటిలో ప్రధానమైనవి ప్రతి ఏడాది ఈ విచ్చలవిడి జనాభా పెరుగుదల మూలాన ప్రపంచ జనాభా లో నూరు కోట్ల మందికి ఆహారం దొరకడం లేదు, మరో 40 కోట్ల మందికి పౌష్టికఆహారం లభించడం లేదు. అంతేగాకుండా ప్రపంచ జనాభా లో కోటి మంది పిల్లలు ప్రతి ఏడాది ఆకలి తో చనిపోతున్నారు. అంటే పరిస్థితి ఎంత దారుణంగా తయారు అయ్యిందో ఇట్టే ఊహించవచ్చు. ఇది ఇలాఉంటే ప్రతి సెకనుకు ఈ ప్రపంచం లో 5 మంది పుట్టడం, అందులో ఇద్దరు చనిపోవడం జరుగుతున్నది. దాన్ని బట్టి ప్రతి సెకనుకు మూడు చొప్పున ప్రపంచ జనాభా పెరుగుతూ తన విశ్వరూపాన్ని ప్రదర్శిస్తూనే వుంది. ఇలా ఎడా పెడా పెరగడం మూలాన మానవాళికి జీవన్మరణ, జీవనస్మరణ సమస్య తలెత్తడం తథ్యం. ఎందుకంటే ప్రపంచదేశాలలోని కొన్ని దేశాలలోని ప్రజలు నూటికి 60 శాతం మంది ఇప్పటికే పేదరికం తో అలమటిస్తూ వారికి మూడు పూటలా తిండి కూడా కూడా దొరకడం కరువు అయ్యింది అనే మాట సత్యదూరం కాదు. అంతేగాకుండా ఇక మన భారతదేశం విషయానికి వస్తే ఇప్పటికే జనాభా లో మన దేశం ప్రపంచంలోనే రెండవ స్థానంలో వున్న విషయం మనందరికీ విదితమే. ఇక మొదటి స్థానం లో చైనా దేశం వుంది. అయితే రాబోయే 2050 సంవత్సరం నాటికీ భారతదేశ జనాభా 165 కోట్లకు చేరుతుందని, చైనా దేశ జనాభా 130 కోట్లకు చేరుకొని రెండవ స్థానానికి పడిపోతుందని జనాభా లెక్కల నిపుణులు అధికారికంగా లెక్కలు తేల్చడం తో మున్ముందు ఈ అధిక జనాభా భారదేశ ప్రజానీకం యొక్క జీవన స్థితిగతులను తీవ్ర అద్వాన స్థితికి నెట్టివేసే ప్రమాదం ఉండటంతో మన పాలకులు, కేంద్ర ప్రభుత్వం వారు ఇప్పటికైనా మేల్కొని ఈ జనాభా నియంత్రణకు చాలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోని భారతదేశ ప్రజానీకాన్ని ఈ అత్యంత జటిల సమస్య నుండి బయట పడేయాల్సిన గురుతర బాధ్యత వారి భుజస్కందాలపై ఎంతైనా వుంది. ఇందులో భాగంగా ఇద్దరుకు మించి అధిక సంతానం ఉండకూడదని, ఈ నియమాన్ని ఎవరైనా ఉలంఘిస్తే వారికి సంక్షేమ ఫలాలు అందకుండా చేయడమే కాదు, వారు ఓటు వేయడానికి,ఎలక్షన్స్ లో పోటీ చేయకుండా ఉండేలా, ప్రజాప్రతినిధులుగా కొనసాగడానికి అనర్హత గల వారిగా ప్రకటించితీరాలి. ఏదిఏమైన ఇప్పటికైనా ప్రపంచ ప్రజానీకం,పాలకులు మేల్కొని ప్రపంచజనాభా నియంత్రణకు తీవ్ర కృషి సలుపుతున్న ఐక్యరాజ్యసమితి వారికి ఎంతో వినమ్రత తో సహకరించి మనవంతుగా ప్రపంచ జనాభా నియంత్రణ కు పాటుపడితే యావత్తు ప్రపంచదేశాల లోని ప్రజలు కొంతలో కొంతైనా ఎలాంటి భాదరా బంధి, ఆర్థిక సమస్యలు లేకుండా జీవించగలుగుతారు. అలా జరుగకపోతే సాక్ష్యాత్తు ఆ సర్వేశ్వరుడు కూడా ఈ ప్రపంచ జనాభా పెరుగుదలను నియంత్రణ చేయడం దాదాపు అసంభవం! కాబట్టి ప్రపంచదేశాలు మీరు జనాభా పెరుగుదల విషయం లో తస్మాత్ జాగ్రత్త!


పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# నైమిశారణ్యంలో అంతర్జాతీయ వేద శాస్త్ర పరిశోధనా కేంద్రం

- అపార జ్ఞానసంపదను ఎలా ఉపయోగించుకోవాలో చెప్పే వేదాలు
- ధ్యానం కోసం చేరుకునేదే నైమిషారణ్యం
- నైమిశారణ్యంలో అంతర్జాతీయ వేద శాస్త్ర పరిశోధనా కేంద్రం" రూపకల్పన
- ఈ కేంద్రంలో యాభై వేల పుస్తకాలతో పెద్ద గ్రంథాలయ ఏర్పాటు
- ఎనభై ఎనిమిది వేల మంది ఋషుల పేర్లతో ఇక్కడ చెట్లకు నామకరణం

యేచన్ చంద్ర శేఖర్
8885050822



ఉత్తర భారతదేశంలో ముఖ్యంగా గంగా లోయ ప్రాంతం వైదిక సంస్కృతికి మూలాధారం అని భావిస్తారు. పవిత్రమైన, అజరామరమైన, ప్రామాణికమైనవి, ఆధ్యాత్మిక జ్ఞానానికి సంబంధించిన వేదాలకు దైవిక మూలం ఉందని విశ్వసిస్తారు. ఈ సంస్కృతిని వైదిక సంస్కృతి అని పిలుస్తారు. మొదట కలగలుపుగా ఉన్న వేదరాశిని (వేదాలను) వ్యాస మహర్షి ఒక క్రమ పద్ధతిలో విభజించినందున ఆయన వేదవ్యాసుడు అయ్యాడని అంటారు. వేద విజ్ఞానం మరియు వైదిక సంస్కృతిని ప్రోత్సహించేందుకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం సీతాపూర్ జిల్లా, నైమిశారణ్యంలోని ఠాకూర్నగర్లో "వేద విజ్ఞాన అధ్యయన మరియు పరిశోధనా కేంద్రం" ఏర్పాటు కోసం ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించింది. పబ్లిక్ వర్క్స్ డిపార్ట్మెంట్ నేతృత్వంలో నిర్మించబడే ఈ పరిశోధనా కేంద్రం కోసం రాష్ట్ర ప్రభుత్వం రు.25 కోట్ల నిధులను కూడా విడుదల చేసింది. దురదృష్టవశాత్తూ మధ్యయుగ కాలంలో కనుమరుగైన నైమిశారణ్య అడవుల సమకాలీన అభివృద్ధి సవాళ్లను పరిష్కరించడానికి ఋషులు అందించిన అపార జ్ఞానసంపదను మనం ఎలా ఉపయోగించుకోవాలో ఆలోచించడంతో పాటు లోతైన పరిశోధనలు చేపట్టాలి అని "నైమిశారణ్యంలో అంతర్జాతీయ వేద శాస్త్ర పరిశోధనా కేంద్రం" రూపకల్పన మరియు అభివృద్ధి కోసం 25 మరియు 26ఏప్రిల్ 2024న నిర్వహించిన రెండు రోజుల సదస్సులో మాట్లాడుతూ ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి అభిప్రయపడ్డారు. ఇక్కడ నడయాడిన ఎనభై ఎనిమిది వేల మంది ఋషుల పేర్లతో ఇక్కడ చెట్లకు నామకరణం చేయాలనే ఆలోచన కూడా ఉన్నట్లు ఆయన తెలిపారు. నైమిశారణ్య మూలం: మిష అంటే మాయ, మొహం లేదా ఆలోచన. 'న' మిష అంటే ఎటువంటి మొహం మాయ లేనిది అని అర్థం. ఆ పదమే కాలగమనంలో 'నైమిషా' గా పరివర్తన చెంది ఉంటుంది. నైమిషారణ్యంలో ఎక్కువగా ఋషులు, ధ్యానులు, జ్ఞానులు, సర్వసంగ పరిత్యాగులు జీవితంలో అన్ని బంధాలను, మోహాలను విడిచి పెట్టి ముక్తి మార్గ సాధనలో భాగంగా ధ్యానం కోసం చేరుకునేదే నైమిషారణ్యం. 'నైమిశారణ్య' లేదా "నైమిషా అరణ్యం" మహాభారతం మరియు పురాణాలలో ప్రస్తావించబడిన పురాతన అడవి. ఇది లక్నో నుండి 90 కిలోమీటర్ల దూరంలో ఉత్తరప్రదేశ్లోని గోమతి నది ఒడ్డున ఉంది. తన స్వీయ నేతృత్వంలో నైమిశారణ్యంలో 12 సంవత్సరాల సుదీర్ఘ యాగం నిర్వహించిన సమావేశంలో అక్కడ ఆసీనులైన ఋషులను ఉద్దేశించి శౌనకుడు నేడు మనుగడలో ఉన్న మహాభారత ఇతివృత్తాంతం గురించి వివరించాడని మన పురాణాలు చెబుతున్నాయి. ఈ సమ్మేళనంలో ఉగ్రశ్రవ సౌతి మొత్తం మహాభారతాన్ని వివరించాడు. వరాహ పురాణం ప్రకారం, విష్ణువు నుండి ఒక దివ్య స్ఫటికాన్ని (దివ్య మణి) పొందిన గౌరముఖ అనే ఋషి తన అక్షౌహిణి సైన్యంతో అక్కడ నివసించేవాడు. దుర్బుద్ధి పుట్టిన దుర్జయ అనే ఒక రాక్షసుడు బలవంతంగా ఆ దివ్య మణిని చేజిక్కించుకోవాలని సంకల్పించగా, విషయం తెలుసుకున్న శ్రీ మహా విష్ణువు తన సుదర్శన చక్రాన్ని ప్రయోగించి ఒక్క ఉదుటున దుర్జయుడు మరియు అతని సైన్యాన్ని నాశనం చేశాడు. అతను కోరుకున్నట్లుగా, ఈ ప్రదేశానికి 'నైమిశారణ్య' అని పేరు వచ్చింది అన్న కథ కూడా ప్రచారంలో ఉంది. ఇక్కడ చక్రతీర్థం అని పిలువబడే పురాతన బావి మరియు విష్ణువుకు అంకితం చేయబడిన నైమిశారణ్య ఆలయం ఉంది. ఇది 108 పవిత్రమైన విష్ణు దేవాలయాలలో ఒకటిగా పరిగణించబడుతుంది. అంతే కాదు ఈ ఆలయం స్వయంవ్యక్త క్షేత్రంగా వర్గీకరించబడిన విష్ణువు యొక్క ఎనిమిది ఆలయాలలో ఒకటిగా కూడా పరిగణించబడుతుంది. ఇది ఋషి దధీచి యొక్క ఆశ్రమం అని, అతను వృత్రాసురుడిని వధించడానికి ఉపయోగించిన ఇంద్రుడి ఆయుధమైన 'వజ్ర' సృష్టికి తన ఎముకలను దానం చేయడానికి ఇక్కడే తన ప్రాణాలను త్యజించాడని నమ్ముతారు. మరొక పురాణం ప్రకారం, ఒకప్పుడు, ఈ ప్రపంచం ప్రజల యొక్క చెడు ఆలోచనలు మరియు తప్పుడు పనులతో పతనావస్థకు చేరుకోవడంతో కొంతమంది సాధువులు పరిస్థితిని చక్కదిద్దేందుకు బ్రహ్మదేవుడిని దుష్టశక్తుల భయం, దుఃఖం లేదా మోహం లేని పవిత్రమైన స్థలాన్ని ప్రసాదించమని కోరగా బ్రహ్మ దేవుడు మనోమయ చక్రం అనే ఒక చక్రాన్ని సృష్టించి దాని ద్వారా "నైమిశారణ్యం" సృష్టించాడు అని అంటారు. వేద విజ్ఞాన అధ్యయన మరియు పరిశోధనా కేంద్రం: ఎనభై ఎనిమిది వేల మహర్షుల పవిత్రక్షేత్రమైన నైమిశారణ్య సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం "శ్రీ నైమిశారణ్య ధామ్ తీర్థ వికాస్ పరిషత్" ను ఏర్పాటు చేసి ఇక్కడ చేపట్టే ప్రతి ప్రాజెక్టు అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులో పూర్తయ్యేలా పర్యవేక్షిస్తోంది. వేద విజ్ఞాన అధ్యయన మరియు పరిశోధనా కేంద్రం ఏర్పాటుపై ప్రస్తుతం ఉన్నత స్థాయి చర్చలు జరుగుతున్నాయి. వేద శాస్త్రానికి సంబంధించిన అంశాలపై పరిశోధనా రచనలు చేపట్టి వాటిని ఈ కేంద్రం ద్వారా ప్రచురిస్తారు. ఈ సంస్థ వేద విషయాలకు సంబంధించిన పాఠ్యాంశాలను రూపొందించడమే కాకుండా, వేద నిర్మాణశైలి లేదా వాస్తు శాస్త్రంలో మాస్టర్స్ కోర్సులను అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. వేద విద్యార్థులు అధ్యయనం మరియు పరిశోధనలు చేసేందుకు గాను ఈ కేంద్రంలో యాభై వేల పుస్తకాలతో ఒక పెద్ద గ్రంథాలయాన్ని కూడా ఏర్పాటుచేయనున్నారు. వేద్ సైన్స్ స్టడీ సెంటర్ ఏర్పాటు ద్వారా వేదాలు మరియు పురాణాలలో నిక్షిప్తమైన జ్ఞానం అధ్యయన కార్యక్రమాల రూపంలో సాధారణ ప్రజలకు చేరుతుంది. వారణాసిలోని దశాశ్వమేధ ఘాట్లోని మన్ మందిర్ వంటి వేదశాల, వేద మ్యూజియం, వేదోద్యన్, తారా మండల్ మరియు సైన్స్ లాబొరేటరీ, ఖగోళ శాస్త్ర విద్యార్థుల కోసం ప్లానెటోరియం లాంటివి ఈ కేంద్రంలో నెలకొల్పనుండడం విశేషం. అంతే కాకుండా 60 మంది సభికులు కూర్చునేందుకు వీలుగా ఉండే సమావేశ మందిరం, గురుకుల సంప్రదాయాల ప్రకారం తరగతి గదులు నిర్మించనున్నారు. ఆలయ నమూనాను పోలి ఉండేలా వేద వాస్తు ప్రకారం ఈ సముదాయాన్ని నిర్మించనుండడం మరో ప్రత్యేకత. సామవేదం, యజుర్వేదం, అథర్వణవేదం మరియు ఋగ్వేదంలను సూచించే పుస్తకాలు మరియు విగ్రహాలను ప్రతిష్టించే ఒక వేద దేవాలయం కూడా అక్కడ రూపుదిద్దుకోనుంది. అంతే కాకుండా విద్యార్థులు పూర్తి శ్రద్ధాసక్తులతో వేద విద్యను అభ్యసించేందుకు మరియు పరిశోధనలు చేపట్టేందుకు అనువుగా 300 మంది విద్యార్థులకు సరిపడా వసతి గృహాన్ని కూడా నిర్మించనున్నారు. చతుర్వేదాలు:వ్యాసమహర్షి వేదాలను నాలుగు విభాగాలుగా (ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదము మరియు అథర్వణవేదము) విభజించారు. అంతే కాదు, ఈ నాలుగు వేదాలలో, ప్రతి వేదానికి మంత్ర సంహిత, బ్రాహ్మణము, ఆరణ్యకము మరియు ఉపనిషత్తులు అని నాలుగు ఉపవిభాగాలున్నాయి. మొదటి రెండింటిని "కర్మకాండ" అని, తరువాతి రెండింటిని "జ్ఞానకాండ" అని అంటారు. వ్యాసమహర్షి తన శిష్యులైన పైలుడికి ఋగ్వేదాన్ని, వైశంపాయనుడికి యజుర్వేదాన్ని, జైమినికి సామవేదాన్ని మరియు సుమంతుడికి అథర్వణవేదాన్ని ఉపదేశించగా వారు తిరిగి తమ శిష్యులకు బోధించారు. అలా గురుశిష్యపరంపరగా ఈ నాలుగు వేదాలు వేల సంవత్సరాలుగా తరతరాలకూ సంక్రమిస్తూ వస్తున్నాయి. నాలుగు వేదాలూ కలిపి 1180 అధ్యాయాలు మరియు లక్షపైగా శ్లోకాల సమాహారంగా ఉండేవని చెప్పబడుతున్నప్పటికీ ప్రస్తుతం మనకు అందుబాటులో ఉన్నవి 20,023 అని కొందరు, కాదు 20,379 అని మరి కొందరు అంటారు. వేదాలను ఉచ్ఛరించడంలో స్వరానికి చాలా ప్రాముఖ్యత ఉంది. హిందూ సనాతన ధర్మంలో అత్యంత మౌలికమైన ప్రమాణంగా వేదాలను గుర్తిస్తారు. వేదాలను శ్రుతులు (వినబడినవి) అనీ, ఆమ్నాయములు అనీ అంటారు. వేదములు భగవంతుని ద్వారా తెలుపబడినవి అనీ, అవి ఏ మానవులచేతనూ రచింపబడలేదు అనీ విశ్వసించినందున వేదాలను 'అపౌరుషేయములు' అని కూడా అంటారు. హిందూ శాస్త్రాల ప్రకారం వేదాలను ఋషులు భగవంతుని నుండి విని గానం చేశారు కనుక వీటిని 'శ్రుతులు' అని కూడా అంటారు.

**ఋగ్వేదం:** ఇది వేదాలన్నింటిలోకి పెద్దది మరియు అత్యంత పురాతనమైనది. 'రిగ్' అంటే 'ప్రశంసలు'. ఋగ్వేదం అంటే "శ్లోకాల జ్ఞానం". 'ఆయుర్వేదం' ఋగ్వేదం యొక్క ఉపవేదం. ఇది వైద్యం మరియు ఆరోగ్యకరమైన జీవన విధానానికి సంబంధించిన శాస్త్రం.

**యజుర్వేదం:** ఇది రెండవ పురాతన వేదం. 'యజుస్' అంటే 'ఆచరణ' లేదా 'ఆచారం'. యజుర్వేదం అంటే "ఆచారాల గురించిన జ్ఞానం". మంత్రాలను 'యజుస్' అని కూడా అంటారు. సంస్కృత మంత్రాలు మరియు శ్లోకాల సేకరణగా ఉండే యజుర్వేదంలో హిందూ ఆరాధనా పద్ధతులు మరియు ఆచారాలకు సంబంధించిన వివరణ ఉంటుంది. 'ధనుర్వేదం' యజుర్వేదం యొక్క ఉపవేదం. ఇందులో ధనుర్విద్య మరియు స్వీయరక్షణ శాస్త్ర సంబంధిత విషయాలుంటాయి.

**సామవేదం:** ఇది మూడవ పురాతన వేదం. 'సామ' అంటే 'శ్రావ్యత' లేదా 'వినసొంపు'. సామవేదం అంటే "పాటల జ్ఞానం". ఇందులో సంగీత శాస్త్ర సంబంధిత విషయాలుంటాయి. 'గంధర్వవేదం' సామవేదం యొక్క ఉపవేదం. ఇందులో ఋగ్వేదంలోని పదాలను శ్రావ్యమైన కీర్తనల రూపంలో పొందుపరచబడ్డాయి.

**అథర్వణవేదం:** వేదాలలో చివరిది మరియు చిన్నది అథర్వణవేదం. 'అథర్' అంటే 'అగ్ని' అని అర్థం. అథర్వణవేదంలో రోజువారీ జీవితంలో సహాయపడే శ్లోకాలు, మంత్రాలకు సంబంధించిన వివరణ ఉంటుంది. 'అర్థశాస్త్రం' అథర్వణవేదం యొక్క ఉపవేదం. ఇందులో రాజనీతి, అర్థశాస్త్రం మరియు పరిపాలనా వ్యవహారాలు పొందుపరచబడ్డాయి.

**దర్శనీయ ప్రాంతాలు:** హిందూ తీర్థక్షేత్రాలలో మొదటిది మరియు అత్యంత పవిత్రమైనది అని భావించే నైమిశారణ్యలో 12 సంవత్సరాలు తపస్సు చేస్తే వెంటనే బ్రహ్మలోకానికి వెళ్తారని ప్రతీతి. ముఖ్యమైన హిందూ పవిత్ర గ్రంథాలలో ప్రస్తావించబడిన ఈ ఏకైక ఈ తీర్థాన్ని సందర్శిస్తే అన్ని ముఖ్యమైన తీర్థ స్థానాలను సందర్శించినట్లే అంటారు. ఇక్కడ చక్ర తీర్థం, వ్యాస గద్దీ, శ్రీ లలితాదేవి ఆలయం, బాలాజీ ఆలయం, దధీచి కుండ్, సుత్ గద్దీ, హనుమాన్ గద్దీ మరియు పాండవుల కోట, దశాశ్వమేధ ఘాట్, స్వయంభూ మనువు మరియు శత్రుప లు ప్రముఖ దర్శనీయ స్థలాలు.

# ఆ రెండు అప"జయాలు"- భావితరాలకు స్ఫూర్తి శిఖరాలు

- అసాధారణ ప్రయోగం చంద్రయాన్-2 చేజారిన వైనం
- అయినా శాస్త్రవేత్తల, ఇంజనీర్ల కృషిని కీర్తించిన యావత్ భారతం
- ఆపై ప్రతి భారతీయుడి గుండె చంద్రున్ని ముద్దాడిన వైనం
- 2023 ఐసిసి వన్డే ప్రపంచకప్ లో అన్ని మ్యాచ్ లు గెలిచినా ఫైనల్లో ఓటమి
- 2024 ట్వంటీ ట్వంటీ విశ్వ విజేత గా భారత్ మరోమారు ఆవిర్భవం

ఫిజిక్స్ అరుణ్ కుమార్
9394749536



స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటుతున్నా పేదరికం, నిరుద్యోగం, నిరక్షరాస్యత,రైతుల ఆత్మహత్యలు వంటి సమస్యలతో సతమవుతున్న మన దేశంలో వందల కోట్ల రూపాయలు వెచ్చించి అంతరిక్ష రాకెట్ ప్రయోగాలు అవసరమా?అని కొంత మేధావి వర్గం విమర్శలకు దీటుగా.."మన దేశంలోని అంతర్గత సమస్యలపై మనందరం ఐకమత్యంగా బాధ్యతతో యుద్ధం చేద్దాం.కానీ విక్రమ్ సారాభాయ్, అబ్దుల్ కలాం వంటి మహానుభావుల చెప్పినట్లు అభివృద్ధి చెందిన దేశంగా మనం ఎదగాలంటే శాస్త్ర, సాంకేతిక రంగాల్లో మనం ప్రపంచానికి దిక్సూచి కావాలి.కేవలం దీపావళి పండుగ టపాసులకు దేశవ్యాప్తంగా కొన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చుచేస్తున్నాం మనమంతా..!"అంటూ స్పందించింది యావత్ భారతం.చంద్రయాన్-1మిషన్ సక్సెస్ తో ప్రపంచం దృష్టిని ఆకర్షించిన మన ఇస్రో బృందం చంద్రుని ఉపరితలంపైకి విక్రమ్ ల్యాండర్ ను చేర్చడమే లక్ష్యంగా చేసిన అసాధారణ ప్రయోగం చంద్రయాన్-2. 2019జూలై22న లాంచ్ చేసిన ఈప్రయోగం ఎన్నో దశలను దాటుకుంటూ 95%సఫలం అయిన తర్వాత ఆ మిషన్ సెప్టెంబర్ 7,2019 నాడు కేవలం చంద్రుడి ఉపరితలం నుంచి 2.1కిమీ ఎత్తున ల్యాండర్ భూమి తో సాఫ్ట్ వేర్ సమస్య తలెత్తి సంధానం తెగిపోయింది. సాధారణంగా క్రికెట్, సినిమా,రాజకీయాలపై మాత్రమే ఆసక్తి చూపే ఈ దేశ యువత ఆ రోజు అర్థరాత్రి మన జాతీయ జెండాలతో టివిలలో కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించింది.కొన్ని లక్షల కిమీ సుదూర ప్రయాణం లో లక్ష్యానికి చేరువలో కొన్ని సెకన్ల వ్యవధిలో అవకాశం చేజారడం యావత్ మన దేశాన్ని తీవ్ర భావోద్వేగపు కన్నీళ్లతో ముంచేసింది.ఆగని కన్నీళ్లతో వున్న అప్పటి ఇస్రో చైర్మన్ కె.శివన్ ను మన ప్రధాని ఓదార్చిన దృశ్యం ఇప్పటికీ మన మనస్సులోనే వుంది.అయినా మన.
వేల సంవత్సరాలుగా విభిన్న మతాల వైవిధ్యంలోని ఏకత్వంతో మానవత్వాన్ని చాటిచెప్పే మన భారత భూమిపై అందరికీ నచ్చిన మతం క్రికెట్.మహేంద్ర సింగ్ ధోనీ నాయకత్వంలో 2011 ఐసిసి వన్డే ప్రపంచకప్ గెలిచి మన క్రికెట్ దేవుడు మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ ని తోటి ఆటగాళ్ళు హర్భజన్, కోహ్లి, యువరాజ్ సింగ్ తదితరులు తమ భుజాలపై మోసిన దృశ్యం సచిన్ రెండు రెండు దశాబ్దాల కలకు,శ్రమకు,పట్టుదలకు, అంకితభావానికి నిదర్శనం. ఈ జ్ఞాపకాలతో స్వదేశంలో జరిగిన 2023 ఐసిసి వన్డే ప్రపంచకప్ టోర్నమెంట్ లోని అన్ని మ్యాచ్ లు గెలిచిన భారత జట్టు ఫైనల్లో ఆస్ట్రేలియాతో తలపడింది.ఆ రోజు దాదాపు 518మిలియన్ల వీక్షణలు జరిగాయి. టాస్ ఓడి బ్యాటింగ్ కు వచ్చిన మన ఆటగాళ్ల ఆటకు ప్రతి భారతీయుడి గుండెవేగం పెరుగుతూనే వచ్చింది.కేవలం 240 పరుగుల వద్ద మన ఇన్నింగ్స్ ముగిసింది.తర్వాత వచ్చిన ఆసీస్ బ్యాట్స్ మన్ టావిస్ హెడ్(137) బ్యాటింగ్ విధ్వంసానికి 140 కోట్ల ప్రజల కలలు కన్నీళ్లయ్యాయి.పాట్ కమిన్స్ నాయకత్వం లో 2023 వరల్డ్ కప్ విజేతగా ఆస్ట్రేలియా (6వసారి)గెలిచింది.రోహిత్, కోహ్లి తదితర ఆటగాళ్ళ భావోద్వేగాలను కళ్ళారా చూశాం మనం ఆ సమయంలో.అయినా ఓటమి బాధతో మళ్ళీ ఓ స్వప్నం కోసం మన రోజుకోసం వేచివున్నాం. 2024 ట్వంటీ ట్వంటీ వరల్డ్ కప్ సమరం ఆరంభమయ్యింది.మన రోజు రానే వచ్చింది జూన్ 29,2024.ఆ అర్థరాత్రిలో కూడా 140 కోట్లమంది భారతీయుల కళ్ళల్లో విజయ కాంక్షపు వెలుగులు ప్రసరిస్తున్నాయి.ట్వంటీ ట్వంటీ వరల్డ్ కప్ 2024 ఫైనల్ లో భారత్ దక్షిణాఫ్రికా తో తలపడింది.మొదట బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20ఓవర్లలో 176/7 పరుగులు చేసింది.అనంతరం బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా ఆటగాళ్ళ ఆట చివరి ఐదు ఓవర్లు మన దేశాన్ని ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది.ఓటమిని ఒప్పుకోని రోహిత్ సేన చేసిన పోరాటం యావత్ ప్రపంచపు క్రికెట్ అభిమానుల మనస్సు గెలిచింది.సూర్యకుమార్ పట్టిన క్యాచ్,చివరి బాల్ అయిపోగానే మళ్ళీ ఒకప్పటి కన్నీళ్లతో ఆ గ్రౌండ్ లోని మట్టిని ముద్దాడిన రోహిత్ తో కూడిన కోహ్లి విజయ గర్జన మళ్ళీ ఓసారి మనదేశపు త్రివర్ణ పతాకాన్ని ఎవ్వరికీ అందనంత స్థాయిలో నిలబెట్టింది.దక్షిణాఫ్రికాపై 7 పరుగుల తేడాతో గెలిచి 2024 ట్వంటీ ట్వంటీ విశ్వ విజేత గా భారత్ (2వసారి) ఆవిర్భవించింది.అంతే ఆ అర్థరాత్రిలోనే మన దేశపు నడిరోడ్లపై మన యువత మన జాతీయ జెండాల ప్రదర్శనతో మన విజయ గీతాన్ని ప్రపంచానికి ప్రకటించింది.కలాం గారు అన్నట్లు "మన కలలన్నీ నిజమవుతాయి.కానీ దానికి ముందు నువ్వు ఎన్నో సవాళ్ళను స్వీకరించాలి." చంద్రయాన్ -2 లోని చిన్న చిన్న పొరపాట్ల నుంచి పాఠాలు నేర్చుకొని ఇస్రో ఈ సారి చంద్రయాన్ -3 మిషన్ సాయంతో చంద్రుని ఉపరితలంపై ఖచ్చితంగా భారత జెండా నిలపాలనే లక్ష్యంతో మన అందరి హీరో విక్రమ్ సారాభాయ్ స్ఫూర్తితో విక్రమ్ ల్యాండర్ జూలై 14,2023 ప్రయాణం మొదలెట్టింది.ఎన్నోరోజులు,ఎన్నో దశలు దాటుకుంటూ ఆగష్టు 23 వరకు వెళ్లింది.సాయంత్రం 6 గంటలకు మనమంతా నూతన చరిత్ర రాసే సమయం ఆసన్నమైంది.ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ గారి కళ్ళల్లో ఆత్మవిశ్వాసం బలంగా వికసిస్తూనే వుంది.అయినా మనందరి గుండెల్లో తృటిలో చేజారిన ఆనాటి చంద్రయాన్ -2 విజయపు జ్ఞాపకం ఆందోళనను రెట్టింపు చేసింది.అందరూ టివిలముందు ప్రత్యక్ష ప్రసారంలో లీనమయ్యారు.ఈ సారి మన గురి తప్పలేదు.విక్రమ్ ల్యాండర్ ఇస్రోకి సందేశం పంపింది. .ఎక్కడ పోగోట్టుకున్నామో అక్కడే గెలిచాం.అంతర్జాతీయంగా భారత్ సత్తాను చూపాం."హాలీవుడ్ సినిమా నిర్మాణం కంటే తక్కువ ఖర్చుతో భారత్ చంద్రుని ఉపరితలాన్ని చేరిందని" ప్రపంచ మీడియా మన శాస్త్రవేత్తలు, ఇంజనీర్ల కృషిని, స్ఫూర్తిని అభినందించింది.ప్రతి భారతీయుడి గుండె చంద్రున్ని ముద్దాడింది. ఇక్కడ విశేషం ఏమిటంటే చంద్రయాన్ -2, చంద్రయాన్ -3 సందర్భాల్లో ఇస్రో కు, 2023,2024 వరల్డ్ కప్ లో మన క్రికెటర్లకు మన దేశం నుంచి సంపూర్ణ మద్దతునిస్తూ, ప్రోత్సాహం అందిస్తూ,ఓటమిని గెలుపు గా మార్చడంలో క్రియాశీలక పాత్ర పోషించిన వ్యక్తి..నేడు వరుసగా మూడవ సారి మనదేశానికి ప్రధాన మంత్రిగా పనిచేస్తున్న నరేంద్రమోడీ గారు.ఈ ప్రయాణంలో ఆయన పాత్రకు ప్రతి భారతీయుడు గర్వ పడాలి.నిత్యం కుటుంబ, వ్యాపార,చదువు,ఉద్యోగ, ఆర్థిక వంటి ఎన్నో సమస్యలతో సతమవుతు డిప్రెషన్ లో ఆత్మహత్యలు చేసుకోవాలనుకుంటున్న ప్రపంచ యువతరానికి చంద్రయాన్ -2 నుంచి చంద్రయాన్ -3 మరియు 2023 వన్డే క్రికెట్ వరల్డ్ కప్ నుంచి 2024 ట్వంటీ ట్వంటీ వరల్డ్ కప్ సాగిన మన శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు, క్రికెటర్లు తదితరులు సాగించిన ప్రయాణం అనితరసాధ్యం.స్ఫూర్తిదాయకం.విశ్వవిఖ్యాత ఖగోళ భౌతిక శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్ అన్నట్లు..."ఈ విశ్వం ఎంత పెద్దదైనా కావచ్చు.కానీ నీ ప్రయత్నం ముందు చాలా చిన్నదే..!".

# అగ్ని ప్రమాద రహిత భారత దేశంగా నిలవాలి



మనదేశంలో అగ్ని ప్రమాదాలు ఇటీవల కాలంలో తరచుగా జరుగుచున్నవి దీనివలన ప్రజల ప్రాణాలకు మరియు ఆస్తులుకు తీవ్రమైన భరించరాని నష్టం జరుగుతున్నది కర్మాగారాలలో కార్యాలయాలలో ఎక్కడ ఎటువంటి అగ్నిప్రమాదమైన అగ్ని ప్రమాదక భద్రత నిబంధనలోని లోపాలను ఎత్తిచూపుతున్నవి. వివిధ నివేదికల గణాంకాల ప్రకారం అగ్ని ప్రమాదాల కారణంగా రోజుకు సగటున 60 నుండి 70 మరణాలు సంభవిస్తున్నాయి వీటికి కారణం ప్రధానంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్స్ అని విదితమవుతున్నది మరణాల రేటు లక్షల్లోని ఉంటున్నది రోజుకు దాదాపు 40 నుండి 50 అగ్ని ప్రమాదాల వలన ప్రాణాలు కోల్పోతున్నారని తెలుస్తున్నది అనేక రకాల ఒత్తిళ్ల వలన అగ్నిమాపక భద్రతా నియమ నిబంధనలు సరిగా అమలు చేయడం లేదని నిరూపణ అవుతున్నది. నేషనల్ బిల్డింగ్ కోడ్ ఆఫ్ ఇండియా అగ్ని భద్రత కోసం సమగ్ర మార్గదర్శకాలను రూపొందించినది అయితే ఇవి చాలా అరుదుగా ఎక్కడో ఒకచోట ఖచ్చితంగా అమలు చేస్తున్నారు సరైన తరలింపు వ్యవస్థలు మరియు ఫైర్-సేఫ్టీ సర్టిఫికేట్లతో సహా ఎత్తైన భవనాల కోసం %చీదీజ% అగ్ని-భద్రతా చర్యలను తప్పనిసరి చేస్తున్నది కానీ వాస్తవ రూపంలో అనేక భవనాలకు అగ్ని భద్రతకు సంబంధించిన ప్రాథమిక నిబంధనలు అమలు చేయడం లేదు .వివిధ అగ్ని ప్రమాద కఠినమైన నిరోధక చట్టాల నిబంధనలు ఉన్నప్పటికీ సక్రమంగా అమలు చేయకపోవడం వలన పదే పదే విషాద సంఘటనలు జరుగుతున్నవి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ మరియు ఇతర నియంత్రణ సంస్థలు అగ్ని ప్రమాదాల అవశ్యకత గురించి ఎప్పటికప్పుడు హెచ్చరిస్తున్నాయి కానీ అధికారుల అలసత్వం అవినీతి మరియు వనరుల కొరత కారణంగా తరచుగా వీటిని పట్టించుకోవడం లేదు. దేశంలో అగ్నిమాపక సిబ్బంది చాలా తక్కువగా ఉన్నారు ఇతర దేశాలలో అతి తక్కువ జనాభా కలిగి ఉన్న ప్రాంతాలలో ఉన్న అగ్నిమాపక సిబ్బంది కంటే చాలా తక్కువగా ఉన్నారు. అగ్ని ప్రమాదాలను నివారించడానికి భద్రతా నిబంధనలకు తగు సవరణలు చేయాలి మరియు కఠినంగా అమలుపరచాలి అన్ని భవనాలకు ఫైర్ సేఫ్టీ ఆడిట్లు తప్పనిసరి చేయాలి నిష్పాక్షికతను నిర్ధారించడానికి ఈ ఆడిట్లను స్వతంత్ర ఏజెన్సీలు ఏర్పాటు చేయాలి ప్రజలందరికీ అవగాహన కల్పించడానికి మరియు అత్యవసర పరిస్థితులకు సిద్ధం చేయడానికి అగ్ని భద్రతపై క్రమ శిక్షణా కార్యక్రమాలు మరియు వర్క్షాప్లు కూడా నిర్వహించాలి అగ్ని ప్రమాదాలకు అయా యజమానులను మరియు నిర్వాహకులను బాధ్యులను చేయాలి వివిధ సందర్భాలలో వివరించిన సుప్రీంకోర్టు తీర్పులను ఖచ్చితంగా అమలు చేయాలి.అగ్నిమాపక భద్రతా సంక్షోభం తక్షణ మరియు సమగ్ర సంస్కరణలు చేయాలి అగ్ని ప్రమాదాల బాధితులకు సత్వర మరియు న్యాయమైన పరిహారం అందించడానికి చట్టపరమైన ఫ్రేమ్వర్క్ రూపొందించాలి దీర్ఘకాలంగా న్యాయస్థానాలలో పరిహారం కోసం కేసులు నడుస్తున్నందువలన బాధితులకు సరియైన న్యాయం జరగడం లేదు. అగ్ని భద్రతకు చురుకైన మరియు కఠినమైన విధానాన్ని అవలంబించడం ద్వారా దేశంలో విషాద సంఘటనలు పునరావృతం కాకుండా నిరోధించవచ్చు ఫలితంగా ప్రజల జీవితాలను ఆస్తులను పరిరక్షించి అగ్ని ప్రమాద రహిత దేశముగా నిలవడానికి ప్రజలందరు రాజీలేని విధముగా సహకరించాలి

దండంరాజు రాంచందర్ రావు
9849592958

## కారుణ్య నియామకాల కోసం విజ్ఞప్తి

ఆదర్శ పాఠశాలలలోని రెగ్యులర్ సర్వీస్ నిర్వహిస్తూ మరణించిన టీచింగ్ సిబ్బందికి కారుణ్య నియామకాలు అమలు కోసం ఒక విధానాన్ని పాఠశాల ఆంధ్ర ప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ అడాప్ట్ చేసుకొని , అర్హత గల కుటుంబాల్లో ఒకరికి కారుణ్య నియామకం ఇచ్చి ఆ కుటుంబాలను ఆదుకోవాలి అని ఆ కుటుంబ సభ్యులు ఎదురుచూస్తున్నారు. సర్వీస్ రూల్స్ కోసం ఒక కమిటీని వేసి న్యాయం చేయాలని విజ్ఞప్తి. ఆంధ్ర ప్రదేశ్ లో జిల్లాల పునర్విభజన తర్వాత 164 మండలాల్లో ప్రస్తుతం ఆదర్శ పాఠశాలలు రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో, పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్నాయి. ఉద్యోగం లో ఉండి మరణించిన రెగ్యులర్ ఉపాధ్యాయుల సంఖ్య 20 లోపు ఉంది. ఈ కుటుంబాల కోసం ఒక ఉద్యోగాన్ని మానవతా దృక్పథంతో సృష్టించి విద్యా శాఖలో లేదా జిల్లా యూనిట్ పరిధిగా చూపి కారుణ్య నియామకాలు కల్పించాలి అని ప్రభుత్వం కు అనేకమార్లు చేసిన విజ్ఞప్తిని పరిశీలించి ఆ కుటుంబాల్లో వెలుగు నింపాలని, ఆ కుటుంబాలకు ప్రభుత్వం తోడుగా ఉండాలని ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాము.

బి. సురేష్ ,8790897345

## విభజన సమస్యలు పరిష్కరించాలి

ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి పదేళ్లు పూర్తయ్యాయి. కానీ.. కొన్ని విభజన సమస్యలు మాత్రం ఇంకా అలాగే ఉన్నాయి. మొన్నటి వరకు తెలుగు రాష్ట్రాలు రెండింటికీ హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉండేది. కానీ.. భాగ్యనగరం ఇప్పటి నుంచి పూర్తిగా తెలంగాణకు మాత్రమే రాజధాని . రెండు తెలుగు రాష్ట్రాల ఉమ్మడి ఆస్తులకు సంబంధించి సుప్రీంకోర్టు, హైకోర్టులో కేసులు నడుస్తూనే ఉన్నాయి. వేల కోట్ల ఆస్తులు ఉన్న సంస్థల విషయంలో తెలుగు రాష్ట్రాల మధ్య ఇంకా వివాదం కొనసాగుతూనే ఉంది. ముఖ్యంగా 9,10 షెడ్యూళ్లలో ఉన్న సంస్థల విషయంలో విభజన సమస్యలు ఓ పట్టాన కొలిక్కి రావడం లేదు. రెండు రాష్ట్రాల్లో జనాభా ప్రాతిపదకన ఆస్తులు, అప్పులు పంపిణీ చేసుకోవాల్సి ఉందని రాష్ట్ర పునర్విభజన చట్టంలో ఉండగా విభజన తర్వాత ఏ రాష్ట్రంలో ఉన్న ఆస్తులు అక్కడికే చెందాలని అప్పుడు తెలంగాణ ప్రభుత్వం కొత్త అంశాన్ని తెరపైకి తేవడం ద్వారా సమస్య మరింత జఠిలమైంది.రెండు తెలుగు రాష్ట్రాల్లో కొత్త ప్రభుత్వాలు కొలువుదీరిన దృష్ట్యా ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు భేటీ కావాలనుకోవడం ద్వారా విభజన సమస్యల పరిష్కారానికి అవకాశం లభించింది.

అప్పన్న గొనప, విశాఖపట్నం ,9440733620

# బిజినెస్



## ఇంట్రాడే నష్టాల నుంచి గట్టెక్కి.. ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు

### సెన్సెక్స్ 27, నిఫ్టీ 8 పాయింట్లు చొప్పున నష్టం

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. గరిష్ఠాల వద్ద మరోసారి మదుపర్ల లాభాల స్వీకరణకు దిగడంతో నష్టాల్లోకి జారుకున్నాయి. ఓ దశలో 600 పాయింట్ల మేర నష్టాల్లోకి వెళ్లిన సెన్సెక్స్.. ఆఖర్లో మళ్లీ కోలుకుంది. చివరికి ఫ్లాట్‌గా ముగిసింది. మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, ఎల్అండ్‌టీ షేర్లు సూచీలపై ఒత్తిడి పెంచగా.. ఐటీసీ, ఓఎన్‌జీసీ, టాటా మోటార్స్ షేర్లు అండగా నిలిచాయి. సెన్సెక్స్ ఉదయం 80,170 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 79,924.77) లాభాల్లో ప్రారంభమైంది.

ఆరంభంలో కాసేపు లాభాల్లో కొనసాగిన సూచీ.. తర్వాత నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 79,464.38 పాయింట్ల వద్ద కనిష్ఠానికి చేరింది. ఆఖర్లో మళ్లీ కోలుకుని 27 పాయింట్ల నష్టంతో 79,897.34 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 8.50 పాయింట్ల నష్టంతో 24,316 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.56 గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఐటీసీ, టాటా మోటార్స్, ఏషియన్ పెయింట్స్, ఎస్‌బీఐ, టైటాన్ షేర్లు లాభాల్లో ముగిశాయి. బజాజ్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎన్టీపీసీ, నెస్లే ఇండియా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 85.50 డాలర్లు, బంగారం ఔన్సు 2388 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి.

## 24వ టిఐఐ పొగాకు రైతుల అవార్డులు




దేవరాపల్లి : సమకాలీన వ్యవసాయ పద్ధతుల ప్రయోజనాలను ప్రదర్శించడం ద్వారా మెరుగైన ఉత్పాదకత సాధించిన ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలకు చెందిన ప్రగతిశీల రైతులను సత్కరించేందుకు పొగాకు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (టిఐఐ ) ఈరోజు పొగాకు రైతుల అవార్డుల 24వ ఎడిషన్‌ను నిర్వహించింది. ఈ అవార్డుల ప్రదానోత్సవంలో గౌరవనీయులైన పార్లమెంట్ సభ్యులు శ్రీమతి. డి. పురందేశ్వరి , శ్రీ పుట్ట మహేష్ కుమార్; గౌరవనీయులైన శాసన సభ సభ్యులు శ్రీ మద్దిపాటి వెంకట రాజు ; చైర్మన్, పొగాకు బోర్డు, శ్రీ యశ్వంత్ కుమార్; వైస్ చైర్మన్, పొగాకు బోర్డు, శ్రీ జి. వాసుబాబు; డైరెక్టర్ సిటీఆర్ఐ , డాక్టర్ ఎం. శేషు మాధవ్; పొగాకు బోర్డు కార్యదర్శి శ్రీ డి.వేణుగోపాల్ మరియు బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీ బొమ్ముల దత్తు పాల్గొన్నారు. ఈ వేడుకలో 13 మంది పొగాకు రైతులకు నాలుగు వేర్వేరు విభాగాల్లో – జీవితకాల సాఫల్య పురస్కారాలు (2), ఉత్తమ రైతు అవార్డులు (5) సస్టైనబిలిటీ అవార్డులు (2) మరియు గుర్తింపు అవార్డులు (4) – గా సన్మానాలు జరిగాయి. టిఐఐ సుస్థిర వ్యవసాయ పద్ధతులు మరియు పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రయోజనాలను ప్రదర్శించడానికి 2023లో కర్ణాటక ఎడిషన్ అవార్డులలో సస్టైనబిలిటీ అవార్డులను ప్రవేశపెట్టింది. ఇంకా, ముగ్గురు వ్యవసాయ శాస్త్రవేత్తలు మొదటి టిఐఐ పొగాకు శాస్త్రవేత్త అవార్డులతో సత్కరించబడ్డారు. అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో టిఐఐ డైరెక్టర్ శరద్ తండన్ మాట్లాడుతూ, ఆధునిక మరియు ప్రగతిశీల వ్యవసాయాన్ని అవలంబించడంలో సిగరెట్ లీఫ్ పొగాకు వ్యవసాయ సమాజాన్ని గౌరవించే మరియు ప్రోత్సహించే ఉద్దేశ్యంతో 1999లో పొగాకు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా ఈ అవార్డులను ఏర్పాటు చేసింది. దిగుబడిని మెరుగుపరచడానికి, మెరుగైన రకాలను ఉత్పత్తి చేయడానికి మరియు ప్రపంచ మార్కెట్‌లో భారతీయ పొగాకులకు పోటీపడేలా చేయడానికి సహాయపడే పద్ధతులు అనుసరించే వారికి ఈ అవార్డులు అందించారు అని అన్నారు.

### తలసేమియా నివారణకు

## తలసెమిక్స్ ఇండియా సమావేశం



న్యూ ఢిల్లీ... దేశంలో తలసేమియా నివారణ మరియు చికిత్సకు సంబంధించిన కీలక సమస్యలను పరిష్కరించేందుకు శ్రీమతి శోభా తులి నేతృత్వంలోని తలస్సెమిక్స్ ఇండియా, ఇటీవల న్యూఢిల్లీలోని నిర్మాణ్ భవన్ వద్ద ఉన్న సెక్రటరీ ఆఫీస్ లో ఒక ముఖ్యమైన సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశం లో ఆరోగ్య కార్యదర్శి, అపూర్వ చంద్ర , ఆరోగ్య శాఖ సంయుక్త కార్యదర్శి, శ్రీ దీపక్ చోప్రా , తలసెమిక్స్ ఇండియా ప్రెసిడెంట్, శ్రీమతి శోభా తులి సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ సమావేశంలో సురక్షిత రక్తం లభ్యత , తలసేమియా నివారణ, నేషనల్ పేషెంట్ రిజిస్ట్రీ , కేంద్ర ప్రభుత్వం ఆమోదించినప్పటికీ, అనేక రాష్ట్రాల్లో వికలాంగుల కార్డులు అందుబాటులో లేని సమస్యను పరిష్కరించడం , తలసేమియా వ్యాధిగ్రస్తులందరికీ ఆయుష్మాన్ భారత్ పథకం కింద మందులు మరియు రక్తమార్పిడి చేయడం వంటి అంశాలను చర్చించారు.

హైదరాబాద్‌లోని టిఎస్ సి ఎస్ ప్రెసిడెంట్ చంద్రకాంత్ అగర్వాల్ ఈ కీలకమైన నివారణ చర్య గురించి చర్చించడానికి అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, తలసేమియా జననాలను అరికట్టడంలో ఈ చర్య యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. తెలంగాణలోని మహబూబ్‌నగర్ జిల్లాలో 2022 నుండి దాదాపు తలసేమియా రహితంగా ఉన్న విషయాన్ని ఆయన వెల్లడించారు .

## ఇండెక్స్ ఫండ్‌ను ఆవిష్కరించిన టాటా అసెట్

TATA ASSET MANAGEMENT LIMITED

ముంబై: మ్యుచువల్ ఫండ్ పరిశ్రమలో అగ్రగామి అయిన టాటా అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ తాజాగా దేశీయంగా తొలి టూరిజం ఇండెక్స్ ఫండ్‌ను ఆవిష్కరించింది. నిఫ్టీ 500లోని కంపెనీలు ఇందులో భాగంగా ఉంటాయి. నిఫ్టీ ఇండియా టూరిజం ఇండెక్స్ ( టోటల్ రిటర్న్స్ ఇండెక్స్)కు టాటా నిఫ్టీ ఇండియా టూరిజం ఇండెక్స్ ఫండ్ అనుగుణంగా ఉంటుంది. దేశీయంగా ట్రావెల్, టూరిజం, హాస్పిటాలిటీ రంగాల్లో వేగంగా ఎదుగుతున్న కంపెనీల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఇన్వెస్టర్లకు అవకాశాలు కల్పించేలా ఈ ఓపెన్–ఎండెడ్ ఇండెక్స్ ఫండ్ తీర్చిదిద్దబడింది. ఈ సూచీలోని కంపెనీలు తమ తమ విభాగాల్లో అగ్రగాములుగా ఉన్నాయి. అలాగే, పెరుగుతున్న డిస్పోజబుల్ ఆదాయ స్థాయిలు, మారుతున్న భారతీయ వినియోగదారుల అభిరుచులు, స్థిరంగా పెరుగుతున్న విచక్షణాయుత వ్యయాలు వంటి అంశాలతో ప్రయోజనం పొందుతున్నవిగా ఉన్నాయి. డిస్పోజబుల్ ఆదాయాలు పెరగడం, అలాగే హైవే కనెక్టివిటీ మెరుగుపడటం, రైల్వేలో సౌకర్యాలు మరియు వేగం మెరుగుపడటం, కొత్తగా అనేక విమానాశ్రయాలు రావడం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధిపరమైన అంశాలు ప్రయాణాలను సులభతరంగా, వేగవంతంగా, సురక్షితంగా మారుస్తున్నాయి. దేశీయంగా ఏవియేషన్, హోటల్స్, రెస్టారెంట్లు, ట్రావెల్ విభాగాలు గణనీయంగా వృద్ధి చెందుతుండటాన్ని మనం చూస్తున్నాం. ఇవన్నీ కూడా టూరిజం విభాగానికి ప్రయోజనకరమైనవే. తీర్థయాత్రలు కావచ్చు లేదా వ్యాపారం, వైద్యంపరమైన ప్రయాణాలు కావచ్చు, విహార యాత్రలు కావచ్చు అన్ని రకాల అవసరాలకు సంబంధించి ప్రయాణాలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో టూరిజంను ఒక ప్రత్యేక విభాగంగా చూడటంతో పాటు అందులో ఎలా ఇన్వెస్ట్ చేయొచ్చు, ఆ రంగం వృద్ధి చెందడం ద్వారా వచ్చే ప్రయోజనాలను ఎలా పొందవచ్చనేది ఆసక్తికరమైన అంశంగా మారింది అని ఇండెక్స్ ఫండ్ ఆవిష్కరణ సందర్భంగా టాటా అసెట్ మేనేజ్‌మెంట్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ ఆనంద్ వరదరాజన్ తెలిపారు.

## లావా నుంచి సరికొత్త బ్లేజ్ ఎక్స్ విడుదల



దేశీయ స్మార్ట్‌ఫోన్ మరియు వేరబుల్ బ్రాండ్ అయిన లావా ఇంటర్నేషనల్ లి. తన తాజా ఆఫరింగ్ నూతన లావా బ్లేజ్ ఎక్స్ ప్రారంభముతో తన బ్లేజ్ సీరీస్ యొక్క విస్తరణను ప్రకటించింది. భరించగలిగిన స్మార్ట్‌ఫోన్ విభాగములో కొత్త ప్రమాణాలను ఏర్పరుస్తూ, బ్లేజ్ ఎక్స్ విభాగములో మొట్టమొదటి కర్వ్ ఎమోలెడ్ డిస్ప్లేతో వస్తుంది. ఈ కొత్త బ్లేజ్ ఎక్స్ రెండు అద్భుతమైన రంగు వేరియంట్స్ లో వస్తుంది స్టార్ లైట్ పర్పుల్ మరియు టైటానియం గ్రే. ఇది లావా ఈ–స్టోర్ లో మరియు అమెజాన్ పై జులై 20 నుండి ప్రారంభమై అందుబాటులో ఉంటుంది. లావా ఇంటర్నేషనల్ లి డక్ట్ హెడ్, సుమీత్ సింగ్, ప్రా మాట్లాడుతూ లావా బ్లేజ్ విజయవంతమైన మా సీరీస్ లలో ఒకటి, ఇది నాణ్యమైన మరియు శక్తివంతమైన స్మార్ట్‌ఫోన్ తో పరిశ్రమ ఖాళీని పూరించడానికి సంభావితమైనది. ఈ జాబితాలో కొత్తగా చేరిన ఈ కొత్త బ్లేజ్ ఎక్స్ ఎపీసెంటర్ వద్ద మూడు కీలక పరామితులతో రూపొందించబడింది విభాగము మొదటి కర్వ్డ్ అమ్మోడ్ డిస్ప్లే, పనితీరు మరియు అందం. ఫ్యాన్స్ కు మా కొత్త బ్లేజ్ ఎక్స్ నచ్చుతుందని మరియు అది అందిస్తుందని తయారుచేయబడిన అనుభవాలను ఆనందిస్తారని నేను ఆశిస్తున్నానని అన్నారు.

### 17వ ఇండియా కోచర్ వీక్ 2024 కోసం

## ఫల్గుణి షేన్ పీకాక్‌కి హ్యుందాయ్ మోటార్ సహకారం



గురుగ్రామ్ : ఆటోమోటివ్ ఇన్నోవేషన్ మరియు బెస్పోక్ ఫ్యాషన్ల కలయికలో, హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ , ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్లు ఫల్గుణి షేన్ పీకాక్‌తో కలిసి ప్రత్యేకంగా చుట్టబడిన హ్యుందాయ్ ఐయోనిక్ 5ని నేడు ప్రదర్శించింది. ఈ ప్రత్యేకంగా చుట్టబడిన హ్యుందాయ్ ఐయోనిక్ 5 భారతదేశం యొక్క మార్క్యూ ఫ్యాషన్ ఈవెంట్– ఇండియా కోచర్ వీక్ 2024 17వ ఎడిషన్ ముగింపులో దాని రన్వేను ప్రారంభించనుంది. ఫల్గుణి షేన్ పీకాక్‌తో ప్రత్యేకమైన సహకారం సాంకేతికతను ప్రత్యేకమైన డిజైన్ సౌందర్యంతో మిళితం చేయడం ద్వారా ప్రేక్షకులను ఆకట్టుకునేలా చేస్తుంది. ఫ్యాషన్ డిజైన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తో తన సహకారాన్ని వరుసగా రెండవ సంవత్సరం కొనసాగిస్తూ, హ్యుందాయ్ ఇండియా కోచర్ వీక్ 2024లో మరోసారి భాగస్వామి అయినందుకు గర్వంగా ఉంది. ఐసిడబ్ల్యూ 17వ ఎడిషన్ స్టార్–స్టడెడ్లో అత్యుత్తమ నైపుణ్యం యొక్క పరాకాష్టను హైలైట్ చేస్తుంది. రన్వే, భారతదేశం యొక్క కోటురియర్స్ యొక్క అవాంట్–గార్డ్ క్రియేషన్లను జరుపుకుంటుంది. హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ఓ సిఓ . తరుణ్ గార్గ్ మాట్లాడుతూ, "ఎఫ్డిఐసితో మా అనుబంధాన్ని రెండవ సంవత్సరం కొనసాగిస్తున్నందుకు మేము సంతోషిస్తున్నాము. మా మాతృసంస్థ హ్యుందాయ్ మోటార్ కంపెనీ 'ప్రోగ్రెస్ ఫర్ హ్యుమానిటీ' విజన్తో సమలేఖనం చేయబడి, భారతదేశంలోని మా కస్టమర్లకు వినూత్న అనుభవాలను సృష్టించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. ఐసిడబ్ల్యూ 2024 యొక్క 17వ ఎడిషన్ కోసం, మేము ప్రసిద్ధ డిజైనర్లు ఫల్గుణి షేన్ పీకాక్‌తో భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాము, వీరు 20 సంవత్సరాల పాటు టైమ్లెస్ డిజైన్లను రూపొందించిన అనుభవంతో వచ్చారు. వారితో మా సహకారం చేతివృత్తుల వారికి మరియు భారతదేశం యొక్క విభిన్న సాంస్కృతిక వారసత్వానికి మద్దతు ఇవ్వాలనే మా నిబద్ధతకు నిదర్శనం. ఐసిడబ్ల్యూ 2024 కోసం ప్రత్యేకంగా చుట్టబడిన ఐయోనిక్ 5ని ఆవిష్కరించడానికి మేము సంతోషిస్తున్నాము మరియు విజయవంతమైన ప్రదర్శన కోసం ఎదురుచూస్తున్నాము. ఎఫ్డిసిఐ చైర్మన్ శ్రీ సునీల్ సేథీ మాట్లాడుతూ, "ఇండియా కోచర్ వీక్లో మరో సంవత్సరం పాటు హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్తో భాగస్వామ్యం కావడం పట్ల ఎఫ్డిసిఐ ఆనందంగా ఉంది. మా సహకారం సృజనాత్మకత మరియు ఆవిష్కరణల యొక్క థ్రిల్లింగ్ ప్రయాణం. ఫల్గుణి షేన్ పీకాక్ మా ఫైనల్ డిజైనర్గా ఈ సంవత్సరం ఈవెంట్ మరింత గ్రాండ్గా ఉంటుంది. తాజ్ ప్యాలెస్లో జరిగే హ్యుందాయ్ ఇండియా కోచర్ వీక్ 2024 అద్భుతమైన కార్యక్రమం కానుందన్నారు.

## సీనియర్ అన్సెక్యూర్డ్ లాంగ్ టర్మ్ బాండ్ జారీ చేసిన ఎస్‌బిఐ




ముంబై : దేశంలో అతిపెద్ద రుణదాత స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ. దాని ఆరవ ఇన్ఫ్రాస్ట్రక్చర్ బాండ్ జారీ ద్వారా 7.36% కూపన్ రేటుతో నేడు 10,000 కోట్లు. ఈ ఇష్యూ పెట్టుబడిదారుల నుండి రూ. కంటే ఎక్కువ వేలంపాటలతో అధిక స్పందనను పొందింది. 18,145 కోట్లు మరియు బేస్ ఇష్యూ పరిమాణం రూ.కి వ్యతిరేకంగా సుమారు 3.6 రెట్లు ఓవర్సబ్స్క్రైబ్ చేయబడింది. 5,000 కోట్లు. బిడ్ల వైవిధ్యతతో విస్తృత భాగస్వామ్యాన్ని సూచించే మొత్తం బిడ్ల సంఖ్య 120. పెట్టుబడిదారులు ప్రావిడెంట్ ఫండ్స్, పెన్షన్ ఫండ్స్, ఇన్సూరెన్స్ కంపెనీలు, మ్యూచువల్ ఫండ్స్, కార్పొరేట్లు మొదలైనవాటిలో ఉన్నారు. బాండ్ల ద్వారా వచ్చే ఆదాయం మౌలిక సదుపాయాలు మరియు సరసమైన గృహాల విభాగానికి నిధుల కోసం దీర్ఘకాలిక వనరులను పెంచడానికి ఉపయోగించబడుతుంది. ప్రతిస్పందన ఆధారంగా, బ్యాంక్ రూ. 7.36% కూపన్ రేటుతో 10,000 కోట్లు వార్షికంగా 15 సంవత్సరాల కాలవ్యవధికి చెల్లించాలి. పరికరం స్థిరమైన దృక్పథంతో ఏఏఏ రేట్ చేయబడింది. ప్రస్తుత జారీతో, బ్యాంక్ జారీ చేసిన మొత్తం బకాయి దీర్ఘకాల బాండ్లు రూ. 59,718 కోట్లు. ఎస్బిఐ ఛైర్మన్ దినేష్ ఖరా మాట్లాడుతూ, ఈ జారీ దీర్ఘకాలిక బాండ్ వక్రరేఖను అభివృద్ధి చేయడంలో సహాయపడుతుందని మరియు ఇతర బ్యాంకులు దీర్ఘ కాల వ్యవధి బాండ్లను జారీ చేయడానికి ప్రోత్సహిస్తుందన్నారు.

## 'జనరేషన్ గ్రీన్' క్యాంపెయిన్‌కు ఏఐసిటిఈ- ఓప్పో ఇండియా సహకారం



ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్మరియు ఓప్పో ఇండియా తమ 'జనరేషన్ గ్రీన్' క్యాంపెయిన్ను ప్రకటించాయి. ఇది 100–రోజుల కార్యక్రమం–1ఎం1బిఆ (వన్ మిలియన్ ఫర్ వన్ బిలియన్) ద్వారా నిర్వహిస్తుండగా, భారతదేశంలోని కళాశాలల్లో 5,000 ఇంటర్న్షిప్ అవకాశాల ద్వారా యువతలో గ్రీన్ నైపుణ్యాలను ప్రోత్సహిస్తుం ది. "గ్రీన్ ఇంటర్న్షిప్ ప్రోగ్రామ్ కోసం ఓప్పో ఇండియా తో ఏఐసిటిఈ ఒప్పందాన్ని కుదుర్చుకోవడం పట్ల గర్వంగా ఉంది" అని ఏఐసిటిఈ ఛైర్మన్ డాక్టర్ టీజీ సీతారాం హర్షాన్ని వ్యక్తం చేశారు. "విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు, పర్యావరణ సవాళ్లను అధిగమించేందుకు మరియు పర్యావరణ అనుకూల ప్రపంచాన్ని నిర్మించడంలో దోహదపడే సుస్థిరత ప్రయత్నాలకు దోహదం చేయడానికి ఇది ఒక అద్భుతమైన అవకాశం. ముఖ్యంగా, ఏఐసిటిఈద్వారా ఇంటర్న్షిప్లను అందిస్తున్న మొదటి ఎలక్ట్రానిక్స్ తయారీ కంపెనీ ఓప్పో. ఈ క్యాంపెయిన్ ఏఐసిటిఈ, విద్యా మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం 1 కోటి ఇంటర్న్షిప్ మిషన్లో భాగం మరియు యుఎన్ (%ఖచీ%) సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు దోహదం చేస్తుంది.టెక్నికల్ మరియు నాన్–టెక్నికల్ విభాగాలలోని అన్ని స్ట్రీమ్లకు చెందిన విద్యార్థులు ఈ ఇంటర్న్షిప్ ప్రోగ్రామ్లో పాల్గొనవచ్చు. ప్రాజెక్ట్ మేనేజ్మెంట్, సుస్థిరత పద్ధతులు, సమర్థవంతమైన కమ్యూనికేషన్, సహకారం, పరిశోధన మరియు డేటా విశ్లేషణలో వారి నైపుణ్యాలను పెంపొందించే వివిధ రకాల కార్యకలాపాలను ఇంటర్న్లు నిర్వహిస్తారు. ఇది వారి మొత్తం ఉపాధిని మెరుగుపరుస్తుంది. విద్యార్థులు గ్రీన్ ప్లెడ్జ్ చేసి అవగాహన సదస్సులు, ఈ–సర్వేలు, హరిత దినోత్సవ వేడుకల్లో పాల్గొంటారు.

## హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో నేషనల్ హెల్త్ క్లెయిమ్స్ ఎక్స్ఛేంజ్ ప్లాట్‌ఫారమ్

HDFC ERGO

దేశంలోని ప్రముఖ ప్రైవేట్ రంగ సాధారణ బీమా సంస్థ హెచ్డీఎఫ్సీ ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ, నేషనల్ హెల్త్ క్లెయిమ్స్ ఎక్స్ఛేంజ్ ప్లాట్ఫారమ్ ద్వారా తన మొట్టమొదటి హెల్త్ క్లెయిమ్ను విజయవంతంగా ప్రాసెస్ చేసింది. ఈ సంచలనాత్మక సాధన గణనీయమైన పురోగతిని సూచిస్తుండగా, ఇది ఆరోగ్య క్లెయిమ్ల ప్రాసెసింగ్ను క్రమబద్ధీకరించేందుకు, పరిపాలనా సామర్థ్యాలను మెరుగుపరచడానికి మరియు సాంకేతికతతో నడిచే వ్యవస్థను రూపొందించడం ద్వారా వినియోగదారుని అనుభవాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు, ఆరోగ్య బీమా మొత్తం ప్రక్రియ మరింత సరళంగా, పారదర్శకంగా జరుగుతుందని నిర్ధారించేందుకు జనరల్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ వివిధ వాటాదారులను ఏకతాటిపైకి తీసుకువచ్చేందుకు శ్రమిస్తోంది.నేషనల్ హెల్త్ అథారిటీ అభివృద్ధి చేసిన నేషనల్ హెల్త్ క్లెయిమ్స్ ఎక్స్ఛేంజ్ప్లాట్ఫారమ్ అనేది ఆరోగ్య బీమా క్లెయిమ్ల డేటా సురక్షితమైన మరియు సమర్థవంతమైన మార్పిడిని అందించే సింగిల్ విండో ఇంటర్ఫేస్. క్లెయిమ్ల ప్రాసెసింగ్లో సమర్థత, పారదర్శకత కోసం కొత్త ప్రమాణాన్ని ఏర్పాటు చేయడం ద్వారా భారతదేశ ఆరోగ్య బీమా విభాగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చేందుకు వేదికను అందిస్తోంది.

హెచ్డీఎఫ్సీ ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్ డైరెక్టర్ మరియు చీఫ్ బిజినెస్ ఆఫీసర్ పార్థనీల్ ఘోష్ మాట్లాడుతూ, "2047 నాటికి అందరికీ బీమా" అనే ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా ( దృష్టి కోణానికి అనుగుణంగా, దేశవ్యాప్తంగా బీమా వ్యాప్తికి, బీమాను అందుబాటులోకి తీసుకురావడానికి, అందుబాటు ధరలో ఉండేలా చేసేందుకు మేము వినూత్న పరిష్కారాలను అందించడానికి, దాన్ని మరింత మెరుగుపరచడానికి కట్టుబడి పని చేస్తూనే ఉన్నాము. ప్రభుత్వ ఫ్లాగ్షిప్ 'ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్'కు అనుగుణంగా, నేషనల్ హెల్త్ క్లెయిమ్స్ ఎక్స్ఛేంజ్ ప్లాట్ఫారమ్ ద్వారా మా మొదటి హెల్త్ క్లెయిమ్ను విజయవంతంగా ప్రాసెస్ చేయడం మాకు గర్వకారణం. ఇది అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం, ఆరోగ్య బీమాలో మెరుగైన పారదర్శకత మరియు క్లెయిమ్ల సామర్థ్యాన్ని తీసుకురావాలనే మా నిబద్ధతను మరింత నొక్కి చెబుతుంది. 'ఆరోగ్యకరమైన భారతదేశాన్ని నిర్మించడంలో కీలకమైన వాటాదారుగా, నేషనల్ హెల్త్ క్లెయిమ్స్ ఎక్స్ఛేంజ్ ప్లాట్ఫారమ్ ఆరోగ్య క్లెయిమ్ల ఇంటర్ఆపరేబిలిటీని నిర్ధారించడం, బీమాను ప్రజాస్వామ్యీకరించడం మరియు పరిశ్రమలో పారదర్శకతను పెంపొందించడం ద్వారా ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని మేము విశ్వసిస్తున్నాము' అని వివరించారు.

## మెడ్‌ట్రానిక్ ఇంజినీరింగ్ & ఇన్నోవేషన్ సెంటర్‌ను ఆరంభించిని తెలంగాణ మంత్రి -డి. శ్రీధర్ బాబు




హైదరాబాద్ –మెడికల్ టెక్నాలజీలో గ్లోబల్ లీడర్ అయిన 'మెడ్ట్రానిక్'ను ఈరోజు హైదరాబాద్లోని మెడ్ట్రానిక్ ఇంజినీరింగ్ %ం% ఇన్నోవేషన్ సెంటర్లో తన కొత్త గ్లోబల్ ఐటీ సెంటర్ను తెలంగాణ ప్రభుత్వ ఐటీ, పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖల మంత్రి డి శ్రీధర్ బాబు మరియుయుఎస్ కాన్సుల్ జనరల్ శ్రీమతి జెన్నిఫర్ లార్సన్,, శ్రీమతి. రష్మీ కుమార్, ఎస్విపి మరియు సిఐఒ గ్లోబల్, మెడ్ట్రానిక్, మరియు ఎంఇసి వైస్ ప్రెసిడెంట్ %ం% సైట్ లీడర్ శ్రీ దివ్య ప్రకాష్ జోషితో సహా మెడ్ట్రానిక్ నుండి సీనియర్ నాయకులు ఇందులో పాల్గొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖల మంత్రి డి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,హైదరాబాద్ నుండి మెడ్ట్రానిక్ ఎంత త్వరగా విస్తరిస్తున్నదో చూసి నేను థ్రిల్ అయ్యాను. ఈ సంవత్సరం ఫిబ్రవరిలో, ఎంఈఐసి విస్తరించిన పరిశోధన మరియు అభివృద్ధి కేంద్రాన్ని ప్రారంభించిన ఘనత నాకు లభించింది. ఈవెంట్ సందర్భంగా, నేను మరిన్ని అవకాశాల గురించి మాట్లాడాను. మేము సుమారు ఐదు నెలల్లో మెడ్ట్రానిక్ కోసం కొత్త గ్లోబల్ ఐటి సెంటర్ను ప్రారంభించేందుకు ఇక్కడకు వచ్చాము. మెడ్ట్రానిక్ వంటి ప్రఖ్యాత సంస్థలు తెలంగాణలో తమ ప్రస్తుత పెట్టుబడులను రెట్టింపు చేయడానికి ఎంచుకోవడం ఇక్కడ పెంపొందించబడుతున్న శక్తివంతమైన ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థను నొక్కి చెబుతుంది. ప్రభుత్వ ప్రగతిశీల విధానాలకు ఇది నిదర్శనం. మెడికల్ టెక్నాలజీ పరిశ్రమ అభివృద్ధి చెందడానికి మేము ఇప్పటికీ అంకితభావంతో ఉన్నాము మరియు ప్రభుత్వం అవసరమైన అన్ని సహాయాన్ని అందించడం కొనసాగిస్తుంది." అన్నారు.

## క్లియర్‌ట్రిప్ ఫర్ వర్క్ బిజినెస్ ట్రావెలర్స్

cleartrip A Flipkart Company

బెంగళూరు – ఫ్లిప్‌కార్ట్ కంపెనీ అయిన క్లియర్‌ట్రిప్ తమ తాజా ఆఫర్ అయిన క్లియర్‌ట్రిప్ ఫర్ వర్క్ (సిఎఫ్‌డబ్ల్యు)ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వెల్లడించింది. బిజినెస్ ట్రావెలర్స్ , పట్టణ పారిశ్రామికవేత్తలు మరియు స్టార్టప్ వ్యవస్థాపకుల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన ఈ పరిష్కారం, ప్రత్యేకమైన కార్పొరేట్ విమాన ఛార్జీలు మరియు అదనపు ప్రయోజనాలను అందిస్తుంది. కాంప్లిమెంటరీ ఇన్–ఫ్లైట్ భోజనం, తక్కువ/జిరో రద్దు రుసుము మరియు ఉచిత సీటు ఎంపిక చేసుకునే అవకాశం, ప్రతి లావాదేవీపై ఫ్లిప్‌కార్ట్, క్లియర్‌ట్రిప్ మరియు మింత్రా వినియోగదారులకు మాత్రమే అందుబాటులో ఉండే ప్రత్యేక రివార్డ్ ప్రయోజనం అయిన సూపర్ కాయిన్‌లను సంపాదించవచ్చు మరియు మీ సిఎఫ్‌డబ్ల్యు బుకింగ్‌ను మరింత ప్రయోజనకరంగా చేయడానికి వాటిని ఉపయోగించుకోవచ్చు.

ఈ సందర్భంగా చీఫ్ బిజినెస్ అండ్ గ్రోత్ ఆఫీసర్ అనూజ్ రాఠీ మాట్లాడుతూ, భారతదేశంలోని 30 మిలియన్ల+ సూక్ష్మ పారిశ్రామికవేత్తలలో, చాలా మంది తరచుగా ప్రయాణాలు చేస్తుంటారు. వీరికి సీటు రద్దు చేయడం, సీటు ఎంపిక మరియు సరసమైన ధరలకు భోజనంతో సహా సౌకర్యవంతమైన ప్రయాణ ప్రయోజనాలు అవసరం. సిఎఫ్‌డబ్ల్యు తో, ప్రత్యేక విమానయాన ఛార్జీలతో పాటు అన్ని సౌలభ్యాలను క్లియర్‌ట్రిప్ తీసుకువచ్చింది, మేము సిఎఫ్‌డబ్ల్యు లో పెట్టుబడి పెట్టడం కొనసాగిస్తాము మరియు మా కస్టమర్‌లకు వినూత్నమైన మరియు విలువ–ఆధారిత ఆఫర్‌లను పరిచయం చేయడానికి కట్టుబడి ఉన్నాము.. అని అన్నారు. తుంది.

### జెడ్ ఫోల్డ్ 6

## జెడ్ ఫ్లిప్6లలో శాంసంగ్ గెలాక్సీ ఏఐ




శాంసంగ్ ఈరోజు ప్యారిస్‌లో జరిగిన గెలాక్సీ అన్‌ప్యాక్డ్ కార్యక్రమంలో గెలాక్సీ బడ్స్3 మరియు గెలాక్సీ బడ్స్3 ప్రోతో పాటు తమ సరికొత్త గెలాక్సీ జెడ్ ఫోల్డ్6 మరియు గెలాక్సీ జెడ్ ఫ్లిప్6ని విడుదల చేస్తున్నట్లు వెల్లడించింది. కొత్త గెలాక్సీ జెడ్ సిరీస్ పరిచయంతో, శాంసంగ్ తమ అత్యంత వైవిధ్యమైన మరియు అనువైన ఫారమ్ ఫ్యాక్టర్‌ని ఉపయోగించడం ద్వారా వినూత్నమైన మొబైల్ అనుభవాలను అందించటం ద్వారా గెలాక్సీ ఏఐ యొక్క తదుపరి అధ్యాయాన్ని తెరుస్తోంది. గెలాక్సీ ఏఐ కమ్యూనికేషన్, ఉత్పాదకత మరియు సృజనాత్మకత యొక్క కొత్త శకాన్ని వేగవంతం చేయడానికి శక్తివంతమైన, తెలివైన మరియు మన్నికైన ఫోల్డబుల్ అనుభవాన్ని ఉపయోగిస్తుంది. శాంసంగ్ యొక్క సుదీర్ఘమైన ఆవిష్కరణ చరిత్ర , మొబైల్ స్పేస్‌లో అగ్రగామిగా ఉండటానికి మాకు వీలు కల్పించింది, మడతపెట్టగల ఫారమ్ ఫ్యాక్టర్‌ను సృష్టించి, మొబైల్ ఏఐ యుగానికి నాంది పలికింది. ఇప్పుడు, ఈ రెండు పరిపూరకరమైన సాంకేతికతలను ఒకచోట చేర్చి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న వినియోగదారుల కోసం కొత్త అవకాశాలను తెరువడానికి మేము సంతోషిస్తున్నాము, అని శాంసంగ్ ఎలక్ట్రానిక్స్‌లో మొబైల్ ఎక్స్‌పీరియన్స్ బిజినెస్ ప్రెసిడెంట్ మరియు హెడ్ టిఎం రోహ్ అన్నారు. మా ఫోల్డబుల్స్ ప్రతి వినియోగదారు యొక్క ప్రత్యేక అవసరాలను తీరుస్తాయి మరియు ఇప్పుడు గెలాక్సీ ఏఐ యొక్క శక్తితో మెరుగుపరచబడ్డాయి, శాంసంగ్ మునుపెన్నడూ లేని అనుభవాన్ని అందిస్తోంది అని అన్నారు. గెలాక్సీ జెడ్ ఫోల్డ్6 మరియు జెడ్ ఫ్లిప్ 5 పోర్టబిలిటీ కోసం మెరుగుపరచబడిన అత్యంత సన్నని మరియు తేలికైన గెలాక్సీ జెడ్ సిరీస్. స్ట్రెయిట్ ఎడ్జ్‌తో సంపూర్ణ సౌష్టవ డిజైన్ సౌందర్యపరంగా సొగసైన ఫినిష్ ను అందిస్తుంది, అయితే గెలాక్సీ జెడ్ ఫోల్డ్6లో కొత్త కవర్ స్క్రీన్ రేషియో మరింత సహజమైన బార్–రకం వీక్షణ అనుభవాన్ని అందిస్తుంది. మీ మనశ్శాంతి కోసం, తాజా గెలాక్సీ జెడ్ సిరీస్‌లో మెరుగైన ఆర్మర్ అల్యూమినియం మరియు కార్నింగ్ గొరిల్లా గ్లాస్ విక్టస్ 2 కూడా అమర్చబడి ఉంది, ఇది ఇప్పటి వరకూ అందుబాటులో అత్యంత మన్నికైన గెలాక్సీ జెడ్ సిరీస్‌గా మారింది.గెలాక్సీ జెడ్ ఫోల్డ్6 మరియు ఫ్లిప్ 6 రెండూ గెలాక్సీ కోసం స్నాప్ డ్రాగన్ ఎ 8 జెన్ 3 మొబైల్ ప్లాట్‌ఫారమ్‌తో అమర్చబడి ఉన్నాయి, ఇది ఇంకా అత్యంత అధునాతనమైన స్నాప్‌డ్రాగన్ మొబైల్ ప్రాసెసర్, ఉత్తమమైన సిపియు , జీపియు మరియు ఎన్ పియు పనితీరును మిళితం చేస్తుంది.

### బ్రాండ్ - ఉత్పత్తి ఆవిష్కరణల

## అవార్డులను అందుకున్న జాగ్గల్



జాగ్గల్ ప్రీపెయిడ్ ఓషన్ సర్వీసెస్ లిమిటెడ్ తమ వినూత్న వ్యయ నిర్వహణ పరిష్కారాల కోసం ఇటీవల మూడు ప్రతిష్టాత్మక అవార్డులను గెలుచుకుంది. గణనీయ వ్యాపార విలువను అందించే అత్యాధునిక వ్యయ నిర్వహణ పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో మరియు అమలు చేయడంలో జాగ్గల్ యొక్క అత్యుత్తమ విజయాలను ఈ అవార్డులు గుర్తించాయి. అనేక మంది ఈ అవార్డు ల కోసం పోటీ పడగా మార్కెట్ లీడర్‌గా జాగ్గల్ తన స్థానాన్ని బలోపేతం చేసుకుంది, ఫెస్టివల్ ఆఫ్ ఫిన్‌టెక్ అవార్డ్స్ కాన్‌క్లేవ్ 2024లో ఫిన్‌టెక్ బ్రాండ్ ఆఫ్ ది ఇయర్ అవార్డుతో గౌరవించబడింది.

అదనంగా, ఈ ప్లాట్‌ఫారమ్ 11వ చెల్లింపుల పరిశ్రమ అవార్డ్స్ 2024లో తనకంటూ ప్రత్యేకతను చాటుకుంది. జాగ్గల్ జటిక్స్ స్పెండ్ అనలిటిక్స్ ప్లాట్‌ఫాం కోసం బెస్ట్ స్పెండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ మరియు బెస్ట్ కార్డ్ ఇనిషియేటివ్ అవార్డు గెలుచుకుంది. సౌకర్యవంతమైన ఏకీకరణ, అధునాతన విశ్లేషణలు మరియు సాటిలేని వినియోగదారు అనుభవాన్ని అందించడం ద్వారా వ్యయ నిర్వహణను విప్లవాత్మకంగా మార్చాలనే మా అంకితభావానికి నిదర్శనం, ఈ అవార్డులు.

ఇవి మా బలమైన వ్యూహాన్ని సైతం హైలైట్ చేస్తున్నాయి. జోయెర్ ను విడుదల చేసినప్పటి నుండి , మేము మా భాగస్వామి బ్రాండ్‌ల కోసం సౌకర్యవంతమైన ఇన్‌వాయిస్ ప్రాసెసింగ్ మరియు ఆటోమేషన్‌ను సాధ్యం చేశాము అని జాగ్గల్ సీఈఓ రాజ్ ఎన్

## సెంట్‌కార్ట్ ఇన్సూరెన్స్‌లో క్యాష్ ఈ

CASHe

హైదరాబాద్ : భారతదేశంలోని ప్రముఖ ఐఏ–ఆధారిత ఆర్థిక వెల్నెస్ ప్లాట్‌ఫారమ్‌లలో ఒకటైన క్యాష్ ఈ బీమా బ్రోకింగ్ సేవల్లోకి ప్రవేశిస్తున్నట్లు ప్రకటించింది. ఈ అభివృద్ధి దాని మాతృ సంస్థ అయిన ఏరీస్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్' హైదరాబాద్ ఆధారిత సెంట్‌కార్ట్ ఇన్సూరెన్స్ బ్రోకింగ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క 100% షేర్లను కొనుగోలు చేసింది. సెంట్‌కార్ట్ ఇన్సూరెన్స్ బ్రోకింగ్ దానితో పాటు ఐఆర్‌డిఏఐ–ఆమోదించిన బీమా బ్రోకింగ్ లైసెన్స్‌ని తీసుకువస్తుందని, సమ్మతి మరియు కార్యాచరణ సంసిద్ధతను నిర్ధారిస్తుంది అని కంపెనీ పేర్కొంది. డైరెక్ట్ ఇన్సూరెన్స్ బ్రోకర్‌గా, కంపెనీ ఇప్పుడు లైఫ్ మరియు జనరల్ ఇన్సూరెన్స్ (ఆరోగ్యం మరియు వాహన బీమా వంటివి)తో సహా భారతదేశంలో పనిచేస్తున్న అన్ని బీమా కంపెనీల నుండి విభిన్న వర్గాలలో బీమా ఉత్పత్తులను విక్రయించవచ్చు. ఏరీస్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ వ్యవస్థాపక చైర్మన్ వి రామన్ కుమార్ మాట్లాడుతూ, ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఉన్న భారతదేశం, బీమా ఉత్పత్తులు మరియు సేవలకు డిమాండ్‌ను పెంచింది, దీని ఫలితంగా బీమా వ్యాప్తి గణనీయంగా పెరిగింది.

బ్రోకర్లు. ఈ కొనుగోలు మా భీమా ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది, ఇది మా ఊపందుకుంటున్నది మరియు ఈ రంగంలో వృద్ధిని వేగవంతం చేస్తుంది, ఇది భారతదేశం యొక్క అపారమైన భీమా రంగం యొక్క అపారమైన సామర్థ్యాన్ని పెట్టుబడిగా తీసుకుని బహుళ బీమా భాగస్వాముల నుండి విస్తృత శ్రేణి ఉత్పత్తులను అందించడానికి మాకు అధికారం ఇస్తుంది. .అత్యున్నతమైన బీమా సంస్థలతో వినూత్నమైన సహకారాన్ని అందించడం ద్వారా మిలియన్ల కొద్దీ వినియోగదారులకు బీమా ఉత్పత్తులను కొనుగోలు చేసే అవకాశాన్ని అందించడమే మా లక్ష్యం. వారి అన్ని బీమా అవసరాలకు ప్రాధాన్య గమ్యం అని వివరించారు.

# కేంద్రమంత్రి బండి సంజయ్‌కు అభినందనలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభ రవీందర్ రావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ కు శాలువా కప్పి సురభి రవీందర్ రావు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ ప్రతిష్టంగా తయారైంది అన్నారు. ప్రజా సంగ్రామ యాత్ర పేరుతో బండి సంజయ్ కుమార్ తలపెట్టిన యాత్రకు ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఆనాడు బిఆర్ఎస్ ప్రభుత్వంతో నిరంతరం పోరాటం చేసిన యోధుడు బండి సంజయ్ కుమార్ అని అన్నారు. బండి సంజయ్ కుమార్ తన రాజకీయ ప్రస్థానంలో ఇంతింతై అన్నట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి స్థాయికి ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండే నేపథ్యం అని కొనియాడారు. బండి సంజయ్ కుమార్ తన కప్పగించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి పదవికి మన్నె తెస్తూ రాష్ట్రంలో పూర్వ వైభవానికి కృషి చేస్తారని అభిప్రాయపడ్డారు.

**తనకు కేటీఆర్ లేఖ రాయడంపై బండి సంజయ్ కౌంటర్**

సిరిసిల్ల నేతన్నలను సంక్షోభం నుంచి గట్టెక్కించేందుకు కృషి చేస్తానని హామీ సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్ తీసుకురావాలంటూ తనకు లేఖ రాసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్కు కేంద్రమంత్రి బండి సంజయ్ కౌంటర్ ఇచ్చారు. కేటీఆర్కు నేతన్నలు ఇన్నాళ్లకు గుర్తు వచ్చారా? అని ఎద్దేవా చేశారు. సిరిసిల్లకు గత పదిహేనేళ్లుగా కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్నారని వ్యాఖ్యానించారు. మీ హయాం నుంచి నేతన్నల ఆకలి చావులు కొనసాగుతున్నాయని విమర్శించారు. అలాంటప్పుడు మీరు నేతన్నలను సంక్షోభం నుంచి ఎందుకు గట్టెక్కించలేదో చెప్పాలన్నారు. బతుకమ్మ పండుగకు సంబంధించిన బకాయిలు చెల్లించకుండా పవర్ లూమ్ సంస్థలు మూతబడేలా చేసింది మీరు కాదా? అని మండిపడ్డారు. ప్రధానమంత్రి తెలంగాణకు మెగా టెక్స్ టైల్ పార్కును ప్రకటించినప్పుడు మీకు సిరిసిల్ల గుర్తుకు రాలేదా? అని నిలదీశారు.

# మహారాష్ట్ర అసెంబ్లీ ముందుకు అర్బన్ నక్సలైట్ బిల్లు..

## నక్సలిజాన్ని అడ్డుకునేందుకు కొత్త చట్టం..



ముంబై : అర్బన్ నక్సలిజాన్ని అరికట్టేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ముందుకు మహారాష్ట్ర స్పెషల్ పబ్లిక్ సెక్యూరిటీ బిల్లు, 2024ని గురువారం తీసుకువచ్చింది. ఈ బిల్లు ద్వారా వ్యక్తులు, సంస్థలు, 48 నిషేధిత ఫ్రంటల్ ఆర్గనైజేషన్స్ యొక్క చట్టవిరుద్ధమైన కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిరోధించవచ్చని మహా ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే నక్సల్ ఫ్రంటల్ సంస్థలు లేదా ఇలాంటి సంస్థల ప్రభావవంతమైన చట్టవిరుద్ధ కార్యకలాపాలను నిరోధించేందుకు ఛత్తీస్గఢ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా ఆమోదించిన ప్రజా భద్రతా చట్టం తరహాలో ఈ బిల్లు రూపొందించబడింది.

ఈ బిల్లను రాష్ట్ర మంత్రి ఉదయ్ సమంత్ ప్రవేశపెట్టారు. నక్సలిజం ముప్పును ఎదుర్కోవడానికి ప్రస్తుత చట్టాలు అసమర్థమైనవని, అయితే ఇవి సరిపోవదని, చట్టపరమైన మార్గాల ద్వారా ఫ్రంటల్ ఆర్గనైజేషన్స్ చట్టవిరుద్ధ కార్యకలాపాలను నియంత్రించడానికి కొత్త చట్టం అవసరమని ప్రభుత్వం పేర్కొంది. నక్సల్స్ సాహిత్యం మహారాష్ట్రలోని అర్బన్ నక్సలిజాన్ని ప్రోత్సహిస్తోందని, నక్సల్ సంస్థలు భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా సాయుధ తిరుగుబాటుని ప్రచారం చేయడంతో పాటు, ప్రజాశాంతికి విఘాతం కలిగించడానికి, సాధారణ ప్రజల్లో అశాంతికి కారణమవుతున్నాయని బిల్ పేర్కొంది.

బిల్లు ప్రకారం, పబ్లిక్ ఆర్డర్, శాంతి మరియు ప్రశాంతతకు ప్రమాదం లేదా ముప్పు కలిగించే లేదా పబ్లిక్ ఆర్డర్ నిర్వహణకు అంతరాయం కలిగించే లేదా జోక్యం చేసుకునే లేదా చట్టం లేదా చట్టాన్ని అమలుపరిచే సంస్థలు మరియు సిబ్బంది పరిపాలనలో జోక్యం చేసుకునే ఎలాంటి చర్య అయినా ఇది చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు కిందకు వస్తుందని పేర్కొంది.

ఈ చట్టం ప్రకారం, ఇలాంటి సంస్థల సమావేశాల్లో పాల్గొనడం, సహకారం అందించే వ్యక్తులకు మూడేళ్ల జైలు శిక్షతో పాటు రూ. 3 లక్షల జరిమానా విధించబడుతుంది. ఈ సంస్థల్ని నిర్వహించే, నిర్వహణలో సాయం చేయడం, సమావేశాలను ప్రోత్సహించడం చేస్తే అలాంటి వ్యక్తులు 3 ఏళ్ల జైలు శిక్ష, రూ. 3 లక్షల జరిమా విధిస్తారు. చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడే లేదా ప్రోత్సహించే వారు, ప్రయత్నించే వారికి 7 ఏళ్ల వరకు జైలు శిక్ష, రూ. 5 లక్షల జరిమానా విధించబడుతుంది.

# భూ సేకరణలో మానవీయ కోణంతో వ్యవహరించాలి

## ఎన్ హెచ్ఏఐ పరిధి సమస్యలపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: జాతీయ రహదారుల కు భూ సేకరణ విషయంలో మానవీయ కోణంలో వ్యవహరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. నిబంధనల ప్రకారం ఎంత ఎక్కువ పరిహారం వస్తుందో అంత రైతులకు దక్కేలా చూడాలన్నారు. తెలంగాణలో భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్.హెచ్.ఏ.ఐ) పరిధిలో రహదారుల నిర్మాణానికి ఎదురవుతున్న సమస్యలపై డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం నుంచి సహకారం ఉన్నా భూ సేకరణ ఎందుకు ఆలస్యమవుతోందని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. భూములకు ప్రభుత్వ రిజిస్ట్రేషన్ ధరలు తక్కువ ఉండడం, మార్కెట్ ధరలు ఎక్కువగా ఉండడంతో భూములు ఇచ్చేందుకు రైతులు ముందుకు రావడం లేదని కలెక్టర్లు తెలిపారు. స్పందించిన ముఖ్యమంత్రి తరతరాలుగా వస్తున్న భూములను రైతులు శాశ్వతంగా కోల్పోతున్నారనే విషయాన్ని గుర్తించాలన్నారు. కలెక్టర్లు రైతులతో పిలిచి మాట్లాడి వారిని ఒప్పించాలని సూచించారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగం, ఉత్తర భాగం వేర్వురుగా చూడొద్దని, ఆ రెండింటికి కలిపి ఒకే నెంబర్ కేటాయించాలని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కోరగా, ఆయన సూత్రప్రాయంగా ఆమోదం తెలిపినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఆ ప్రక్రియకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం, ఎన్.హెచ్.ఏ.ఐ మధ్య త్రైపాక్షిక ఒప్పందం (ట్రైపార్టియేట్ అగ్రిమెంట్) కుదుర్చుకోవాల్సి ఉంటుందని అధికారులు చెప్పారు. వెంటనే దానిని పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలో భూ సేకరణలో ఉన్న ఆటంకాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. అలైన్ మెంట్ విషయంలో పొరపడి కొందరు రైతులు కోర్టును ఆశ్రయించారని, దాంతో హైకోర్టు స్టే ఇచ్చిందని యాదాద్రి భువనగిరి కలెక్టర్ హన్మంత్ కె.జెండగే తెలిపారు. స్టే తొలగింపునకు వచ్చే శుక్రవారం నాటికి కౌంటర్ దాఖలు చేయాలని కలెక్టర్ కు ముఖ్యమంత్రి సూచించారు. నాగ్ పూర్-విజయవాడ కారిడార్ లో ఖమ్మం జిల్లాలో భూ సేకరణ పరిస్థితి ఏమిటని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ఖమ్మం సమీపంలోని విలువైన భూముల గుండా రహదారి పోతుందని, పరిహారం విషయంలో రైతులను ఒప్పిస్తున్నామని ఖమ్మం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. తల్లాడ-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ రహదారి పనులు సాగుతున్నందున, ప్రస్తుతం ఖమ్మం నుంచి అశ్వారావుపేట వరకు ఉన్న జాతీయ రహదారిని రాష్ట్ర రహదారిగా మార్చుకోవాలని ఎన్.హెచ్.ఏ.ఐ అధికారులు సూచిస్తున్నారని, దానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించవద్దని, జాతీయ రహదారిగానే దానిని కొనసాగించాలని మంత్రి తుమ్మల అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ, నాగ్ పూర్-విజయవాడ కారిడార్ లో భాగంగా నిర్మిస్తున్న రహదారిలో పెద్ద గ్రామాలున్న చోట సర్వీసు రోడ్లు నిర్మించాలని, రైతులు పొలాలకు వెళ్లేందుకు వీలుగా అవసరమైన చోట్ల అండర్ పాస్ లు నిర్మించాలని ఎన్ హెచ్ఏఐ అధికారులను కోరారు. ఈ అంశాన్ని పరిశీలిస్తామని ఎన్ హెచ్ఏఐ ప్రాజెక్టు సభ్యుడు అనిల్ చౌదరి బదులిచ్చారు. జాతీయ రహదారుల వెంట వ్యవసాయ వాహనాలు, రైతులు వినియోగించుకునేలా గ్రావెల్ రోడ్లు నిర్మించాలనే ప్రతిపాదన సమీక్షలో వచ్చింది. ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటామని ఎన్ హెచ్ఏఐ ప్రాజెక్టు సభ్యుడు అనిల్ చౌదరి తెలిపారు. గ్రావెల్ రహదారి నిర్మించడం వలన రైతులకు ఉపయోగపడడంతో పాటు భవిష్యత్తులో రహదారి విస్తరణకు ఇబ్బందులు ఉండవని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

సమన్వయంతో ముందుకు సాగండి, : ఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల, విజయవాడ-నాగ్ పూర్ కారిడార్ రహదారులకు సంబంధించి అటవీ శాఖ భూముల బదలాయింపు సమస్య సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి వచ్చింది. స్పందించిన ముఖ్యమంత్రి అటవీ భూములకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ భూములు కేటాయించాలని నిజామాబాద్, మంచిర్యాల, మహబూబాబాద్ జిల్లాల కలెక్టర్లకు సూచించారు. ఈ విషయంలో రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ భూములను అటవీ శాఖకు బదలాయించి అటవీ శాఖ భూములను తీసుకొని రహదారుల నిర్మాణానికి ఉన్న ఆటంకాలను తొలగించాలని ముఖ్యమంత్రి సూచించారు. వివిధ శాఖల పరిధిలోని యుటిలిటీస్ తొలగింపునకు సంబంధించి చెల్లింపులు వేగవంతం చేయాలని, ఏవైనా సమస్యలుంటే ఎన్ హెచ్ఏఐతో సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని ముఖ్యమంత్రి సూచించారు. హైదరాబాద్ -మన్నెగూడ రహదారి పనులు సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. అందుకు ఎన్.హెచ్.ఏ.ఐ అధికారులు అంగీకరించారు.రెండు నెలల్లో హైదరాబాద్-విజయవాడ విస్తరణ పనులు

హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి ఆరు వరుసల విస్తరణ పనులకు భూ సేకరణ పూర్తయినందున వెంటనే పనులు చేపట్టాలని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎన్ హెచ్ఏఐ ప్రాజెక్టు మెంబర్ అనిల్ చౌదరిని కోరారు. రెండు నెలల్లో పనులు ప్రారంభిస్తామని ఆయన బదులిచ్చారు. సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి శేషాద్రి, సీఎంవో అధికారులు మాణిక్ రాజ్, చంద్రశేఖర్ రెడ్డి, షానవాజ్ ఖాసిం, మౌలిక వసతుల సలహాదారు శ్రీనివాసరాజు, ఎన్.హెచ్.ఏ.ఐ ప్రాంతీయ అధికారి రజాక్, పీసీసీఎఫ్ డోబ్రియల్, ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రటరీ దాసరి హరిచందన, జాయింట్ సెక్రటరీ హరీష్, మెదక్, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, నిజామాబాద్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

- ★ రహదారుల సమీక్షలో...రైతన్నల కోణంలో సీఎం కీలక నిర్ణయాలు
- ★ భూ సేకరణలో కలెక్టర్లు మానవీయ కోణంలో ఆలోచన చేయాలి,
- ★ తరతరాలు భూమినే నమ్ముకున్న రైతులకు అన్యాయం జరగొద్దు
- ★ పరిహారం విషయంలో రాజీ పడొద్దు
- ★ రైతులతో నేరుగా కలెక్టర్లే మాట్లాడాలి

విజయవాడ- నాగపూర్ కారిడార్ భూ సేకరణ వేగవంతం చేయాలి

- ★హైదరాబాద్ మన్నెగూడ రహదారి పనులు త్వరగా ప్రారంభించాలి
- ★ హైదరాబాద్- విజయవాడ ఆరు లేన్ల రహదారి విస్తరణ పనులు రెండు నెలల్లో ప్రారంభించాలి.

# రైతుల అభిప్రాయాల మేరకు రైతు భరోసా విధివిధానాలు

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



అదిలాబాద్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ,జులై 11, సూర్యా మేజర్ న్యూస్ : రైతుల అభిప్రాయాలు, సూచనలు, సలహాల మేరకు రైతుభరోసా పథకం విధివిధానాలు రూపొందించి అసెంబ్లీలో అధికార, ప్రతిపక్ష నాయకులతో సమన్వయం చేసుకుంటూ పథకాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గురువారం ఉట్నూర్లో ఏర్పాటు చేసిన రైతుభరోసా కమిటీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి సమావేశానికి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గొడం నగేష్, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల కలెక్టర్లు కుమార్ దీపక్, వెంకటేష్ ధోత్రే, రాజర్షి షా, అభిలాష అభినవ్, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ-ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, అదనపు కలెక్టర్లు, శాసనమండలి సభ్యులు దండే విఠల్, మంచిర్యాల, చెన్నూర్, ఆసిఫాబాద్, సిర్పూర్, ఖానాపూర్ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వివేకానంద, కోవ లక్ష్మి, పాల్వాయి హరీష్ బాబు, వెడ్మ బొజ్జు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన వనరుల శాఖ మంత్రి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం రైతుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని భరోసా కార్యక్రమాన్ని నిర్దిష్టంగా అమలు చేయడం జరుగుతుందని, ప్రజలు, రైతులు, మేధావులు, ప్రముఖుల నుండి సేకరించిన అభిప్రాయాలు, సలహాలు, సూచనలతో అన్ని జిల్లాలను క్రోడీకరించి చట్టసభలలో ప్రస్తావనకు తీసుకువచ్చి ఈ అంశాలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర వనరులు, సంపదను ప్రజా సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి వినియోగిస్తామని, ప్రజలు, రైతులు ప్రత్యక్షంగా, పరోక్షంగా తమ కష్టార్జితం నుంచి చెల్లించిన పన్ను, వివిధ రంగాల ద్వారా ప్రభుత్వానికి సమకూర్చిన ఆదాయం నుండి ప్రజల కష్టానికి న్యాయం చేస్తామని అన్నారు. రైతు భరోసా పథకంలో రైతులకు లబ్ధి చేకూరే విధంగా రైతులు, శాస్త్రవేత్తలు, వివిధ రంగాలలో నిపుణులు, అందరి అభిప్రాయాలు, సూచనలు తీసుకొని రైతు సంక్షేమం దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి దిశగా ప్రజా రంజకంగా పాలన సాగించడం జరుగుతుందని, చిన్న, సన్నకారు రైతులకు ఉపయోగపడే విధంగా రైతు భరోసా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ క్షేత్రంలో కష్టాలకు ఓర్చి, చెమటోడ్చి పంట పండించే రైతుకు ప్రాధాన్యత నివ్వడం జరుగుతుందని తెలిపారు. అధిక శాతం అటవీ ప్రాంతం కలిగి ఉన్న గిరిజన జిల్లా ఉమ్మడి ఆదిలాబాద్ నుండి ఎన్నికలలో జిల్లా వాసులు అందించిన స్ఫూర్తితో అన్ని రంగాల అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. అర్హత గల ప్రతి రైతుకు రుణమాఫీ పథకాన్ని అమలు చేస్తామని అన్నారు.

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి మాట్లాడుతూ రైతు భరోసా అమలు చేయడంలో ప్రతి ఒక్కరి అభిప్రాయానికి ప్రాధాన్యత ఇస్తామని, అందరి అభిప్రాయాలను క్రోడీకరించి సముచిత ప్రణాళిక ద్వారా రైతు సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం నుండి ఏ కార్యక్రమం చేపట్టిన ప్రజా క్షేత్రంలో సూచనలు, సలహాలు తీసుకొని ప్రజల సమ్మతితో అమలు చేయడం జరుగుతుందని, ప్రజాధనాన్ని ప్రజలకు ప్రతినిధులుగా న్యాయబద్ధంగా అర్హత గల ప్రతి ఒక్కరికి అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సరైన పత్రాలు లేకుండా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న రైతుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు.


రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, జిల్లా ఇన్చార్జ్ మంత్రి మాట్లాడుతూ ప్రజాధనాన్ని ప్రజల అవసరాలకు మాత్రమే వినియోగించేందుకు ప్రభుత్వం కార్యాచరణ అమలు చేస్తుందని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలో ఆయా నియోజకవర్గాలు, మున్సిపాలిటీల వారీగా పెండింగ్ సమస్యలు, ప్రాజెక్టులు, అటవీ ఇతర అన్ని సమస్యల పరిష్కారం కొరకు తీసుకోవలసిన చర్యలపై విధివిధానాలు రూపొందించేందుకు చర్యలు తీసుకుంటామని, ప్రజా క్షేత్రంలో ప్రజల సమస్యలను తెలుసుకొని వీలైనంతవరకు అక్కడికక్కడే పరిష్కరించే విధంగా ప్రణాళిక అమలు చేస్తామని తెలిపారు. పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే విధంగా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, అన్ని రంగాలకు సమ ప్రాధాన్యతనిస్తూ బడ్జెట్లో కేటాయింపులు చేయడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ భూమిలో కాలు పెట్టి చెమటోడ్చి సాగు చేసే రైతులకు న్యాయం జరిగేలా విధివిధానాలు రూపొందిస్తామని, నిబంధనల ప్రకారం అర్హత కలిగిన సాగు రైతులకు పట్టాలు అందించడంపై ప్రభుత్వం ఆలోచిస్తుందని అన్నారు.సమావేశంలో రైతులు, రైతు సంఘాల నాయకులు, శాస్త్రవేత్తలు, న్యాయవాదులు, వైద్యులు, జర్నలిస్టులు, ప్రముఖులు, పలు రంగాలకు చెందినవారు తమ అభిప్రాయాలను వ్యక్తపరచడం జరిగింది. వ్యవసాయ క్షేత్రంలో సాగు చేసే రైతుకు మాత్రమే రైతు

భరోసా వర్తింపచేయాలని, చిన్న, సన్న కారు రైతులకు న్యాయం చేయాలని, ఏజెన్సీ ప్రాంతాలలో సాగు చేస్తున్న నిజమైన రైతులకు పథకం అమలు చేయాలని, 10 ఎకరాల వ్యవసాయ భూమికి పరిమితి విధించాలని, అన్ని పంటలకు బోనస్ అందించాలని, కౌలు

రైతుల సంక్షేమంపై ఆలోచించాలని ఇతర్రతా అనేక అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు, రైతులు, రైతు సంఘాల నాయకులు,వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రచందనం దోపిడీతో జాతీయ సంపదను దోచుకున్న వీరప్పన్ వారసుల సంగతి తేలుస్తాం

- ● నిలువు నామాలతో ప్రజలకు పంగ నామాలు పెట్టారు
- ● ఎర్రచందనం స్మగ్లర్లు సర్కార్‌కే అప్పలిచ్చే స్థాయికి ఎదిగారు
- ● ఆ దొంగలను వదిలే ప్రసక్తే లేదు
- ● ఎర్రచందనంసహా శ్రీవారి ఆస్తుల దోపిడీపై నివేదిక కోరతాం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తిరుమల తిరుపతిలో మొన్నటి వరకు నిలువు నామాలు పెట్టుకుని ప్రజలకు పంగనామాలు పెట్టారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. అన్యమతస్తులకు పదవులిచ్చి హిందూ ధర్మంపై దాడి చేశారన్నారు. గత పాలనలో వీరప్పన్ వారసులు శేషాచల కొండల్లోని జాతీయ సంపదైన ఎర్రచందనం స్మగ్లింగ్ తో వేల కోట్ల రూపాయలు దోచుకున్నారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా దృష్టికి తీసుకెళ్లడంతోపాటు నివేదిక తెప్పించుకుంటామన్నారు. నివేదిక ఆధారంగా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాజకీయ ఒత్తిళ్లకు లొంగే ప్రసక్తే లేదన్నారు. తన పుట్టిన రోజును పురస్కరించుకుని బండి సంజయ్ కొద్దిసేపటి క్రితం కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు కలియుగ ప్రత్యక్ష దైవం, కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారం, వైకుంఠాధీశుడు శ్రీ వెంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల తిరుపతి దేవస్థానానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా తెలుగు ప్రజలంతా చల్లగా ఉండాలని, రెండు రాష్ట్రాలు బాగుండాలని, దేశ ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లేలా చల్లని చూపు చూడాలని, భారత్ ను విశ్వగురు స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్న నరేంద్రమోదీకి ఆశీస్సులు అందించాలని స్వామివారిని మొక్కుకున్నట్లు తెలిపారు.

ప్రస్తుతం తిరుమలలో భక్తియుత, ధార్మిక వాతావరణం నెలకొంది. కానీ మొన్నటి వరకు దేవుడిని నమ్మని వాళ్లు, ధర్మం గురించి ఆలోచించని వాళ్లు పేరుకు నామాలు పెట్టుకుని స్వామివారి ఆస్తులకే పంగనామాలు పెట్టారు. రాజకీయ నిరుద్యోగులకు పునరావాస కేంద్రంగా మొన్నటి వరకు మారిది. పదవుల కోసం టీటీడీని వాడుకున్నారు. ఆ నయవంచకుల పాలన పోయింది. నిత్యం వెంకటేశ్వర నామస్మరణ చేసే సేవకుల రాజ్యం వచ్చిందన్నారు.

మేం ఏ మతానికి వ్యతిరేకం కాదు. కానీ హిందువుల ఆరాధ్యదైవమైన తిరుమలను అపవిత్రం చేయడానికి, సొంత ఆస్తులను పెంచుకోవడానికి శ్రీవారి ఆస్తులను కొల్లగొట్టారు. అందుకే రెండు కొండల వాడా గోవిందా..గోవిందా అనే పాలన పోయింది. అరాచక పాలన పీడ విరిగింది. ఏడుకొండల వాడా గోవిందా...గొవిందా.. అని సేవ చేసే రాజ్యం వచ్చిందన్నారు. నేను నిన్న ఇక్కడికి వచ్చిన. నా దగ్గరకు ప్రజలు వచ్చి గత పాలకులు చేసిన అక్రమాలు, నిర్వాకాలు చెబుతున్నారు. లంగ దందాలు, లఫంగ దందాలు చేశారని, శ్రీవారి ఆస్తులను కొల్లగొట్టారు. శ్రీవారి సంపద, జాతీయ సంపదైన ఎర్ర చందనం స్మగ్లింగ్ పేరుతో రూ.వేల కోట్లు దోచుకుంటూ రాజకీయాలను శాసించే స్థాయికి వచ్చారు. రాజకీయ నేతలను వాళ్ల గుప్పిట్లో పెట్టుకున్నారు. పార్టీలు నడవాలన్నా... ఎన్నికల్లో గెలవాలన్నా తమ చలువ ఉండాలనే స్థాయికి దిగజారారు. చివరకు ప్రభుత్వానికి అప్పులిచ్చే స్థాయికి వచ్చారు. ఈ విషయాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. దీనిపై ఇప్పటికే చంద్రబాబు, పవన్ కళ్యాణ్, బీజేపీ నేతలు మాట్లాడారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా దృష్టికి తీసుకెళ్లతాం. జాతీయ సంపద దోచుకున్న అంశంపై నివేదిక తెప్పించుకుంటాం. రాజకీయ ఒత్తిళ్లకు భయపడబోం. శ్రీవారి సంపదను కాపాడే విధంగా తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

### ఈనెల 24 నుంచి తెలంగాణ

# అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు సంబంధించి కీలక అప్డేట్ వచ్చేసింది. ఈనెల 24 నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సమావేశాల నిర్వహణపై ఈరోజు (గురువారం) అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అసెంబ్లీలో రివ్యూ నిర్వహించారు.

ఈ సమావేశానికి ప్రభుత్వ విప్ల రామచంద్రనాయక్, ఆది శ్రీనివాస్, సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేందర్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. అయితే అసెంబ్లీ సమావేశాలు ఎన్నిరోజులు నిర్వహించాలనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. మరోవైపు ఈసమావేశాల్లో పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. అలాగే రైతు భరోసా పథకంపై చర్చతో పాటు, జాబ్ కాలెండర్ను ఈ సమావేశాల్లో ప్రభుత్వం ప్రకటించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

### తెలంగాణలో దోచుకున్నది చాలదన్నట్లుగా

# సిగ్గులేకుండా ఢిల్లీ లిక్కర్ స్కాం చేశారు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ కుటుంబం తెలంగాణలో దోచుకున్నది చాలదన్నట్లుగా... సిగ్గులేకుండా ఢిల్లీకి వెళ్లి లిక్కర్ స్కాంలో ఇరుక్కున్నదని మాజీ ఎంపీ, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ అన్నారు. బుధవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ తమ్ముడూ అమెరికా వెళ్లేందుకు ఫ్లైట్ టిక్కెట్ కొనేందుకు కూడా డబ్బులు లేని రోజులను మరిచిపోయావా? అని కేటీఆర్ను ఉద్దేశించి ప్రశ్నించారు. తెలంగాణ రాకముందు మీ అయ్యా కొడుకులు, రబ్బర్ చెప్పుల మీ బావ ఆస్తులు ఎంత? అని ప్రశ్నించారు. అలాగే ఇప్పుడు ఆస్తులు ఎన్నో చెప్పాలన్నారు. మీరు దుబాయ్లో ఆస్తులు ఎలా కూడబెట్టారో తెలియదనుకున్నావా? అని నిలదీశారు. నిరుద్యోగులు ఎన్నో ఇబ్బందులుపడి ఏళ్ల తరబడి పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నారన్నారు. అలాంటప్పుడు నోటిఫికేషన్లు వాయిదా వేయాలని చెప్పడం ఎంత వరకు సమంజసం? అన్నారు. పరీక్షలు వాయిదా వేయాలనేది దుర్మార్గమైన డిమాండ్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఉద్యోగ కల్పన కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు. డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి షెడ్యూల్ కూడా విడుదల చేసినట్లు చెప్పారు. పరీక్షల వాయిదా డిమాండ్ వెనుక కోచింగ్ సెంటర్ల కుట్ర కనిపిస్తోందన్నారు. విచారణ జరిపి ఈ కుట్ర వెనుక అసలు కోణాన్ని వెలికి తీయాలన్నారు.


కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లో కొంత ఆందోళన నిజమే

బీఆర్ఎస్ ఎమ్మెల్యేల చేరికతో కాంగ్రెస్ నేతల్లో కొంత ఆందోళన ఉన్న మాట వాస్తవమేనని మధుయాష్కీ వెల్లడించారు. కాంగ్రెస్ గెలుపు కోసం కార్యకర్తలు చెమటోడ్చి... రక్తాన్ని ధారపోశారన్నారు. కేసులు కూడా ఎదుర్కొన్నట్లు చెప్పారు. అలాంటి వారిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కొత్త వారి చేరికతో మొదటి నుంచి ఉన్న కార్యకర్తల్లో ఆందోళన ఉన్నప్పటికీ.. మారుతున్న రాజకీయ పరిస్థితుల్లో తప్పడం లేదన్నారు. రేవంత్ రెడ్డి విజయవంతంగా మూడేళ్ల పీసీసీ అధ్యక్ష పదవిని పూర్తి చేసుకున్నారని కితాబునిచ్చారు. సీఎంగా బాధ్యతలు ఉండటంతో పీసీసీ అధ్యక్ష బాధ్యతలను ఇతరులకు ఇవ్వాలన్నారు. కార్యకర్తలను కాపాడుకుంటూ... ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళే వారికి పీసీసీ పదవి వస్తుందన్నారు.

# గృహ జ్యోతి సవరణలకు అవకాశం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, గృహ జ్యోతి పథకం కింద అర్హులైన గృహ విద్యుత్ వినియోగదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా అందిస్తున్నది. ఈ పథకం లో భాగంగా ప్రజా పాలన కార్యక్రమంలో వినియోగదారులు అందజేసిన యు ఎస్ జి (విద్యుత్ కనెక్షన్) నెంబర్ కు ఈ పథకాన్ని వర్తింపజేసి జీరో బిల్లులు అందిస్తున్నది. అయితే ఈ పథక లబ్దిదారులు ఇల్లు మారినపుడు, ఆహారభద్రత కార్డు మరియు సర్వీస్ కనెక్షన్ అనుసంధానం లోపాల వల్ల గృహ జ్యోతి పథక లబ్దిని పొందలేకపోతున్నారు. ఈ విషయంపై పలు వర్గాల నుండి అందుతున్న అభ్యర్ధనలను పరిగణలోకి తీసుకున్న ప్రభుత్వం, ప్రజా పాలన సేవ కేంద్రాల్లో యు ఎస్ జి (విద్యుత్ కనెక్షన్) నెంబర్ ను సరి చేసుకోవటానికి వెసులు బాటు కల్పించింది. ఈ సందర్భముగా నల్గొండ జిల్లా పర్యటనలో వున్న దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ ఐఏఎస్ నల్గొండ రూరల్ మండల ప్రజాపరిషద్ కార్యాలయం లో వున్న ప్రజా సేవా కేంద్రాన్ని సందర్శించి గృహ జ్యోతి పథకం లబ్ది దారుల నమోదు విధానాన్ని పరిశీలించారు.

# ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌కు అభినందనలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ను కాంగ్రెస్ నేతలు అభినందించారు. జిహెచ్ఎంసి పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ధ్వర్యంలో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ లో క్రమశిక్షణ గల నాయకునిగా మహేష్ కుమార్ కొనసాగుతున్నారన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసే మహేష్ కుమార్ గౌడ్ భవిష్యత్తులో టిపిసిసి అధ్యక్షుడు కాగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. క్రమశిక్షణ గల కాంగ్రెస్ నాయకునిగా మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా అవతరిస్తుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి నుండి మేయర్ స్థాయి వరకు జరిగే ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయదుందుబి మ్రోగిస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు విఠల్, శివరాజ్ గౌడ్, పోశెట్టి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
విజయవాడ
శుక్రవారం
12 జూలై 2024





# పద్మశాలి యువజన సంక్షేమానికి పాటుపడుతా

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం గ్రేటర్ హైదరాబాద్ యువజన అధ్యక్షులుగా చిన్ని రాకేష్ నేత ఎన్నికయ్యారు.. గురువారం హైదరాబాద్ నారాయణగూడ రాజ్ మొహల్లా లో తెలంగాణ ప్రాంత పద్మశాలి రాష్ట్ర ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు, కమర్తపు మురళి, మాచర్ల రామచంద్రరావు, ఏబీపీఎస్, జాతీయ రాజకీయ అధ్యక్షులు బోల్ల శివ శంకర్, అఖిల భారత పద్మశాలి సంఘం యువజన విభాగం జాతీయ ఇన్చార్జ్ అవ్వారి భాస్కర్, చేతుల మీదుగా గ్రేటర్ హైదరాబాద్ యువజన విభాగం అధ్యక్షుడిగా చిన్ని రాకేష్ నేత ఎన్నికైనట్లు నియామక పత్రాన్ని అందజేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని కార్వాన్ నియోజకవర్గానికి చెందిన చిన్ని రాకేష్ కుటుంబం రాజకీయ పలుకుబడి , పేరు ప్రఖ్యాతలు కలిగిన కుటుంబం నుండి వచ్చి సమాజానికి సేవ లో యువనేతగా గుర్తింపు పొందారు తండ్రి నుండి వునికివుచ్చుకొన్న నేపద్యమేమో రాకేష్ స్కూల్ ప్రారంభం నుండి స్టూడెంట్ యూనియన్ నేతగా విద్యార్థుల సమస్యల కోసం పోరాడి యువజన నేతగా మంచి గుర్తింపు పొందారు రాజకీయ యువజన విభాగం లో పార్టీల అభివృద్ధికి పాటుపడి యువ నేతగా నియోజకవర్గ ప్రజల గుర్తింపు పొంది కార్వాన్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసి నియోజకవర్గ ప్రజల ఆదరాభిమానులు పొందారు పద్మశాలి సంఘం యువజన నేతగా పద్మశాలి సంక్షేమానికి విశిష్ట కృషి చేస్తున్న రాకేష్‌కు గుర్తింపుగా పద్మశాలి సమాజం గ్రేటర్ హైదరాబాద్ యువజన విభాగ అధ్యక్షునిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. అఖిలభారత పద్మశాలి సంఘం యువజన విభాగం జాతీయ ఇన్చార్జ్ అవ్వారి భాస్కర్, నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. అంతేకాకుండా అఖిల భారత రాజకీయ విభాగం అధ్యక్షుడు బొల్లా శివశంకర్ రాష్ట్ర మీడియా విభాగ అధ్యక్షులు బొమ్మ అమరేందర్, అఖిలభారత పద్మశాలి సంఘం మీడియా విభాగం కన్వీనర్ మేడ్చల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు బొమ్మ ప్రవల్లికలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు కందగట్ల బిక్షపతి, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం యువజన రాష్ట్ర అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి గుర్రం శ్రవణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాపోల్ జ్ఞానేశ్వర్, పెద్ది జగదీష్, పాల్గొన్నారు.

# బీసీలకు న్యాయం జరగాలి

● చట్టబద్ధమైన హక్కులు కల్పించాలి ● రాజ్యాధికారంలో వాటా ఇవ్వాలి
● బీసీ బిల్లుకు మద్దు ఇవ్వండి ● ఎంఐఎం అధినేత అసద్‌తో బీసీ నేత ఆర్.కృష్ణయ్య చర్చలు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అందుకోసం మజ్లీస్ పార్టీ తరవున చొరవ తీసుకోవాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఆర్.కృష్ణయ్య నాయకత్వంలో హైదరాబాద్ లో పార్లమెంటు సభ్యులు ఓవైసీతో దారుసలాంలో చర్చలు జరిపారు. ఈ చర్చలలో బి.సి నాయకులు గుజ్జ కృష్ణ, అనంతయ్య, రాజేందర్, కోలా జనార్దన్, శివ ముదిరాజు తదితరులు పాల్గొన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు గడిచిన బీసీలకు రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్య హక్కులు కల్పించలేదని ఇప్పటికీ బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలలో జనాభా ప్రకారం వాటా దక్కడం లేదని చర్చల సందర్భంగా ఆర్.కృష్ణయ్య అన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీ వ్యతిరేకత అవలంభిస్తుందని బీసీలకు ఏ రంగంలో కూడా ప్రజాస్వామిక విద్యా, ఉద్యోగ, ఆర్థిక వాటా ఇవ్వడం లేదన్నారు. అలాగే రాజకీయ, పారిశ్రామిక జనాభా ప్రకారం వాటా ఇవ్వడం లేదు. 76 సంవత్సరాలుగా బీసీలకు అన్యాయం చేశారు. ఇప్పటికీ కూడా న్యాయం చేయాలని ఆలోచించడం లేదు. అణిచివేత, దోపిడీ, పీడన, వివక్ష, అన్యాయం, బానిసత్వకు వ్యతిరేకంగా మానవ జాతీ తిరుగుబాట్లు జరుగుతున్న చరిత్రను మనం చూస్తున్నాం. భారతదేశంలో అనేక సెంటిమెంట్లతో ఇంకా బి.సి.లను తప్పుదారి పట్టించడం, మభ్య పెడుతున్నాం.. ప్రజలను అన్ని రంగాలలో అభివృద్ధి పరచాలని దృఢ నిర్ణయం చేయడానికి అన్నీ పార్టీలు ముందుకు రావాలని ఆర్ కృష్ణయ్య కోరారు. రాజకీయ రంగంలో బి.సి ల ప్రాతినిధ్యం 14శాతం దాటలేదని కేంద్ర ప్రభుత్వం ఇటీవల సేకరించిన గణాంకాల ద్వార తెలిసింది. కేంద్రమంత్రి వర్గంలో, రాష్ట్ర మంత్రి వర్గంలో, లోక్ సభ, రాజ్య సభ, రాష్ట్ర అసెంబ్లీ లు, కౌన్సిల్ల లో 75 సంవత్సరాల బి.సి ల ప్రాతినిధ్యం సర్వే చేసి లెక్కించగా, 14 శాతం దాటలేదంటే బి.సి లకు ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంత అన్యాయం జరిగిందో తెలుస్తుంది. ప్రజాస్వామ్యం ధనస్వామ్యంగా మారింది. డబ్బుల ప్రభావం ఎన్నికల మీద విపరీతంగా ఉంది. ఇలాంటి



పరిస్థితులలో డబ్బులు లేని బి.సి లు ఎన్నికలలో గెలవలేరు. 75 సంవత్సరాల ప్రజాస్వామ్య వ్యవస్థలో 56 శాతం జనాభా గల బి.సి లకు రాజకీయ రంగంలో 14 శాతం, ఉద్యోగ రంగంలో 9 శాతం. పారిశ్రామిక రంగంలో ఒక శాతం, ప్రైవేటు రంగంలోని ఉద్యోగాలలో 5 శాతం ప్రాతినిధ్యం లేదంటే చట్ట సభలలో బి.సి లకు జనాభా ప్రకారం వాటా ఇవ్వవలిసిన ఆవశ్యకతను తెలుపుతుంది.

పార్లమెంటులో ప్రైవేటు బీసీ బిల్లు పెట్టడానికి అంగీకారం

మజ్లిస్ పార్టీ తరవున పార్లమెంటులో ప్రైవేటు బీసీ బిల్లు పెడతామని ఓవైసీ హామీ ఇచ్చారు. అందుకు ఇతర పార్టీలను కూడగట్టాలని కోరారు. మజ్లిస్ పార్టీ బి.సి.ల 14 డిమాండ్లు న్యాయమైనవని సమర్ధించారు.

# తెలంగాణాకు కిషన్ రెడ్డి తెచ్చింది ఏమీ లేదు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః గ్రేటర్ హైదరాబాద్ ఈమేజ్ని డ్యామేజ్ చేసేలా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కిషన్ రెడ్డి మాటలను ఖండిస్తున్నానని అన్నారు. హైదరాబాద్కి ఆయన ఏం తెచ్చారని ప్రశ్నించారు. గురువారం మంత్రి పొన్నం ప్రభాకర్ గాంధీభవన్లో మీడియాతో మాట్లాడుతూ... హైదరాబాద్ నగరాన్ని బీజేపీ, బీఆర్ఎస్ నిర్లక్ష్యం చేశాయని ధ్వజమెత్తారు. తెలంగాణకు నిధులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరామని గుర్తు చేశారు. కిషన్ రెడ్డి కేంద్రమంత్రి కాగానే హైదరాబాద్ ఇన్చార్జి మంత్రిగా కలిశానని తెలిపారు. మాజీ మంత్రి కేటీఆర్ కేంద్రంపై ఒత్తిడి తేలేకపోయారని.. ఆయన పెద్ద అసమర్థుడని విమర్శలు చేశాడు. హైదరాబాద్ అస్తవ్యస్తం కావడానికి కేటీఆర్నే కారణమని ధ్వజమెత్తారు. ఉద్యోగ క్యాలెండర్ తప్పకుండా ఇస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగ నియామకాలు జాప్యం అవుతున్నాయని మొన్నటి వరకు ప్రశ్నించి, ఇప్పుడు పరీక్షలు వాయిదా వేయాలని అనడం భావ్యం కాదని చెప్పారు. రాజకీయ నాయకుల ఉచ్చులో విద్యార్థులు పడొద్దని సూచించారు. విద్యార్థుల న్యాయబద్ధమైన డిమాండ్లు పరిష్కరిస్తామని మాటిచ్చారు. మాజీ సీఎం కేసీఆర్, మంత్రులు వినియోగించిన భాషను తాము వాడమని అన్నారు. తాము వాడాలనుకుంటే నాటు భాష మాట్లాడగలమని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధుల్లో చదువుకున్న వాళ్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లు, డాక్టర్లు ఉన్నారని.. తాము విజ్ఞతతో ఉంటున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.



# సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్ తీసుకురండి

### బండి సంజయ్‌కు కేటీఆర్ బహిరంగ లేఖ

తెలంగాణ బ్యూరోప్రతినిధి : ఈసారి కేంద్ర బడ్జెట్లో సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్ను తీసుకురావాలని కోరుతూ కేంద్రమంత్రి బండి సంజయ్కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. పదేళ్లుగా ప్రతి బడ్జెట్లో కేంద్రం తెలంగాణకు మొండిచెయ్యి చూపిందని గుర్తు చేశారు. అనేకసార్లు పవర్లూమ్ క్లస్టర్ కోసం పది సార్లు కేంద్రానికి లేఖలు, స్వయంగా కలిసి కేంద్ర మంత్రులకు విజ్ఞప్తి చేసిన విషయాన్ని గుర్తు చేశారు కేటీఆర్. ఈ సారైనా సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్ను తెప్పించండి. కేంద్ర మంత్రిగా మీకు వచ్చిన అవకాశాన్ని వినియోగించుకోండి. ఈసారి కేంద్ర బడ్జెట్లో సిరిసిల్లకు శుభవార్త అందేలా చూడాలని బండి సంజయ్ను కేటీఆర్ కోరారు. సిరిసిల్లలో మెగా పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కృషి చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ కోరారు. కేంద్రంలో బీజేపీ సారథ్యంలోని ప్రభుత్వమే అధికారంలో ఉన్నందున ప్రధాని మోదీని ఒప్పించి సిరిసిల్లా మెగా పవర్ లూమ్ క్లస్టర్ను తీసుకొచ్చే బాధ్యత తీసుకోవాలన్నారు. గత పదేళ్లుగా కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉంది, మీరు ఈ ప్రాంత ఎంపీగా ఐదేళ్ల క్రితం ఎన్నికయ్యారు కానీ నేతన్నలకు ప్రతిసారి నిరాశానే ఎదురైందన్నారు. గతంలో పదేళ్లుగా సిరిసిల్ల ప్రాంతానికి మెగా పవర్ లూమ్ క్లస్టర్ను తీసుకొచ్చేందుకు తాను ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ కేంద్రం నుంచి సరైన స్పందన రాలేదన్నారు. సుమారు పదిసార్లు కేంద్రంలో స్మృతి ఇరానీ, అరుణ్ జైట్లీ వంటి అనేక మంది మంత్రులను నేను స్వయంగా కలిసినా దక్కింది శూన్యం అన్నారు. బండి సంజయ్ను కూడా ఎన్నోసార్లు ఈ అంశంలో సహకారం అందించాలని కోరినప్పటికీ మీరు పట్టించుకోలేదన్నారు. అయితే రెండోసారి మీరు ఎంపీ కావటం, కేంద్రంలో కూడా మంత్రిగా పదవి దక్కటంతో సిరిసిల్ల నేతన్నలకు సేవ చేసేందుకు మీకిది సరైన సమయం అని గుర్తించండి అని తెలిపారు. ఈ సారి కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్న ఈ బడ్జెట్లో సిరిసిల్ల ప్రాంతానికి మెగా పవర్ లూమ్ కస్టర్ను ప్రకటించేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సిరిసిల్లలో మళ్లీ నేతన్నల ఆత్మహత్యలు మొదలయ్యాయని, ఉపాధి లేక ఇక్కడి కార్మికులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్న సంగతి మీరు గుర్తించండన్నారు. గత ప్రభుత్వం నేతన్నల కోసం అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలకు కాంగ్రెస్ సర్కారు పాతరేయడంతో చేనేత రంగం మరోసారి పదేళ్ల తర్వాతా సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. సిరిసిల్ల నేతన్నలను ఆదుకోవాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అనేక సార్లు కోరినా, ప్రభుత్వం పట్టించుకోవటం లేదని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కార్మికులు కష్టాల్లో ఉన్న ఈ కీలక సమయంలో వారిని ఆదుకునే మంచి అవకాశం ఇప్పుడు కేంద్రం చేతుల్లో ఉందన్నారు. సిరిసిల్లలో మెగా పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేస్తే ఇక్కడి నేతన్నల కష్టాలు కొంత మేరకు తీరుతాయని, చేతినిండా పని దొరికి మళ్లీ ఆత్మహత్యలు లేని సిరిసిల్లను చూసే అవకాశం ఉంటుందన్నారు. క్లస్టర్ ఏర్పాటుకు అవసరమైన నైపుణ్యం కలిగిన కార్మికులు, వనరులు ఈ ప్రాంతంలో పుష్కలంగా ఉన్నాయని, నేతన్నలు, చేనేతలను ఆదుకోవటానికి గత పదేళ్లుగా కేంద్రం నుంచి ఎలాంటి సాయం అందకపోవటం దురదృష్టకరం, భాదకరమన్నారు. వనరులు లేని రాష్ట్రాలకు సైతం కేంద్రం అనేకరకాల ప్రాజెక్టులను మళ్లిస్తున్నందున, అన్నీ సానుకూలాంశాలున్న సిరిసిల్లాకు మేలు జరిగే దిశగా బండి సంజయ్ చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి బడ్జెట్కు ముందుకు ఈ అంశంలో కేంద్రానికి విజ్ఞప్తి చేసేవారమన్నారు. ఈ బడ్జెట్ పెట్టే నాటికే ఆర్థిక మంత్రిత్వ శాఖా మంత్రిని కలిసి సిరిసిల్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్ ప్రాధన్యతను, దాని వల్ల జరిగే లబ్దిని, వారి దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని కోరారు. తెలంగాణ ప్రజలు ఎక్కువ మంది బీజేపీ ఎంపీలను గెలిపిస్తే మన ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్న మీ మాటలు నమ్మి మిమ్మల్ని గెలిపించారని, కానీ గత ఐదేళ్లలో కరీంనగర్కు గానీ సిరిసిల్ల నేతన్నలకుగానీ బండి సంజయ్ పదవీకాలంలో జరిగిన ప్రయోజనం ఏమీ లేదన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల ఎంపీలు మాత్రం తమ ప్రాంత ప్రయోజనాల కోసం కేంద్రంతో పోరాటం చేసి తమ ప్రాంతాలకు నిధులను, పరిశ్రమలను తరలించుకుపోతున్నారని, కనుక తెలంగాణ ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని మన ప్రాంత ప్రయోజనాల కోసం కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ బడ్జెట్ లో కచ్చితంగా సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్ ప్రకటన చేయిస్తారని భావిస్తున్నట్లు కేటీఆర్ తెలిపారు.

# రేవంత్ బామ్మర్ది సుజన్‌కు రూ. 400 కోట్ల పనులు

### బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం ద్వారా రాష్ట్రానికి వచ్చిన రూ. 3 వేల కోట్ల నిధులకు చీకటి టెండర్లు కోడ్ చేసి కుంభకోణం చేశారని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. అసెంబ్లీ ప్రెస్ కాన్ఫరెన్స్ హాల్లో మహేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. శోధ, గజా, కేఎన్ఆర్ కంపెనీలకు కాంట్రాక్టు పనులు అప్పగించారని మహేశ్వర్ రెడ్డి తెలిపారు. రేవంత్ బామ్మర్ది సుజన్ రూ. 400 కోట్ల పనులు చేస్తున్నారు. మెగా కృష్ణారెడ్డికి రూ. 11 వందల కోట్ల పనులు అప్పగించారు. ఎస్టిమేట్లు అన్ని కాంట్రాక్టర్లు తయారు చేసుకున్నారు. రూ. 600 కోట్లతో అయ్యే పనికి వెయ్యి కోట్ల రూపాయలుగా ఎస్టిమెట్లు తయారు చేశారు. కాంట్రాక్టర్లు 30 నుంచి 35 శాతం లెస్ వేసి టెండర్లు దక్కించుకున్నారంటే అర్థం చేసుకోవచ్చు. ఒక్క జీవోను కూడా పబ్లిక్ డొమైన్లో పెట్టడం లేదు. టెండర్ డాక్యుమెంట్స్ను పబ్లిక్ డొమైన్లో ఎందుకు పెట్టడం లేదని మహేశ్వర్ రెడ్డి నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై ఒక వైపు జ్యుడిషియల్ విచారణ జరుగుతుంటే అదే మెగా కృష్ణారెడ్డికి రూ. 11 వందల కోట్ల పనులు ఎలా అప్పగించారు..? ఏడు నెలల్లో చేసిన చీకటి ఒప్పందాలకు, టెండర్లకు.. విచారణకు సిద్ధమా..? హెటిరో డ్రగ్స్ భూమి విషయంలోనూ, సివిల్ సప్లై అవినీతిపై విచారణకు సిద్ధమా..? కొడంగల్ ప్రాజెక్టు కూడా మెగా కృష్ణారెడ్డికే అప్పగించబోతున్నారు. తెలంగాణలో చీకటి కోణంలో చీకటి పాలన కొనసాగుతోంది. కేంద్ర ప్రభుత్వం నిధుల దుర్వినియోగంపై సీబీఐ, ఈడీ విచారణ చేయాలని కోరనున్నట్లు మహేశ్వర్ రెడ్డి తెలిపారు.

# నిరుద్యోగులకు రూ. 5 వేల భృతిని ప్రకటించాలి



### మోత్కుపల్లి నర్సింహులు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః యాదాద్రి భువనగిరి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే నిరుద్యోగులకు రూ. 5000 నిరుద్యోగ భృతిని ప్రకటించాలని మాజీమంత్రి మోతుపల్లి నర్సింహులు డిమాండ్ చేశారు. మోత్కుపల్లి తన పుట్టినరోజు సందర్భంగా గురువారం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దర్శనానంతరం మోత్కుపల్లి మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వాలు నిరుద్యోగులు తల్లిదండ్రుల మాదిరి వ్యవహరించాలని కోరారు. ఆయా యూనివర్సిటీల్లో పోలీసులు ఉక్కుపాదం మోపి నిరుద్యోగులను దారుణంగా కొడుతున్నారు. నిరుద్యోగుల నిరసనలను పోలీసులు అణిచివేస్తున్నారు. ఇది సరైన పద్ధతి కాదని మోత్కుపల్లి పేర్కొన్నారు. కష్టాల్లో ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గెలుపునకు కృషి చేశానని మాజీ మంత్రి తెలిపారు. 80 లక్షల మంది ఉన్న దళితులకు అసెంబ్లీ, లోక్సభ ఎన్నికల్లో ఒక్క టికెట్ ఇవ్వలేదు అన్నారు. నీతి కలిగిన దళితుడినైన తనకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. వేల కోట్లు ఉన్నోడికి టికెట్లు ఇచ్చారని గుర్తు చేశారు. కనీసం బీసీలను పట్టించుకున్న పాపాన కాంగ్రెస్ పార్టీ లేదన్నారు. ఆంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన ఫోటోతో పాటు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటో కూడా అధికార కార్యాలయంలో ఉంచారన్నారు. కానీ రేవంత్ రెడ్డి మాత్రం ఉపముఖ్యమంత్రి భట్టి ఫోటోను విస్మరిస్తున్నారని, ఇది చాలా బాధాకరం అని మోత్కుపల్లి నర్సింహులు పేర్కొన్నారు.

# 4 కోట్ల ప్రజల ఆస్తిని అదానీకి, అంబానీకి ఇస్తామంటే చూస్తూ ఊరుకోం

### కాంగ్రెస్ సర్కార్‌కు విద్యుత్ ఉద్యోగుల జేఏసీ హెచ్చరిక

తెలంగాణ బ్యూరోప్రతినిధి : ప్రజల ఆస్తి అయినా ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్, ట్రాన్స్కో, జెన్కో సంస్థలను ప్రయివేటు పరం చేస్తామనడం దారుణం అని విద్యుత్ ఉద్యోగుల జేఏసీ తీవ్రంగా మండిపడింది. విద్యుత్ సంస్థలను అదానీకి, అంబానీకి కట్టబెడుతామంటే ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్లోని 55 వేల మంది ఉద్యోగులు చూస్తూ ఊరుకోరని ఈ ప్రభుత్వాన్ని, యాజమాన్యాన్ని హెచ్చరిస్తున్నాం. పోరాటాలకు మేము సిద్ధంగా ఉన్నామని హెచ్చరించింది. హైదరాబాద్లోని ఎస్పీడీసీఎల్ కార్యాలయం ముందు విద్యుత్ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉద్యోగుల జేఏసీ ప్రతినిధులు మాట్లాడుతూ.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, అదానీ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్లో ఉన్న సీఈవోలకు మధ్య జరిగిన ఒప్పందం ఏంటి..? దావోస్లో, ఢిల్లీలో జరిగిన ఒప్పందాలను బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. ఇదేదో రహస్య డాక్యుమెంట్ కాదు. ఇది పబ్లిక్ ప్రాపర్టీ. ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్, ట్రాన్స్కో, జెన్కో అయినా.. ప్రజల ఆస్తి. నాలుగు కోట్ల మంది కట్టిన కరెంట్ బిల్లులతో సంపాదించిన ఆస్తులు ఇవి. అలాంటి ఆస్తులను అదానీకి, అంబానీకి, ఇంకొకరికి ఇస్తామంటే.. ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్లోని 55 వేల మంది ఉద్యోగులు చూస్తూ ఊరుకోరని ఈ ప్రభుత్వాన్ని, యాజమాన్యాన్ని హెచ్చరిస్తున్నాం అని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏది చెబితే అది చేయడానికి మా ఉద్యోగులంతా సిద్ధంగా ఉన్నారు. మాకు రక్షణ కల్పించండి.. ఎంత పెద్ద వ్యక్తి ఇంటికి అయినా కరెంట్ కట్ చేసే సత్తా మా కార్మికులకు ఉంది. మీకు రాజకీయ అనుబంధాలు ఉంటే ఉండనివ్వండి. కానీ ప్రభుత్వ రంగ సంస్థ అయినా ఎస్పీడీసీఎల్ను, ఎన్పీడీసీఎల్ను ఎందుకు ప్రయివేటీకరణ చేస్తున్నారని ప్రశ్నిస్తున్నాం. ఈ హక్కు మీకు ఎవరు ఇచ్చారు..? ఇది పబ్లిక్ ప్రాపర్టీ కదా..? అని ప్రశ్నించారు. ఇంత జరుగుతున్నా యాజమాన్యం ఏం చేస్తున్నట్టు..? చిన్న పొరపాటు జరిగితేనే మా ఉద్యోగులను మెమోలు జారీ చేస్తారు కదా..? మరి సంవత్సరానికి రూ. 500 కోట్ల నష్టం జరుగుతుందంటే.. మీరేం చేశారు. ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంది. వీటిపై ఎవరూ సమాధానం చెప్పరు. సౌత్ సర్కిల్ మీద దొంగ కరెంట్ అరికట్టడానికి, బిల్లులు వసూలు చేయడానికి మీరు ఒక ప్రణాళిక రూపొందించండి. మీరు రూపొందించే ప్రణాళికలో విద్యుత్ శాఖ మంత్రిని, ట్రాన్స్కో, జెన్కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ సీఎండీలతో పాటు



రిజిస్టర్డ్ యూనియన్ల అధ్యక్ష, కార్యదర్శులను, ఇంజినీర్లను భాగస్వామ్యం చేస్తూ ఒక కమిటీ వేయండి. సమగ్రంగా ఒక రిపోర్టు తయారు చేసి సమస్యను పరిష్కరించండి అని విద్యుత్ ఉద్యోగుల జేఏసీ డిమాండ్ చేసింది.

# అభిప్రాయాలు తెలుసుకోవడానికే
# రైతు భరోసాపై సదస్సులు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రైతు భరోసాపై అందరి అభిప్రాయాలు తెలుసుకోవడానికే సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క వెల్లడించారు. ఈరోజు ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరులో రైతు భరోసా వర్క్ షాప్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మంత్రివర్గ ఉపసంఘం ఆధ్వర్యంలో రైతు భరోసా పథకం విధివిధానాలపై రాష్ట్రవ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో అభిప్రాయ సేకరణ చేపడుతున్నట్లు తెలిపారు. అన్నదాతల అభిప్రాయాల మేరకే ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు. రైతు భరోసా వర్క్ షాప్ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ... తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత – చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణానికి యోచిస్తున్నట్లు చెప్పారు. చిన్న రైతుల కోసం పథకాల రూపకల్పనకు ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. ప్రజలతో చర్చించి పథకాలు అమలు చేయడమే తమ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజల నుంచి సేకరించిన అభిప్రాయాలపై అసెంబ్లీలో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామన్నారు.

# బురద చల్లడం ఆపి.. ఓటమిని సమీక్షించుకోండి : మంత్రి శ్రీధర్ బాబు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీఆర్ఎస్ నేతలు తమపై బురద చల్లడం ఆపి ఓటమిని సమీక్షించుకోవాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచించారు. అధికారం కోల్పోయి ఏడు నెలలైనా బీఆర్ఎస్ పెద్దలు ఇప్పటికీ భ్రమాలోకం నుంచి బయటకు రాలేకపోతున్నారని విమర్శించారు. అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల భంగపాటు తర్వాత లోపం ఎక్కడుందో సమీక్షించుకోవాల్సింది పోయి ప్రభుత్వంపై బురద చల్లడంపైనే దృష్టి పెట్టారని మండిపడ్డారు. గురువారం గాంధీభవన్లో మీడియా సమావేశంలో మంత్రి శ్రీధర్బాబు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రజాక్షేత్రంలోకి వెళ్లి ప్రభుత్వ లోటుపాట్లను ఎత్తిచూపితే స్వాగతిస్తామని తెలిపారు. నిస్పృహతో కూడిన ప్రకటనలతో గందరగోళాన్ని కప్పివుచ్చుకోవడం వల్ల ప్రజయోజనం ఉండదని చెప్పారు. రాజకీయ పార్టీల గెలుపు ఓటములను ప్రజలే నిర్ణయిస్తారని అన్నారు. వారి అభిమానం ఉన్నంతకాలమే ఏ రాజకీయ పక్షమైనా కొనసాగుతుందని తెలిపారు. ఇంత జరిగినా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీరులో ఏమాత్రం మార్పు రాలేదని ప్రజలు పెదవి విరుస్తున్నారని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్నన్నాళ్లు సచివాలయానికి రాకుండా నివాసం నుంచే పాలన



సాగించారని ధ్వజమెత్తారు. కనీసం ప్రతిపక్ష నేతగానైనా ఆయన జనం మధ్యకు వెళ్తారనుకున్నామని కాని ఇంట్లోనే కూర్చుని కార్యకర్తలను తనవద్దకు రప్పించుకుంటున్నారని దెప్పిపొడిచారు. కాంగ్రెస్ పార్టీ యాదృచ్ఛికంగా అధికారంలోకి వచ్చిందని ఇప్పటికీ ప్రచారం చేస్తుండటం వాళ్ల ఆలోచనలో ఏమాత్రం మార్పు రాలేదని తెలిసిపోతోందని చెప్పుకొచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 64 స్థానాలు గెల్చుకుందని... బీఆర్ ఎస్కు దక్కింది 39 మాత్రమే. 25 సీట్ల ఆధిక్యతను మర్చిపోతున్నారన్నారు. లోక్సభ ఎన్నికల్లో 2019 లో 9 స్థానాలు గెల్చిన ఆ పార్టీ సున్నాకే పరిమితమైందని సెటైర్లు గుప్పించారు. ఇది ప్రజలిచ్చిన తీర్పు కాదా? అయినా ఓటమితో దిష్టి తొలగిందని సమర్థించుకోవడం ఏంటి? అని ప్రశ్నించారు. మళ్లీ అధికారంలోకి వచ్చి 15 ఏళ్లు అధికారంలో ఉంటామని గాంభీర్యాలకు పోవడం కలలో జీవించడం కాదా అని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్న పార్టీ ప్రజలకు ఏలోటూ రాకుండా చూసుకుని మళ్లీ మళ్లీ గెలుస్తాం అనడంలో హేతుబద్ధత ఉందని తెలిపారు. నేలమట్టమైన పార్టీని నాలుగున్నరేళ్ల తర్వాత అధికారంలోకి తీసుకొచ్చి 15 ఏళ్లు నిరాటంకంగా పరిపాలిస్తామని కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ది తార్కికతకు దగ్గరగా లేని అందమైన ఊహ అనుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL. SENIOR CIVIL JUDGE; RANGA REDDY DISTRICT COURT: AT L.B.NAGAR
O.S. No. 268 OF 2024
BETWEEN:
1. Sri. Balla Venkatesh Bhagavan S/o. Late Sri. Balla Kesavarama Murthy, Aged about 63 years, Occ: Legal Practitioner,46-19-13/9, Danavai Peta, Rajahmundry Rajahmundry (Urban), Rajahmundry, East Godavari District, Andhra Pradesh-533101 2.Smt. Kavala Komala Devi, W/o. Sri. Kavala Varahala Rao, D/o. Late Balla Kesavarama Murthy, Aged about 72 years, Occ: Housewife, H.No. 233, HIG Phase 1, Madhava Nagar Ramachandrapuram Municipality, Medak District, Telangana-502032 3.Smt. Dontham Setti Bala Swarna Latha, W/o. Dontham Setti Malleswara Rao, D/o. Late Balla Kesavarama Murthy, R/o. No.13-3-23, Kaspapeta, Peddapuram Mandal, Peddapuram, East Godavari District- 533437.
...PLAINTIFFS
AND
1. The Dy.Commissioner, GHMC Circle No.IX, Himayathnagar, Hyderabad
2. All concerned ...DEFENDANTS
To
All Concerned
Please take notice that the above suit is filed by the Plaintiffs above named for declaration as legal heirs of deceased Late. Sri. Balla Kesavarama Murthy and the same is posted on 29.07.2024 for your appearance at 10:30 A.M. in the above mentioned Court, either in person/s or through advocate, failing which the matter will be decided in your absence in accordance with the law.
(BY ORDER OF THE COURT)
Smt. G.RAMA MANOJA, Advocate
Signature Apartments, Gurumurthy Lane, Begumpet,Hyderabad

# సీఎం రేవంత్ రెడ్డి ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారు

### బీజేపీ నేత చింతల రామచంద్రరెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి; ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారని బీజేపీ నేత చింతల రామచంద్రరెడ్డి మండిపడ్డారు. గురువారం ఆయన బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ సీఎంకు పార్టీ ఫిరాయింపులపై ఉన్న ప్రేమ నిరుద్యోగులపై లేదన్నారు. గ్రూప్ 2, గ్రూప్ 3 పోస్టులు ఎక్కడకు పోయాయని ప్రశ్నించారు. చిక్కడపల్లి లైబ్రరీలో గ్రూప్ 1 పోస్టులపై చెప్పిన మాట ఏమైందన్నారు.

ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారని, ఇది మరిచిపోయారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడుస్తున్నప్పటికీ ఇంతవరకు ఎలాంటి నోటిఫికేషన్లు ఇవ్వలేదన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రియాంకగాంధీని తీసుకువచ్చి యూత్ డిక్లరేషన్ ప్రకటించారని గుర్తు చేశారు.

### కాంగ్రెస్ ఎమ్మెల్యేను ప్రశ్నించినందుకు

# గిరిజనుడిని హింసించడం బాధాకరం



తెలంగాణ బ్యూరోప్రతినిధి: పాలకుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించినందుకు మాలోత్ సురేష్ కుమార్ అనే గిరిజనుడిని హింసించడం బాధాకరం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్రావు పేర్కొన్నారు. ఈ ఘటనలో తొర్రూరు పోలీసుల తీరును తీవ్రంగా ఖండిస్తున్నాను అని ఆయన తెలిపారు. ఆ తల్లి ఆవేదనను అర్థం చేసుకోవాలని, విచారణ జరిపి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ డీజీపీని డిమాండ్ చేస్తున్నానని హరీశ్రావు పేర్కొన్నారు. సోకాల్డ్ కాంగ్రెస్ ప్రజాపాలనలో ప్రశ్నించే గొంతులను నొక్కేస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేస్తున్నారు అని హరీశ్రావు మండిపడ్డారు. పాలకుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని ప్రశ్నించినందుకు మాలోత్ సురేశ్ కుమార్ను తొర్రూర్ ఎస్ఐ దారుణంగా కొట్టినట్లు అతని కుటుంబ సభ్యులు తెలిపారు. ఎమ్మెల్యే పీఏ, నాయకులకు పోలీస్ స్టేషన్లో రాచ మర్యాదలిస్తూ, వాళ్లు నవ్వుతుంటే తన కొడుకును ఇష్టమున్నట్లు తిడుతూ చిత్రహింసలు పెట్టి కొట్టారని సురేశ్ కుమార్ తల్లి వాపోయింది. తన కుమారుడికి ఏమైనా అయితే ఎస్ఐదే బాధ్యత అని.. తొర్రూర్ ఎస్ఐని వెంటనే సస్పెండ్ చేయాలని బాధితుడి తల్లి డిమాండ్ చేసింది.

# ఎస్సీ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ శైలజను తొలగించాలి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: సూర్యాపేట జిల్లా బాలేంల గ్రామం అరవిందాక్ష కాలేజీ లో ఉన్నటువంటి సోషల్ వెల్ఫేర్ డిగ్రీ రెసిడెన్షియల్ మహిళ కళాశాల ప్రిన్సిపాల్ శైలజ హాస్టల్లో మెనూ ప్రకారం అందవలసిన భోజనం, స్నాక్స్ ఇవ్వకపోవడం వల్ల సరైన మౌలిక వసతులు కల్పించాలని నాణ్యమైన భోజనం అందించాలని ప్రిన్సిపల్ శైలజ గారిని నిలదీసి అడిగిన విద్యార్థినిలను టార్గెట్ చేసుకోని వేధింపులకు గురిచేస్తు టీసీలు ఇచ్చి పంపిస్తామని ఇష్టానుసారంగా మాట్లాడుతు విద్యార్థినిలను భయభ్రాంతులకు గురి చేస్తున్న ప్రిన్సిపాల్ ను వెంటనే తొలగించాలని పి.డి.ఎస్.యూ రాష్ట్ర కార్యవర్గం డిమాండ్ చేస్తుంది. జిల్లా ఆర్.సి.ఓ పాఠశాలల, కళాశాలలో పర్యవేక్షణ జరపకుండా కాలయాపన చేస్తూన్న ఆర్.సి.ఓ అరుణ కుమారి జిల్లాలోని గురుకుల కళాశాల,పాఠశాలల ప్రిన్సిపాల్ తో కుమ్మక్కై విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోకుండా బాధ్యత రాహిత్యంగా వ్యవహరించిన ఆర్.సి.ఓ అరుణ కుమారి పై చర్యలు తీసుకొవాలి అని అన్నారు. ప్రభుత్వాలు మారినా పాలకులు మారినా కానీ విద్యార్థుల సమస్యలు మారడం లేదు. సరేనా సదుపాయం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే కారణం మౌతుంది తక్షణమే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి గురుకుల పాఠశాలల, కళాశాలలకు మెరుగైన సౌకర్యాలు కల్పించి మళ్లీ ఇలాంటి సంఘటనలో పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

### తెలంగాణలో విచారణ ప్రారంభించిన

# కురియన్ కమిటీ..

తెలంగాణ బ్యూరోప్రతినిధి. గెలిచిన, ఓడిపోయిన 17 మంది ఎంపీ అభ్యర్థులకు గాంధీ భవన్ నుంచి ఇప్పటికే పిలువు రావడంతో వారంతా వచ్చారు. పోటీ చేసిన అభ్యర్థులతో కురియన్ కమిటీ విడివిడిగా మాట్లాడనుంది. ఒక్కో అభ్యర్థికి ముప్పై నిమిషాల సమయాన్ని కమిటీ కేటాయించింది. కమిటీ రిపోర్ట్ను సీల్డ్ కవర్లో ఏఐసీసీకి అందిస్తామని కురియన్ కమిటీ స్పష్టం చేసింది. టికెట్ రాని నేతలు సైతం తమ వాదనను కురియన్ కమిటీకి వినిపించేందుకు సిద్ధంగా ఉన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ వైఫల్యాలపై పలు రాష్ట్రాల్లో ఏఐసీసీ నిజనిర్ధారణ కమిటీలు వేసింది. మధ్యప్రదేశ్, ఛత్తీస్ ఘడ్, ఒడిస్సా, ఢిల్లీ, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణలలో నిజనిర్ధారణ కమిటీలను వేసింది. కురియన్తో పాటు రక్భిబుల్ హుసేన్, పర్గత్ సింగ్లు తెలంగాణ కమిటీలో ఉన్నారు. రెండు మూడు రోజుల పాటు తెలంగాణలోనే ఉండి పలు నియోజకవర్గాల్లో కురియన్ కమిటీ పర్యటించనుంది.

# 75 వసంతాల భారత క్రికెట్

# లిటిల్ మాస్టర్!

● భారత క్రికెట్ తొలి సూపర్ స్టార్ సునీల్ మనోహర్ గవాస్కర్ ● 54 సంవత్సరాల క్రికెట్ జీవితాన్ని పూర్తి

సునీల్ గవాస్కర్ తన 75 వ పుట్టినరోజు జరుపుకున్నారు. అతని కుటుంబానికి క్రీడా రంగంతో విడదీయలేని బంధం ఉంది. క్రికెట్కు ప్రాచుర్యం కల్పించడంలో భారత మాజీ కెప్టెన్ గవాస్కర్ కీలక పాత్ర పోషించాడు. అతని శైలి పూర్తిగా భిన్నంగా ఉండేది. ఈ కారణంగా, అతన్ని లిటిల్ మాస్టర్ అని పిలిచే వాళ్ళు. క్రికెట్ ఫీల్డ్ వదిలి 30 ఏళ్లు దాటింది. అయితే, అతని క్రేజ్ మాత్రం కొంచం కూడా తగ్గలేదు. రిటైర్ అయిన తర్వాత కోట్ల రూపాయలు సంపాదిస్తున్నాడు. వన్డే ల్లో సక్సెస్ కాలేక పోయిన టెస్ట్ మ్యాచుల్లో మాత్రం చెరగని ముద్ర వేసుకున్నాడు. మన ఇండియా తరపున 127 టెస్టులాడిన సునీల్ గవాస్కర్ 10,122 పరుగులు చేశాడు. టెస్టు క్రికెట్లో 10వేల పరుగులు చేసి తొలి క్రికెటర్గా రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ప్రస్తుతం, ప్రముఖ టీవీ ఛానెల్స్ లో క్రికెట్ కామెంటేటర్గా చేస్తున్నాడు.





భారత క్రికెట్ తొలి సూపర్ స్టార్ సునీల్ మనోహర్ గవాస్కర్ 75వ పడిలో ప్రవేశించారు. 54 సంవత్సరాల క్రికెట్ జీవితాన్ని పూర్తి చేశారు... సునీల్ మనోహర్ గవాస్కర్...భారత, ప్రపంచ క్రికెట్ నాటి,నేటితరం అభిమానులకు ఏమాత్రం పరిచయం అవసరం లేని పేరు. గత 54సంవత్సరాలుగా భారత క్రికెట్ ను తనదైన శైలిలో ఓలలాడిస్తున్న భారత క్రికెట్ తొలి లిటిల్ మాస్టర్ సునీల్ గవాస్కర్ తన 75వ పుట్టినరోజును ఘనంగా జరుపుకొంటున్నారు.

**1971 నుంచి 2024 వరకూ....**


భారత క్రికెట్ అడ్డా ముంబై నుంచి అంతర్జాతీయ క్రికెట్లోకి దూసుకొచ్చిన దిగ్గజాలలో 1970 దశకం సూపర్ హీరో సునీల్ మనోహర్ గవాస్కర్ మాత్రమే. ఓపెనర్ గా భారత క్రికెట్ కు అసమానసేవలు అందించిన గవాస్కర్ తనదైన ఆటతీరుతో పలు అరుదైన ఘనతలు సాధించారు. విశ్వవిద్యాలయ క్రికెట్ నుంచి జాతీయ క్రికెట్లోకి దూసుకొచ్చిన గవాస్కర్ 1971 కరీబియన్ టూర్ తరువాత మరి వెనుదిరిగి చూసింది లేదు. వెస్టిండీస్ తో జరిగిన ఐదుమ్యాచ్ ల టెస్టు సిరీస్ ద్వారా 1971 మార్చి 6న అంతర్జాతీయ క్రికెట్ అరంగేట్రం చేసిన గవాస్కర్ పలు అరుదైన రికార్డులు నెలకొల్పారు.

**తొలి మ్యాచ్ నుంచి...**



1971 మార్చి 6న పోర్ట్ ఆఫ్ స్పెయిన్ వేదికగా తొలిటెస్టుమ్యాచ్ ఆడిన గవాస్కర్ తొలిఇన్నింగ్స్ లో 65, రెండో ఇన్నింగ్స్ లో 67 నాటౌట్ స్కోర్లు సాధించారు. అంతేకాదు..సిరీస్ మొత్తంలో 774 పరుగులతో 154.80 సగటు సాధించి రికార్డుల మోత మోగించారు. టెస్టుల్లో 10 వేల పరుగులు సాధించిన తొలి క్రికెటర్ గవాస్కర్ మాత్రమే. అంతేకాదు ఆయన 125 టెస్టులు ఆడి 34 సెంచరీలు, 45 హాఫ్ సెంచరీలు సైతం సాధించారు. అసాధారణ ప్రతిభ, అరుదైన సాంకేతిక నైపుణ్యంతో ప్రపంచ మేటి ఫాస్ట్ బౌలర్లను అలవోకగా ఎదుర్కొంటూ టన్నుల కొద్ది పరుగులు సాధించారు. టెస్టు చరిత్రలో 10వేల పరుగులు సాధించిన తొలి క్రికెటర్ గా, 29 శతకాలు బాదిన తొలి ఓపెనర్ గా, 125 టెస్టులు ఆడిన భారత తొలి ఆటగాడిగా రికార్డులు నెలకొల్పడం ద్వారా గవాస్కర్ క్రికెట్ పుస్తకంలో తనకంటూ ఓ ప్రత్యేక అధ్యాయాన్ని సృష్టించుకోగలిగారు.

లిటిల్ మాస్టర్ గా, చిట్టిపొట్టిగట్టి ఓపెనర్ గా రెండుదశాబ్దాల పాటు భారత క్రికెట్ కు అసమాన సేవలు అందించిన గవాస్కర్ 1983లో వన్డే ప్రపంచకప్ సాధించిన భారతజట్టులో సభ్యుడు కూడా. సునీల్ గావస్కర్ భారత్ తరుపున 108 వన్డేల్లో 3092 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, 27 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక 125 టెస్టు మ్యాచ్లో 10,122 పరుగులు చేసిన గావస్కర్ ఖాతాలో 34 సెంచరీలు, 45 అర్ధసెంచరీలు ఉన్నాయి. వన్డే క్రికెట్లో ఒకే ఒక్క శతకం బాదిన గవాస్కర్ గవాస్కర్ చివరిసారిగా 1987లో భారత్ తరవున మ్యాచ్ ఆడాడు. అతను క్రికెట్ మైదానాన్ని విడిచిపెట్టి 3 దశాబ్దాలకు పైగా గడిచిపోయింది. అయితే దీని తర్వాత కూడా అతని ప్రజాదరణ రోజురోజుకు పెరిగింది. రిటైర్మెంట్ తరువాత క్రికెట్ వ్యాఖ్యాతగా క్రికెట్ తో తన అనుబంధాన్ని కొనసాగిస్తూ వస్తున్నారు. ప్రపంచ అత్యుత్తమ క్రికెట్ వ్యాఖ్యాతలలో ఒకరిగా గుర్తింపు సంపాదించుకొన్నారు. 75వ పడిలో సైతం కామెంటీటర్ గా సేవలు అందించగలుగుతున్నారు.



**క్రికెట్ తో 54 సంవత్సరాల అనుబంధం...**

గవాస్కర్ గత 54 సంవత్సరాలుగా క్రికెట్ తో మమేకమైపోయారు. తన అనుబంధాన్ని కొనసాగిస్తూ..భారత, అంతర్జాతీయ క్రికెట్ కు అసమాన సేవలు అందిస్తూ వస్తున్నారు. 1971లో కరీబియన్ గడ్డపై వెస్టిండీస్ ప్రత్యర్థిగా 20 సంవత్సరాల వయసులో టెస్టు అరంగేట్రం చేసిన గవాస్కర్ ఆ తర్వాత అంతైఇంతై అన్నట్లుగా ఎదిగిపోయారు. 1970 దశకంలో భారత క్రికెట్ తొలి సూపర్ స్టార్ గా గుర్తింపు పొందిన 75 సంవత్సరాల గవాస్కర్ గౌరవార్థం ముంబై క్రికెట్ సంఘం..వాంఖెడీ స్టేడియంలో ఓ ప్రత్యేక బాక్స్ ను ఏర్పాటు చేసింది. ముంబై, భారత క్రికెట్ కే గర్వకారణంగా నిలిచిన సునీల్ గవాస్కర్ రిటైర్మెంట్ తర్వాత చక్కటి క్రికెట్ వ్యాఖ్యాతగా స్థిరపడిపోయారు.



**ఇంగ్లండ్లో క్రికెట్ గ్రౌండ్కు గవాస్కర్ పేరు...**

ఇంగ్లండ్లోని లీస్టర్షైర్ క్రికెట్ గ్రౌండ్కు 'గవాస్కర్ గ్రౌండ్'గా నామకరణం చేశారు. ఇంగ్లండ్ లేదా యూరప్ గడ్డపై ఉన్న క్రికెట్ గ్రౌండ్కు ఒక భారత క్రికెటర్ పేరు పెట్టడం ఇదే తొలిసారి. సునీల్ గవాస్కర్ తొలి ఆటగాడిగా ఈ అరుదైన ఘనత సాధించి చరిత్రలో నిలిచాడు. లీస్టర్షైర్లో ఐదు ఎకరాల స్థలాన్ని గవాస్కర్ సొంతం చేసుకున్నాడు. క్రికెట్కు గవాస్కర్ చేసిన సేవలకు గానూ లీస్టర్షైర్ క్రికెట్ అసోసియేషన్ తమ గ్రౌండ్కు 'గవాస్కర్ గ్రౌండ్' అని పేరు పెట్టింది.

**లీస్టర్షైర్ గ్రౌండ్లో సునీల్ గవాస్కర్ పెయింటింగ్**

ఇప్పటికే లీస్టర్షైర్ గ్రౌండ్లోని ఒక పెవిలియన్ ఎండ్ గోడపై సునీల్ గావస్కర్ పెయింటింగ్ పెద్ద ఎత్తున గీశారు. సన్నీ యువ క్రికెటర్గా చేతిలోని బ్యాట్ భుజంపై పెట్టుకొని ఫోజు ఇచ్చిన ఫోటోను పెయింటింగ్గా వేశారు. కాగా గావస్కర్ పేరిట టాంజానియా, అమెరికాల్లోనూ క్రికెట్ గ్రౌండ్లు ఉన్నాయి. లీస్టర్షైర్ గ్రౌండ్కు తనపేరు పెట్టడంపై 75 ఏళ్ల దిగ్గజ క్రికెటర్ స్పందించాడు. "లీస్టర్షైర్ సిటీలో క్రికెట్ వాతావరణం ఎక్కువగా ఉంటుందని. ప్రధానంగా అక్కడ భారత మూలాలున్న క్రికెటర్లు ఎక్కువగా ఉంటారు. అందుకే ఆ గ్రౌండ్కు తన పేరు పెట్టడాన్ని గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు గవాస్కర్ తెలిపాడు.

**ఏడాదికి కోట్ల రూపాయలు సంపాదన**

ఈ వయసులో కూడా గవాస్కర్ ఏడాదికి కోట్ల రూపాయలు సంపాదిస్తున్నాడు. సునీల్ గవాస్కర్ నికర విలువ దాదావు 220 కోట్లు. గవాస్కర్ ప్రస్తుతం వ్యాఖ్యాతగా రాణిస్తున్నాడు. ఇది కాకుండా, ముంబై, గోవాతో సహా అనేక ప్రదేశాలలో అతనికి చాలా ఆస్తులు కూడా ఉన్నాయి.


**వందలాది మంది చిన్నారులకు గవాస్కర్ జీవనదానం!**

సునీల్ గవాస్కర్ తన 72వ పుట్టిన రోజు నాటినుంచే సేవాకార్యక్రమాలలో పాల్గొంటూ తన పెద్దమనసును చాటుకొన్నారు. 200 మంది బాలల ప్రాణాలకు ఆలంబనగా నిలిచారు. హృద్రోగసమస్యలతో బాధపడుతున్న చిన్నారులకు ఆపన్న హస్తం అందిస్తూ వస్తున్నారు. క్రికెటర్ గా కంటే క్రికెట్ వ్యాఖ్యాతగానే ఎక్కువగా ఆర్జిస్తున్న గవాస్కర్ తన సంపాదనలో కొంత మొత్తాన్ని సేవాకార్యక్రమాలకు ఖర్చు పెడుతున్నారు. ప్రధానంగా..పుట్టుకతో చిన్నారులకు వచ్చే గుండెసంబంధిత లోపాలు, వ్యాధుల చికిత్సకు తనవంతుగా సాయం అందిస్తున్నారు. భారత్ లో జన్మిస్తున్న ప్రతి వెయ్యిమంది బాలలలో ఎనిమిదిమంది గుండె సంబంధిత లోపాలు, వ్యాధులతోనే జన్మిస్తున్నారు. భారత్ లో 2 లక్షల 40వేల మంది బాలలు పుట్టుకతో వచ్చిన గుండె సంబంధిత లోపాలతో బాధపడుతున్నట్లు ఆరోగ్యమంత్రిత్వశాఖ గణాంకాలే చెబుతున్నాయి .

**ఇప్పటి వరకూ 28వేల గుండె ఆపరేషన్లు ఉచితంగా**

2021లో తన 72వ జన్మదిన వేడుకలు జరుపుకొన్ననాటినుంచి ఇప్పటి వరకూ 200 మందికి పైగా బాలల చికిత్సకు గవాస్కర్ సాయం అందించారు. పుట్టుకతోనే గుండెసంబంధిత లోపాలతో జన్మించిన బాలలకు అత్యాధునిక చికిత్స అందచేస్తే ఆరోగ్యవంతమైన జీవితాన్ని అనుభవించే అవకాశం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. బెంగళూరులోని శ్రీ సాయి హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ద్వారా గవాస్కర్ సేవలు అందిస్తున్నారు. శ్రీ సత్యసాయి సంజీవని హాస్పిటల్స్ కు చెందిన వైద్యులు ఇప్పటి వరకూ 28వేల గుండె ఆపరేషన్లు ఉచితంగా నిర్వహించారు. చిన్నారులకు చేసిన శస్త్రచికిత్సల ఖర్చును సునీల్ గవాస్కర్ భరిస్తున్నారు. గుండె సంబంధిత లోపాలు, వ్యాధులతో బాధపడుతున్న బాలలకు సేవచేయటంలో ఎంతో ఆనందం ఉందని, అందుకు తనవంతుగా సాయం చేయటం నిజంగా అదృష్టమని గవాస్కర్ మురిసిపోతున్నారు. గవాస్కర్ లాంటి బహుముఖ ప్రజ్ఞావంతుడైన క్రికెట్ మేధావి భారత్ లో జన్మించడం మనం చేసుకొన్న అదృష్టం అనడంలో ఏమాత్రం సందేహం లేదు.





# అందుకే ఆయనో రోల్ మోడల్.. ద్రవిడ్‌పై ఆనంద్ మహీంద్రా ప్రశంసలు

తన బోనస్ విషయంలో భారత మాజీ ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ తీసుకున్న కీలక నిర్ణయం ఎంతోమందిలో స్ఫూర్తి కలిగిస్తోంది. ఆయన తీసుకున్న నిర్ణయంపై తాజాగా ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా స్పందించారు. ఎక్స్ (ట్విటర్) వేదికగా ద్రవిడ్పై ప్రశంసల జల్లు కురిపించారు. ఈ వ్యక్తి విలక్షణానికి ప్రతీక. అందుకే ఆయన ఎంతోమందికి రోల్మోడల్ అయ్యారు అని ఆనంద్ మహీంద్రా ప్రశంసించారు. ఈ పోస్టుపై నెటిజన్లు స్పందిస్తూ.. ద్రవిడ్ లాంటి వ్యక్తులు అరుదు. అందరికీ ఇలాంటి మనసు ఉండదు అని ఒకరు.. ఆయన ఒక లెజెండ్. నా క్రికెట్ హీరో.. దేశానికి ఇలాంటి వాళ్లు కావాలి. ఆయన దగ్గర కోచింగ్ తీసుకున్న ఆటగాళ్లు నిజంగా అదృష్టవంతులు అంటూ కామెంట్లు గుప్పించారు.కాగా.. 17 ఏళ్ల తర్వాత భారత జట్టు టీ20 వరల్డ్ కప్పు సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ విజయం దక్కడంలో ద్రవిడ్ చేసిన కృషి ఎంతో ఉంది. కోచ్గా వ్యవహరించిన ఆయన ఇటీవల రిటైర్ అయ్యారు. దీంతో బీసీసీఐ రూ.5 కోట్ల నజరానా ప్రకటించగా.. ద్రవిడ్ మాత్రం తన బోనస్ను సగానికి తగ్గించాలని కోరారని తెలుస్తోంది. ఇతర కోచ్లకు రూ. 2.5 కోట్లు అందించడమే అందుకు కారణం. వారితో పాటు తనని సమానంగా చూడాలని కోరినట్లు బీసీసీ వర్గాలు తెలిపాయి. ఈ నిర్ణయం తీసుకోవడంతో ఆయనపై సోషల్ మీడియాలో ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# పాక్‌కు వెళ్లేది లేదు..

## ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌ల వేదికలను మార్చాలంటున్న బీసీసీఐ!



ఛాంపియన్స్ ట్రోఫీకి పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వనుంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి–మార్చిలో ఈ టోర్నీ జరగనుంది. ఇప్పటికే పాక్ క్రికెట్ బోర్డు ముసాయిదా షెడ్యూల్ను ఐసీసీకి సమర్పించింది. అయితే, ఈ షెడ్యూల్కు బీసీసీఐ ఆమోదం తెలపలేదని తెలుస్తోంది. తాజాగా మరో విషయం బయటకొచ్చింది. గత ఆసియా కప్ జరిగినట్లే ఈ ఛాంపియన్స్ ట్రోఫీని కూడా హైబ్రిడ్ మోడల్లో నిర్వహించాలనే ప్రతిపాదనలను ఐసీసీ ఎదుట బీసీసీఐ ఉంచినట్లు సమాచారం. భారత్ మ్యాచ్లను వేరే ప్రాంతానికి తరలించి.. మిగతా వాటిని పాక్ వేదికగానే నిర్వహించుకొనే అవకాశం లేకపోలేదు. ఇప్పటికే పాకిస్థాన్కు తమ జట్టును పంపించేది లేదని.. భారత్ ఆడే మ్యాచ్ల వేదికలను మార్చాల్సిందేనని బీసీసీఐ పట్టుబట్టినట్లు క్రికెట్ వర్గాలు వెల్లడించాయి.
ఇప్పటికే టోర్నీకి సంబంధించి ముసాయిదా షెడ్యూల్ను పాక్ సిద్ధం చేసింది. భారత్ ఆడే మ్యాచ్లకు ముసాయిదా షెడ్యూల్లో పాక్ లాహోర్ స్టేడియాన్ని కేటాయించింది. టీమ్ఇండియా ఆడే మ్యాచ్లన్నీ అక్కడే జరుగుతాయని పేర్కొంది. అయితే, భద్రతాపరమైన సమస్యల నేపథ్యంలో అసలు పాక్కే వెళ్లకూడదనే కృతనిశ్చయంతో బీసీసీఐ ఉంది. దీంతో భారత్ ఆడే వేదికలను శ్రీలంక లేదా దుబాయ్కు మార్చాలనే కండీషన్ను పెట్టింది. ఎనిమిది జట్లతో కూడిన ఈ టోర్నీ వన్డే ఫార్మాట్లో జరగనుంది.
ఛాంపియన్స్ ట్రోఫీ కోసం భారత్ అక్కడికి పర్యటించడం కష్టమే. తుది నిర్ణయం మాత్రం కేంద్ర ప్రభుత్వమే తీసుకోవాల్సి ఉంది. అలాంటప్పుడు హైబ్రిడ్ మోడల్ను అమలుచేసే అవకాశం ఉంది. శ్రీలంక లేదా దుబాయ్లో భారత్ తన మ్యాచ్లు ఆడుతుంది. ఐసీసీ కూడా ఈ విషయంపై దృష్టి సారించింది. అయితే, భవిష్యత్తులో ఎలాంటి నిర్ణయం వస్తుందో వేచి చూడాలి అని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. చివరిసారిగా ధోనీ నాయకత్వంలో భారత్ 2013లో ఛాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకొంది. ఇప్పుడు మరోసారి రోహిత్ నాయకత్వంలో బరిలోకి దిగనుంది. ఇప్పటికే టీ20 ప్రపంచకప్పు అందించిన హిట్మ్యాన్ ఈ ట్రోఫీని కూడా సొంతం చేసుకోవాలనే లక్ష్యంతో సిద్ధమవుతున్నాడు.

### నాలుగోసారి బరిలోకి దిగుతున్నా..

# దేశం గర్వపడేలా చేస్తాం



పారిస్ ఒలింపిక్స్లో ( 2024) భారత్ పతకం సాధించగల సత్తా ఉన్న క్రీడల్లో హాకీ ఒకటి. గత టోక్యో ఒలింపిక్స్లో కాంస్య పతకంతో టీమ్ఇండియా పురుషుల టీమ్ స్వదేశానికి తిరిగొచ్చింది. ఈసారి కూడా మరింత మెరుగైన ప్రదర్శనతో పోడియంపై భారత జెండాను రెపరెపలాడిస్తామని సీనియర్ మిడ్ఫీల్డర్, మాజీ కెప్టెన్ మన్ప్రీత్ సింగ్ వ్యాఖ్యానించాడు. కెరీర్లో నాలుగోసారి ఒలింపిక్స్ బరిలోకి దిగుతున్న మన్ప్రీత్.. భారత హాకీ దిగ్గజం ధన్రాజ్ పిళ్లైతో సమంగా నిలవనున్నాడు. పిళ్లై కూడా నాలుగుసార్లు ఒలింపిక్స్లో పోటీపడ్డాడు.
నాలుగోసారి ఒలింపిక్స్ను ఆడబోతుండటం అద్భుతంగా అనిపిస్తోంది. ఇలాంటి అరుదైన మైలురాయిని చేరుకోవడం కల. ఇప్పుడు అది నిజం కానుండటం సంతోషంగా ఉంది. ఇన్నేళ్ల నా శ్రమకు ఫలితం ఇదే. ఆటపట్ల నిబద్ధతతోపాటు కుటుంబం, కోచ్లు, సహచరుల మద్దతు వెలకట్టలేనిది. దిగ్గజం ధన్రాజ్ పిళ్లై అడుగు జాడల్లో పయనిస్తున్నా. స్ఫూర్తిగా నిలిచిన ఎంతో మంది క్రీడాకారులకు ధన్యవాదాలు. పారిస్ వేదికగా జరగబోయే ఒలింపిక్స్లోనూ పతకం కోసం చివరి వరకూ పోరాడతాం. కోట్లాది మంది అభిమానుల ఆశలను, కలలను సాకారం చేస్తాం. భారత హాకీ గొప్పదనం గురించి ప్రపంచానికి మరోసారి తెలియజేసేందుకు సిద్ధంగా ఉన్నాం. దేశం గర్వపడేలా చేస్తామని కచ్చితంగా చెప్పగలను అని తెలిపాడు.

**మాపై ఒత్తిడేం లేదు**

గత ఒలింపిక్స్లోనే కాంస్యం వచ్చింది. ఈసారి మాపై ఎలాంటి ఒత్తిడి లేదు. ప్రతి మ్యాచ్లోనూ మా ఆటను ఆస్వాదించాలని చూస్తున్నాం. అదేసమయంలో ఏ జట్టునూ తక్కువగా అంచనా వేయం. వందశాతం మా ఆటను ఆడేందుకు ప్రయత్నిస్తాం. ఐక్యంగా ఉంటూ ప్రత్యర్థి జట్టుపై విజయం సాధించడమే మా లక్ష్యం. ఒక్కో మ్యాచ్పై దృష్టిసారించి పతకం సొంతం చేసుకుంటాం. మా ప్రదర్శనపై ఒత్తిడి ప్రభావం పడనీయకుండా ఒకరినొకరం మద్దతుగా నిలిచి ముందుకు సాగుతాం అని మన్ప్రీత్ వెల్లడించాడు.

**2011లో అరంగేట్రం**

భారత్ తరఫున 2011లో అరంగేట్రం చేసిన మన్ప్రీత్ సింగ్ దాదాపు 370 మ్యాచ్లు ఆడాడు. ఇప్పటి వరకు 27 గోల్స్ సాధించాడు. తొలిసారి 2012 ఒలింపిక్స్లో మెరిశాడు. 2017లో భారత జట్టు కెప్టెన్గా బాధ్యతలు చేపట్టాడు. 1980 తర్వాత భారత్కు ఒలింపిక్స్లో పతకం అందించిన సారథిగా నిలిచాడు. టోక్యో (2021లో జరిగాయి) ఒలింపిక్స్లో భారత్ కాంస్య దక్కించుకుంది. కేంద్ర ప్రభుత్వం అతడికి ఖేల్ రత్న అవార్డుతో సత్కరించిన సంగతి తెలిసిందే.

### టీమ్ ఇండియా శ్రీలంక పర్యటన..

## టీ20, వన్డే సిరీస్ షెడ్యూల్ విడుదల

టీ20 ప్రపంచకప్ 2024 టోర్నీలో ఛాంపియన్గా నిలిచిన టీమ్ఇండియా ప్రస్తుతం జింబాబ్వే పర్యటనలో ఉంది. ఆతిథ్య జట్టుతో అయిదు టీ20ల సిరీస్లో తలపడుతోంది. జులై 14తో ఈ సిరీస్ ముగుస్తుంది. అనంతరం ఈ నెలాఖరులో భారత జట్టు శ్రీలంక పర్యటనకు వెళ్లనుంది. లంకతో టీమ్ఇండియా మూడు టీ20లు, మూడు వన్డేలు ఆడనుంది. ఈ టూర్కు సంబంధించిన మ్యాచ్ల వివరాలను బీసీసీఐ ప్రకటించింది. టీ20 మ్యాచ్లన్నీ పల్లెకెలెలో సాయంత్రం 7 గంటలకు, వన్డే మ్యాచ్లు కొలంబోలో మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రారంభంకానున్నాయి. బీసీసీఐ త్వరలోనే జట్లను ప్రకటించనుంది. భారత కోచ్గా గౌతమ్ గంభీర్ ప్రయాణం ఈ సిరీస్తోనే మొదలవుతుంది.

టీ20 సిరీస్ షెడ్యూల్
జులై 26 – తొలి టీ20
జులై 27 – రెండో టీ20
జులై 29 – మూడో టీ20

వన్డే సిరీస్ షెడ్యూల్
ఆగస్టు 1 – మొదటి వన్డే
ఆగస్టు 4 – రెండో వన్డే
ఆగస్టు 7 – మూడో వన్డే

# ద్రవిడ్ కంటే ముందుగానే.. రూ.5 కోట్లు వదులుకునేందుకు సిద్ధపడిన రోహిత్ శర్మ!



టీ20 ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత జట్టుకు బీసీసీఐ రూ.125 కోట్ల బహుమతిని ప్రకటించింది. ఇందులో ఆటగాళ్లతో పాటు కోచ్ రాహుల్ ద్రవిడ్కు రూ.5 కోట్లు ఇవ్వాలని నిర్ణయించారు. బోనస్పై ద్రవిడ్ కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. తనకు అందించే బోనస్ను సగానికి తగ్గించాలని బీసీసీఐని కోరారు. మిగతా కోచ్లకు ఇచ్చిన విధంగానే రూ.2.5 కోట్లు ఇవ్వాలని ద్రవిడ్ విజ్ఞప్తి చేశాడు. తాజాగా టీమ్ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ ( ) కూడా తన బోనస్ మొత్తాన్ని వదులుకునేందుకు సిద్ధపడినట్లు తెలుస్తోంది. ద్రవిడ్ కంటే ముందుగానే రోహిత్ ఈ నిర్ణయం తీసుకున్నాడని సమాచారం. కానీ, ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.
సహాయక సిబ్బందిలో తక్కువ మొత్తం అందుకున్న వారి కోసం ఆటగాడికి తన వంతుగా వచ్చే ప్రైజ్ మనీ మొత్తాన్ని (రూ.5 కోట్లు) రోహిత్ శర్మ వదులుకునేందుకు సిద్ధపడినట్లు జాతీయ మీడియాలో వార్తలొస్తున్నాయి. జట్టు గెలువు కోసం శ్రమించిన సహాయక సిబ్బందిలో అందరికీ సమానంగా డబ్బు అందాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బార్బడోస్ నుంచి భారత్ వచ్చే క్రమంలో ఓ రిపోర్టర్ ప్రశ్నించగా.. రోహిత్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. జట్టు గెలువు కోసం త్రోడౌన్ స్పెషలిస్టు, మసాజర్స్, ఫిజియోలు ఇలా ఎంతోమంది శ్రమించారు. తక్కువ వేతనం వచ్చిన సహాయ సిబ్బందిలో అందరికీ సమానంగా నా ప్రైజ్ మనీ చెందాలని ఆశిస్తున్నా అని రోహిత్ పేర్కొన్నాడు. ప్రస్తుతం ఇది వైరల్గా మారింది.

**గురువును మించిన శిష్యుడిగా..**

ఈ నిర్ణయంతో గురువును మించిన శిష్యుడిగా రోహిత్ ప్రశంసలు అందుకుంటున్నాడు. కాగా.. స్క్వాడ్లోని 15 మంది ప్లేయర్లకు రూ.5 కోట్లు చొప్పున అందించాలని నిర్ణయించిన విషయం తెలిసిందే.
రిజర్వ్ ఆటగాళ్లకు రూ.కోటి చొప్పున బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోడ్, ఫీల్డింగ్ కోచ్ దిలీప్, బౌలింగ్ కోచ్ పరాస్ మాంబ్రే ఒక్కొక్కరికి రూ.2.5 కోట్లు, చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్తో సహా సెలక్షన్ కమిటీ సభ్యులకు ఒక్కొక్కరికి రూ.కోటి ప్రకటించారు.
సహాయక సిబ్బందిలో ముగ్గురు ఫిజియోథెరపిస్టు, ముగ్గురు త్రోడౌన్ స్పెషలిస్టులు, ఇద్దరు మసాజర్లు, స్ట్రెంగ్త్ అండ్ కండిషనింగ్ కోచ్లకు ఒక్కొక్కరికి రూ.2 కోట్లు అందించాలని బీసీసీఐ నిర్ణయించింది.

### గంభీర్‌కు పెద్ద అభిమానిని..

# కోచింగ్ వైపు రావడం చాలా బాగుంది




టీమ్ఇండియా ప్రధాన కోచ్గా గౌతమ్ గంభీర్ను నియమించడం పట్ల దక్షిణాఫ్రికా మాజీ పేసర్ డేల్ స్టెయిన్ హర్షం వ్యక్తం చేశాడు. గంభీర్కు తాను వీరాభిమానిని అని స్టెయిన్ పేర్కొన్నాడు. వీరిద్దరూ అంతర్జాతీయ క్రికెట్తోపాటు ఐపీఎల్లో చాలా మ్యాచ్లో కలిసి ఆడారు. నేను గౌతమ్ గంభీర్కు పెద్ద అభిమానిని. దూకుడుగా ఉండే అతడి మనస్తత్వం నాకెంతో ఇష్టం. నాతో ఆడిన టీమ్ఇండియా ఆటగాళ్లలో అతికొద్దిమంది తిరిగి భారత జట్టుకు సేవలందించారు. ఆ జాబితాలో గంభీర్ చేరుతుండటంతో సంతోషంగా ఉంది. కేవలం భారత్కే కాదు ప్రపంచ క్రికెట్కు కొంచెం దూకుడుగా ఉండి కొంచెం కష్టపడి ఆట ఆడే కుర్రాళ్లు కావాలి.మేమందరం లీగ్లలో వేర్వేరు జట్ల తరఫున ఆడినా చాలా స్నేహపూర్వకంగా ఉంటాం. మైదానంలో గంభీర్ దూకుడుగా ఉన్నప్పటికీ మైదానం వెలుపల జెంటిల్మెన్గా ఉండే విధానం నాకు ఇష్టం. అతడు ఎలాంటి పరిస్థితుల్లోనూ తలొగ్గడు. గంభీర్ చాలా తెలివైన క్రికెటర్. భారత కోచ్గా అద్భుతంగా రాణిస్తాడు డేల్ స్టెయిన్ పేర్కొన్నాడు.

**కోచింగ్ వైపు రావడం చాలా బాగుంది: కలిస్**

దక్షిణాఫ్రికా మాజీ ఆల్రౌండర్ జాక్వెస్ కలిస్ కూడా గంభీర్పై ప్రశంసలు కురిపించాడు. కోల్కతా నైట్రైడర్స్ తరఫున గంభీర్ సారథ్యంలో కలిస్ ఆడిన విషయం తెలిసిందే. గౌతీ (గంభీర్) కోచింగ్ వైపు రావడం చాలా బాగుంది. అతనికి నిజంగా మంచి క్రికెట్ బ్రెయిన్ ఉంది. దూకుడుగా ఆడటానికి ఇష్టపడతాడు. యువ ఆటగాళ్లు అతని నుంచి చాలా నేర్చుకుంటారు. భారత జట్టుకు గంభీర్ ఎంతో విలువను జోడిస్తాడు అని కలిస్ వివరించాడు.

### టీ20 ప్రపంచ కప్‌లో శ్రీలంక వైఫల్యం..

# కెప్టెన్సీకి హసరంగ రాజీనామా



ఇటీవల జరిగిన టీ20 ప్రపంచ కప్లో శ్రీలంక ఘోర ప్రదర్శన చేసింది. లీగ్ దశలో ఒక్క మ్యాచ్లోనే విజయం సాధించి సూపర్–8కు కూడా చేరుకోలేదు. జట్టు వైఫల్యానికి బాధ్యత వహిస్తూ కోచ్ క్రిస్ సిల్వర్వుడ్ తన పదవికి రాజీనామా చేశాడు. తాజాగా కెప్టెన్ వానిందు హసరంగ ( ) కూడా సారథ్య బాధ్యతల నుంచి తప్పుకున్నాడు. ఈ మేరకు శ్రీలంక క్రికెట్ బోర్డు ఒక ప్రకటన చేసింది. జాతీయ జట్టు తరఫున ఎల్లప్పుడూ అత్యుత్తమ ప్రదర్శన చేస్తానని, జట్టు నాయకత్వానికి తన మద్దతు ఉంటుందని హసరంగ పేర్కొన్నాడు.
కాగా.. ఈ నెలాఖరులో భారత జట్టు శ్రీలంక పర్యటనకు వెళ్లనుంది. లంకతో జులై 27, 28, 30 తేదీల్లో మూడు టీ20లు, ఆగస్టు 2, 4, 7 తేదీల్లో మూడు వన్డేలు ఆడనుంది. ఈ సిరీస్తో భారత ప్రధాన కోచ్గా గౌతమ్ గంభీర్ ప్రయాణం మొదలవుతుంది. ఈ సిరీస్లకు త్వరలోనే బీసీసీఐ జట్లను ప్రకటించే

# సంక్రాంతి బరిలో వెంకటేష్, అనిల్‌రావిపూడి



విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి, మోస్ట్ సక్సెస్ ఫుల్ ప్రొడక్షన్ హౌస్ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్‌కి సంక్రాంతి సెంటిమెంట్ ఉంది. వీరి కాంబినేషన్‌లో హ్యాట్రిక్ బ్లాకబస్టర్స్‌ను పూర్తి చేసేందుకు ముగ్గురూ మూడోసారి కలిసి పనిచేస్తున్నారు. ఎస్.వి.ఎస్ ప్రొడక్షన్ నెం. 58 సంక్రాంతి పండుగ సందర్భంగా థియేటర్స్ లో రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. కొద్ది రోజుల క్రితం గ్రాండ్‌గా లాంచ్ అయిన ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ హైదరాబాద్ ప్రారంభమైయింది. ప్యాలెస్‌లో జరుగుతున్న షూటింగ్‌లో సినిమా మెయిన్ కాస్ట్ పాల్గొంటున్నారు. మేకర్స్ విడుదల చేసిన మేకింగ్ వీడియో వర్కింగ్ ఎట్మాస్పియర్ ని చూపిస్తుంది. సినిమాలో క్రైమ్ ఎలిమెంట్స్‌ని సూచించే మ్యాసీవ్ గన్స్ సెట్‌లో చూడవచ్చు. ఈ న్యూ మూవీ హీరో, అతని ఎక్స్ గర్ల్ ఫ్రెండ్, అతని ఎక్స్ లెంట్ వైఫ్.. ఈ మూడు పాత్రల చుట్టూ తిరిగే ఎక్స్ ట్రార్డినరీ ట్రైయాంగిల్ క్రైమ్ ఎంటంటైనర్. ఈ చిత్రంలో వెంకటేష్ సరసన మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.

# ఆగస్టు 2న "తుఫాన్"



హీరో విజయ్ ఆంటోనీ నటిస్తున్న లేటెస్ట్ మూవీ "తుఫాన్". ఈ సినిమాను ఇన్ఫినిటీ ఫిల్మ్ వెంచర్స్ బ్యానర్ పై కమల్ బోరా, డి.లలితా, బి. ప్రదీప్, పంకజ్ బోరా నిర్మిస్తున్నారు. ఈ సంస్థ గతంలో విజయ్ ఆంటోనీ హీరోగా రాఘవన్, హత్య సినిమాలను నిర్మించింది. పొయెటిక్ యాక్షన్ ఎంటర్ టైనర్ జానర్‌లో "తుఫాన్" సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు విజయ్ మిల్టన్. "తుఫాన్" సినిమాను ఆగస్టు 2న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నట్లు మేకర్స్ ఈ రోజు ప్రకటించారు. తనను చిన్న చూపు చూసే సమాజం భవితను మార్చిన ఓ వ్యక్తి కథ ఇది. ఓ దీవి నేపథ్యంగా సాగే ఈ సినిమా షూటింగ్‌ను అండమాన్, డయ్యూ డమన్‌లలో జరిపారు. "తుఫాన్" సినిమా నుంచి రిలీజ్ చేసిన పాటలు, ట్రైలర్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. సినిమాకు కూడా ఇదే పాజిటివ్ రెస్పాన్స్ ఎక్స్ పెక్ట్ చేస్తున్నారు మూవీ టీమ్.

# "క" మ్యూజిక్ హక్కులు సొంతం చేసుకున్న 'సారెగమ'



యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న భారీ పీరియాడిక్ థ్రిల్లర్ సినిమా "క". రీసెంట్‌గా అనౌన్స్ చేసిన ఈ సినిమా టైటిల్ కు మంచి రెస్పాన్స్ వస్తోంది. ఈ సినిమాను శ్రీచక్రాస్ ఎంటర్ టైన్ మెంట్స్‌తో బ్యానర్‌పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో నిర్మిస్తున్నారు. దర్శక ద్వయం సుజీత్, సందీప్ విలేజ్ బ్యాక్ డ్రాప్ యాక్షన్ థ్రిల్లర్ కథతో రూపొందిస్తున్నారు. "క" సినిమా ఆడియో హక్కులను ప్రముఖ ఆడియో లేబుల్ 'సారెగమ' సొంతం చేసుకుంది. సామ్ సీఎస్ సంగీతాన్ని అందిస్తున్న "క" సినిమా ఆడియో మ్యూజిక్ ఫీస్ట్‌లా ఉండబోతోంది. "క" సినిమా చిత్రీకరణ పూర్తయ్యింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. త్వరలో "క" సినిమాను తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడలో గ్రాండ్ థియే ట్రికల్ రిలీజ్ కు తీసుకురాబోతున్నారు. కిరణ్ అబ్బవరం కొంత విరామం తర్వాత చేస్తున్న "క" సినిమా అనౌన్స్‌మెంట్ నుంచే పాజిటివ్ బజ్ క్రియేట్ అవుతోంది.

# ఆగస్ట్ 2న 'తిరగబడరసామీ'



యంగ్ అండ్ ప్రామెసింగ్ హీరో రాజ్ తరుణ్ హీరోగా, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ ఎ ఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్న హోల్సమ్ ఎంటర్‌టైనర్ 'తిరగబడరసామీ'. మాల్వి మల్హోత్రా కథానాయికగా నటిస్తోంది. సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్ పై మల్కాపురం శివకు మార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. యూత్ ని ఆకట్టుకునే రోమాన్స్ తో పాటు ఫ్యామిలీని ఆకర్షించే సెంటిమెంట్, మాస్ ని అలరించే హై వోల్టేజ్ యాక్షన్, ఎమోషనల్ ఎలిమెంట్స్ తో ఈ చిత్రాన్ని రూపొందించారు. తాజాగా ఈ సినిమా రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేశారు మేకర్స్. ఆగస్ట్ 2న ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలు మంచి బజ్ క్రియేట్ చేసి సినిమాపై క్యురియాసిటీని పెంచాయి. సెన్సేషనల్ బ్యూటీ మన్నారా చోప్రా ఈ చిత్రంలో ఓ డిఫరెంట్ క్యారెక్టర్ తో పాటు ఒక స్పెషల్ సాంగ్‌లో అలరించబోతుంది. మకరంద్ దేశ్‌పాండే, జాన్ విజయ్, రఘు బాబు, అంకిత ఠాకూర్, పృథ్వీ, ప్రగతి, రాజా రవీంద్ర, బిత్తిరి సత్తి ఇతర కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి జవహర్ రెడ్డి కెమరామెన్‌గా పని చేస్తున్నారు. బస్వా పైడిరెడ్డి ఎడిటర్, రవికుమార్ గుర్రం ఆర్ట్ డైరెక్టర్.

# ఇండియా ఫైల్స్ ఆడియో



బొమ్మకు క్రియేషన్స్ బ్యానర్ పై బొమ్మకు హిమమాల సమర్పణలో డాక్టర్ బొమ్మకు మురళి దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా "ఇండియా ఫైల్స్". మన దేశంలోనే కల్చరల్ డి ఏన్ ఏ మీద తెరకెక్కుతున్న తొలి సినిమా ఇదే. ప్రముఖ రాజకీయ నాయకుడు అద్దంకి దయాకర్ ముఖ్యపాత్రలో నటిస్తుండగా, ఇంద్రజ, సుమన్, శుభలేక సుధాకర్, సితార, మక్రంద్ దేశ్ పాండే, రవి ప్రకాష్, హిమజ, జీవన్ కుమార్, సహస్ర వంటి తదితరులు నటిస్తుండగా, ఆస్కార్ అవార్డు విజేత యం యం కీరవాణి ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. కాగా ఈ సినిమా ఆడియో వేడుకను హైదరాబాద్ లోని ప్రసాద్ ల్యాబ్స్ లో రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు తెలంగాణరాష్ట్ర సినిమాటోగ్రఫి మినిస్టర్ కోమటిరెడ్డి వెంకట రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చిత్ర యూనిట్ ని అభినందించి, తన బెస్ట్ విషెస్ తెలియజేసారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ – తాను సినిమాటోగ్రఫీ మినిస్టర్ అయినదగ్గర నుండి కొంతమంది హీరోలు, దర్శకులు సినిమా ఫంక్షన్ లకి పిలిచినప్పటికీ సమయం లేకపోవడం వలన అటెండ్ కాలేకపోయాను అని అన్నారు. కానీ మా అద్దంకి దయాకర్ వచ్చి 10 వ తేదీ నువ్వు ప్రసాద్ ల్యాబ్ కి రావాలి అని చెప్పగానే ఒకే అని చెప్పా.. కీరవాణి సార్ గారు కూడా వస్తున్నారు అని చెప్పగానే ఇంకా సంతోషించాం అని అన్నారు. ప్రముఖ హీరో సుమన్ గారితో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ప్రజాగాయకుడు గద్దర్ అన్న కుమార్తె వెన్నల గారితో తన ఆప్యాయత ను పంచుకొని గద్దర్ గారి పోరాట పటిమ గురించి కొనియాడారు. ప్రముఖ లిరిసిస్ట్ చంద్రబోస్ అండ్ సుచిత్ర చంద్రబోస్ గారి గురించి కొనియాడారు.

# గోల్డెన్‌జూబ్లీ హీరో బాలయ్య

-టి.ప్రసన్నకుమార్



నందమూరి బాలకృష్ణ 30.8.1974న విడుదలైన తెలుగు చిత్రం "తాతమ్మ కల"తో తన సినీ కెరీర్‌ను హీరోగా ప్రారంభించి, హీరోగా తన కెరీర్లో 50 ఏళ్ల తర్వాత కూడా, సినిమా ఇండస్ట్రీలో హ్యాట్రిక్లతో హీరోగా కొనసాగుతున్నాడు. 50 ఏళ్లుగా తెలుగు చిత్ర పరిశ్రమలో వైవిధ్యమైన పాత్రల్లో హీరోగా కొనసాగుతున్న ప్రపంచంలోనే ఏకైక కళాకారుడు నందమూరి బాలకృష్ణ. ఆయన గోల్డెన్ జూబ్లీ సినీ హీరో. రాజకీయ రంగంలో, ఆయన వరుసగా మూడు పర్యాయాలు ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఎన్నికైన హిందూపూర్ ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ సాధించారు. ఇప్పుడు సిల్వర్ జూబ్లీ జరుపుకుంటున్న హైదరాబాద్లోని బసవ తారకం ఇండో–బ్రిటీష్ క్యాన్సర్ హాస్పిటల్కు ఆయన ఛైర్మన్గా ఉన్నారు. ఈ ఆసుపత్రిని అభివృద్ధి చేసేందుకు ఆయన చేసిన అవిశ్రాంత కృషి మరువలేనిది, ఇక్కడ కేవలం భారతదేశం నుండి వచ్చిన రోగులు మాత్రమే కాకుండా విదేశాల నుండి వచ్చిన రోగులుకూడా చికిత్స పొందుతున్నారు. బాలకృష్ణ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. సినీ పరిశ్రమలో, రాజకీయ రంగంలో ఎమ్మెల్యేగా అలాగే ప్రజాసేవలో ఆయన చేసిన సేవలు అందరి ప్రశంసలు అందుకుంటున్నాయి. ఈ సందర్భంగా నందమూరి బాలకృష్ణ తన సినీ కెరీర్‌కి 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కె.ఎల్. దామోదర్ ప్రసాద్, తెలుగు చలనచిత్ర వాణిజ్య మండలి కార్యదర్శి మరియు తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి అధ్యక్షుడు, సునీల్ నారంగ్, తెలంగాణ రాష్ట్ర ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు, టి.ప్రసన్నకుమార్, కార్యదర్శి మరియు కోశాధికారి తెలుగు చలనచిత్ర వాణిజ్య మండలి, తెలుగు చలచిత్ర నిర్మాతల మండలి, మరియు తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ 24 క్రాఫ్ట్ ప్రెసిడెంట్ వల్లభనేని అనిల్ ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియ చేస్తూ సినీ పరిశ్రమలోని ప్రముఖ వ్యక్తులు 01 సెప్టెంబరు 2024న తెలుగు చలనచిత్ర పరిశ్రమ ఆయనకు సన్మానం చేయబోతోందనీ, అందుకు అంగీకరించాల్సిందిగా అభ్యర్థించారు.

# అందాల 'యానిమల్'



తెలుగు దర్శకుడు సందీప్ వంగ దర్శకత్వంలో రూపొంది ప్రేక్షకుల ముందుకు వచ్చిన హిందీ సినిమా యానిమల్ ఏ స్థాయి విజయాన్ని సొంతం చేసుకుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. రణబీర్ కపూర్ హీరోగా నటించగా రష్మిక మందన్న హీరోయిన్ గా నటించారు. యానిమల్ సినిమాలో హీరోయిన్ అనగానే రష్మిక మందన్న పేరు గుర్తుకు వచ్చినా కూడా అంతకు మించి అందరి దృష్టిని ఆకర్షించిన ముద్దుగుమ్మ త్రిప్తి డిమ్రీ. అంతకు ముందు అతి కొద్ది మందికి మాత్రమే వెబ్ సిరీస్ ద్వారా తెలిసిన త్రిప్తి డిమ్రీ 'యానిమల్' తర్వాత పాన్ ఇండియా స్టార్ అయ్యింది. ఆ సినిమా తో వచ్చిన గుర్తింపు కారణంగా త్రిప్తి కి ఉక్కిరి బిక్కిరి అయ్యే స్థాయిలో ఆఫర్లు వచ్చి పడుతున్నాయట. బాలీవుడ్ లో యంగ్ హీరోలు మొదలుకుని స్టార్ దర్శక నిర్మాతల వరకు అందరూ కూడా ఈమెకే తమ సినిమాలో హీరోయిన్‌గా నటించాలని కోరుకుంటున్నారట. ఇప్పటికే త్రిప్తి డిమ్రీ చేతిలో దాదాపుగా ఆరు సినిమాలు ఉన్నాయి అంటూ వార్తలు వస్తున్నాయి. మరి కొన్ని చర్చల దశలో ఉన్నాయి. తాజాగా ధనుష్ హీరోగా రూపొందబోతున్న తేరే ఇష్క్ మే సినిమాలో కూడా త్రిప్తి డిమ్రీ హీరోయిన్ గా నటించేందుకు కమిట్ అయ్యిందనే వార్తలు వస్తున్నాయి. ధనుష్ హీరోగా ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. గతంలో వీరిద్దరి కాంబోలో రాంఝనా సినిమా వచ్చిన విషయం తెల్సిందే.

# 'డార్లింగ్' హండ్రెడ్ పర్సెంట్ అందరికీ నచ్చే హిలేరియస్ ఎంటర్ టైనర్

ప్రియదర్శి, నభా నటేష్ లీడ్ రోల్స్ లో నటిస్తున్న యూనిక్ రొమాంటిక్ కామెడీ ఎంటర్ టైనర్ 'డార్లింగ్'. అశ్విన్ రామ్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ కె నిరంజన్ రెడ్డి, శ్రీమతి చైతన్య నిర్మించిన ఈ చిత్రం ఎంటర్టైనింగ్ ప్రమోషనల్ కంటెంట్ తో హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేస్తోంది. డార్లింగ్ జూలై 19న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో డైరెక్టర్ అశ్విన్ రామ్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.



స్ప్లిట్ పర్సనాలిటీ కామన్‌గా కనిపించవచ్చు కానీ కథ, కాన్ ఫ్లిక్ట్ పరంగా ఈ రెండు డిఫరెంట్ మూవీస్. అపరిచితుడులో శంకర్ గారు లార్జ్ స్కేల్ లో సోషల్ ఇష్యూస్ ని డీల్ చేశారు. డార్లింగ్ లో హెూం ఇష్యూస్ డీల్ చేస్తున్నాం. ప్రభాస్ గారి డార్లింగ్ కల్ట్ హిట్ మూవీ. ప్రభాస్ గారిని అందరూ డార్లింగ్ అంటారని మా యూనిట్ అందరికీ తెలుసు. అయితే ఈ కథకు డార్లింగ్ అనే టైటిల్ యాప్ట్. వైఫ్ అండ్ హస్బెండ్ ప్రేమగా పిలుచుకునే పదం డార్లింగ్. మా సినిమాకి ఇది పర్ఫెక్ట్ టైటిల్. ఇప్పటివరకూ ప్రభాస్ గారి ఫ్యాన్స్ నుంచి కూడా చాలా పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. సినిమా చూసిన తర్వాత ఇది పర్ఫెక్ట్ టైటిల్ అని ప్రేక్షకులే చెబుతారు. నాకు సందేశాలు ఇవ్వడం ఇష్టం వుండదు. సినిమా చూసినప్పుడు ఎంటర్ టైన్నింగ్ గా వుండాలనేది చూస్తాను. ఎంటర్ టైన్నింగ్ వుంటూనే ఒక సోషల్ రెస్పాన్స్ బిలిటీతో కూడిన సినిమాలు చేయడానికి ఇష్టపడతాను. డార్లింగ్ కూడా అలా చేసిన సినిమానే. ఇందులో స్ప్లిట్ పర్సనాలిటీ డిస్ఆర్డర్ తో డీల్ చేశాం. అది సెన్సిటివ్ డిస్ఆర్డర్. ఆ కారణంగానే యూ/ఏ ఇచ్చారు. ఒక్క కట్ కూడా చెప్పలేదు. చాలా క్లీన్ ఫిల్మ్ ఇది. పెద్దల సమక్షంలో పిల్లలు చూడొచ్చు. సెన్సార్ బోర్డ్ వారితో పాటు ఇప్పటివరకూ సినిమా చూసిన అందరికీ డార్లింగ్ చాలా నచ్చింది. వైఫ్ అండ్ హస్బెండ్ అంటే సిమిలర్ టు లవ్ స్టోరీ. మ్యారేజ్ ని హ్యాండిల్ చేయడంలో డిఫరెంట్ పర్స్పెక్టివ్ చూపించే కథ ఇది. డెఫినెట్ గా అందరినీ ఎంటర్టైన్ చేస్తుంది. రాజారాణి కి అసిస్టెంట్ డైరెక్టర్ గా పని చేశాను. రొమాంటిక్ కామెడీకి రాజరాణి పర్ఫెక్ట్ ఎగ్జాంపుల్. ఆ సినిమా నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. డార్లింగ్ లో వైఫ్ అండ్ హస్బెండ్ కి సంబధించిన డిఫరెంట్ పర్స్పెక్టివ్ ని ప్రెజెంట్ చేస్తున్నాం. మురగదాస్ గారి ప్రొడక్షన్ లో మూడు సినిమాలకి పని చేశాను. ధనుష్ గారి సినిమాకి కూడా పని చేశాను.






PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.